RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS



We undertake Printing of Daily News Papers

హైదరాబాద్ | 05 ఏప్రిల్ 2026 ఆదివారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:258

# ఆలయాల పరిసరాల్లో తిరుమల తరహా నిబంధనలు...

## సంప్రదాయాలకు అనుగుణంగా బాసర ఆలయ అభివృద్ధి పనులు

## జ్ఞాన సరస్వతి అభివృద్ధిపై సమీక్షలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి



హైదరాబాద్: రాష్ట్రంలో ప్రముఖ ఆలయాల పరిసరాల్లో తిరుమల తరహాలో నిబంధనలు అమలు చేయాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. రాజకీయ పార్టీల సభలు, జెండాలు, ప్రదర్శనలు లేకుండా ఆధ్యాత్మికతకు పెద్దపీట వేయాలని సీఎం సూచించారు. బాసర జ్ఞాన సరస్వతి
దేవాలయ అభివృద్ధి పనులపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి శనివారం సమీక్ష నిర్వహించారు. తొలుత బాసర ఆలయ అభివృద్ధికి సంబంధిచిన మాస్టర్ ప్లాన్ ను అధికారులు పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వివరించారు. ఆలయ అభివృద్ధి పనులకు రూ.225 కోట్ల వ్యయమవుతుందని అధికారులు తెలియజేశారు. మాస్టర్‌ప్లాన్‌ను పరిశీలించిన సీఎం పలు మార్పులు సూచించారు. సంప్రదాయాలు, శాస్త్రాలను పరిగణనలోకి తీసుకొని భక్తుల విశ్వాసాలకు పెద్దపీట వేస్తూ బాసర ఆలయ అభివృద్ధి పనులు చేపట్టాలని సీఎం సూచించారు. భవిష్యత్ అవసరాలు, భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని విశాలమైన రోడ్లు నిర్మించాలని సీఎం ఆదేశించారు. ఆలయ ప్రాంగణం భవిష్యత్‌లో భారీ వృక్షాలతో అలరారేలా అవసరమైన మొక్కలు నాటాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. ఆలయం సమీపంలో హెల్త్ సెంటర్ నిర్మించాలని... పుష్కరాలు, ఇతర ఉత్సవాల రోజుల్లో అక్కడ తగిన సంఖ్యలో వైద్యులు, వైద్య సిబ్బంది ఉండి భక్తులకు సేవలు అందించేందుకు అనువుగా దానిని నిర్మించాలని ముఖ్యమంత్రి సూచించారు. ఎంతటి ప్రముఖుల వాహనాలైనా ఆలయ ప్రాంగణానికి బయటే నిలిచిపోవాలని... ఆలయ ప్రాంగణంలోకి కేవలం ఎలక్ట్రిక్ వాహనాల (ఈవీ) ద్వారానే చేరుకునేలా చూడాలని సీఎం ఆదేశించారు. ఇందుకు అవసరమైన ప్రణాళికలు రూపొందించాలని సీఎం సూచించారు. వాహనాల పార్కింగ్ ప్రదేశంలో సోలార్ రూఫ్‌టాప్ ఏర్పాటు చేయాలన్నారు. అభివృద్ధి పనుల సమయంలో ఆలయ పవిత్రతకు ఎటువంటి భంగం కలగకుండా జాగ్రత్త పడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. అభివృద్ధి పనుల నాణ్యతలో రాజీపడితే ఏమాత్రం సహించేది లేదని సీఎం రేవంత్ రెడ్డి హెచ్చరించారు. సమీక్షలో రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, ఎంపీ వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాసరాజు, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, కమిషనర్ హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో తెలంగాణలో ఐదు కొత్త పథకాలు!



హైదరాబాద్ తెలంగాణ త్వరలో రేవంత్ సర్కార్ కొత్తగా 5 ప్రతిష్టాత్మక పథకాలను అమలు చేసేందుకు సిద్ధమైంది. మొదటగా సీఎం బ్రేక్‌ఫాస్ట్ స్కీం అమలు చేయనుంది. అలాగే ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం, విద్యార్థులకు పోషకాహారం అందించే దిశగా మధ్యాహ్న భోజన పథకం విస్తరణ చేయాలని నిర్ణయించింది. దివ్యాంగ విద్యార్థులకు మోటారైజ్డ్ వాహనాలు అందించనుంది. అలాగే రైతులు ఒకే పంటపై ఆధారపడకుండా వివిధ పంటలు పండించేలా, ప్రత్యామ్నాయమార్గాల వైపు ప్రోత్సహిస్తున్నారు. దీనికోసం రూ.10 వేల వరకు ప్రోత్సాహకాన్ని ఇవ్వాలని భావిస్తోంది.

# ఈ నెల 6 నుంచి హెల్త్ వీక్

## ఉన్నతాధికారులకు మంత్రి దామోదర్ రాజనర్సింహ దిశానిర్దేశం

వార్తా 2 లో



# కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుంది

## మహేష్ కుమార్ గౌడ్

వార్తా 3 లో



# కాంగ్రెస్ అరాచకాలను ఓడించిన ప్రజాస్వామ్యం:


## మంచిర్యాలజిల్లాక్యాతనపల్లి,రంగారెడ్డిజిల్లా ఇబ్రహీంపట్నం

## మున్సిపల్ ఎన్నికల విజయంపై కేటీఆర్ హర్షం



హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి కాంగ్రెస్ ప్రభుత్వం సాగిస్తున్న అరాచకాలను ఎదిరించి, మున్సిపల్ ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) సాధించిన ఘనవిజయాన్ని "ప్రజాస్వామ్య జయకేతనం"గా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అభివర్ణించారు. మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి, రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపల్ పీఠాలను బీఆర్ఎస్ కైవసం చేసుకోవడం ఎంతో హర్షణీయమని పేర్కొన్నారు. నూతనంగా మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్లుగా ఎన్నికైన వారికి ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ విజయం కోసం అహర్నిశలు కృషి చేసిన మంచిర్యాల జిల్లా అధ్యక్షులు బాల్క సుమన్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి, పార్టీ యువ నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ (బంటి)తో పాటు, పార్టీ శ్రేణులకు కేటీఆర్ ప్రత్యేక అభినందనలు తెలిపారు. అడ్డదారుల్లో మున్సిపాలిటీలను దక్కించుకోవడానికి కాంగ్రెస్ పార్టీ ఎన్ని ప్రలోభాలు పెట్టినా, మరెన్ని ఒత్తిళ్లు తెచ్చినా వేటికీ లొంగకుండా, మొక్కవోని దీక్షతో ఒక్క తాటిపై నిలిచిన కౌన్సిలర్ల ధైర్యానికి ఆయన సెల్యూట్ చేశారు. అలాగే క్యాతనపల్లి విజయంలో మిత్రపక్షమైన సిపిఐ కామ్రేడ్లు కనబరిచిన పోరాట పటిమ ఎంతో స్ఫూర్తిదాయకమని ఆయన కొనియాడారు. తెలంగాణలో అణచివేతకు, బెదిరింపులకు, అవినీతి అక్రమాలకు తావులేదని ఈ ఎన్నికల తీర్పు స్పష్టంగా తేల్చి చెప్పిందని కేటీఆర్ విమర్శించారు. కేవలం రెండున్నరేళ్ల పాలనలోనే పీకల్లోతు ప్రజావ్యతిరేకతను మూటగట్టుకున్న కాంగ్రెస్ పార్టీకి, ప్రజాక్షేత్రంలో కౌంట్ డౌన్ మొదలైందని మున్సిపల్, పంచాయతీ ఎన్నికల ఫలితాలు చాటిచెబుతున్నాయని అన్నారు. అటు పంచాయతీ, ఇటు మున్సిపల్ ఎన్నికల్లో అధికార పార్టీకి ముచ్చెమటలు పట్టించిన గులాబీ జెండా సైనికులను పార్టీ ఎప్పటికీ కంటికి రెప్పలా కాపాడుకుంటుందని ఆయన భరోసా ఇచ్చారు. చివరగా, ఈ విజయాలు అందించిన స్ఫూర్తితో ముందుకు సాగాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కోట్లాడి తెచ్చుకున్న తెలంగాణను అడుగడుగునా విధ్వంసం చేస్తున్న రేవంత్ రెడ్డి సర్కారుకు రాబోయే రోజుల్లో తగిన బుద్ధి చెబుతామని కేటీఆర్ హెచ్చరించారు.

# దక్షిణాది రాష్ట్రాలకు లోక్ సభ సీట్లు తగ్గుతాయనే ప్రచారంలో ఎలాంటి వాస్తవం లేదు మోదీ



జనాభా నియంత్రణ వల్ల దక్షిణాది రాష్ట్రాలు లోక్ సభ సీట్లను కోల్పోతాయనే వాదనలపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పందించారు. ఈ ప్రచారంలో ఎలాంటి వాస్తవం లేదని ఆయన స్పష్టం చేశారు. పథనంథిట్టలోని తిరువల్ల మున్సిపాలిటీలో జరిగిన ఎన్నికల ప్రచార సభలో ఆయన మాట్లాడుతూ, కేరళలో ఎల్డీఎఫ్ ప్రభుత్వానికి కౌంట్ డౌన్ మొదలైందని అన్నారు. ఇక్కడ బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

ఎన్డీయే అధికారంలోకి వస్తే ఈశాన్య రాష్ట్రాల్లో మాదిరి అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. పశ్చిమాసియాలో ఇరాన్, అమెరికా-ఇజ్రాయెల్ మధ్య జరుగుతున్న యుద్ధం అంశంతో భయాన్ని సృష్టించే వ్యాఖ్యలు చేస్తున్నారని కాంగ్రెస్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. కేరళలో శబరిమల రైల్వే ప్రాజెక్టు కొత్త అవకాశాలను తీసుకువస్తుందని అన్నారు. ఇది శబరిమలకు ప్రత్యేక అనుసంధానాన్ని మెరుగుపరుస్తుందని అన్నారు.

దీని ద్వారా స్థానిక వ్యాపారాలు ఊపందుకుంటాయని, యువతకు కొత్త ఉపాధి మార్గాలు వస్తాయని ఆయన అన్నారు. ఇలాంటి ప్రాజెక్టును రాష్ట్ర ప్రభుత్వం అసంపూర్ణంగా వదిలేసిందని విమర్శించారు. కేరళలో బీజేపీ గెలిస్తే, డబుల్ ఇంజిన్ సర్కార్ అవుతుందని, అప్పుడు అడ్డంకులన్నీ తొలగిపోతాయని ప్రధాని మోదీ అన్నారు.

# రెండు చోట్లా గెలుపు మాదే: మల్లికార్జున్ ఖర్గే



పుదుచ్చేరి: తమిళనాడు, పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధిస్తుందని ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అన్నారు. ఎన్నికల్లో తమ విజయావకాశాలు చాలా బాగున్నాయని చెప్పారు. శనివారంనాడిక్కడ మీడియాతో ఆయన మాట్లాడుతూ, ప్రజలు డీఎంకే, కాంగ్రెస్‌తో ఉన్నారని, బీజేపీతో కాదని అన్నారు. 'కాంగ్రెస్, డీఎంకే కూటమి పాండిచ్చేరిలో గెలుపు సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుంది. తమిళనాడులో డీఎంకే, కాంగ్రెస్‌దే ఎప్పుడూ విజయం. మా రికార్డు చాలా బాగుంది. ప్రధానమంత్రి కలలు కంటున్నారు. మేము మాత్రం కలగనడం లేదు. ప్రజలు మాతో ఉన్నారు, ప్రధాని మోదీతో కాదు. ఎన్నికల్లో మాకు విజయావకాశాలు పుష్కలంగా ఉన్నాయి' అని ఖర్గే చెప్పారు. దీనికి ముందు ఆయన పాండిచ్చేరిలో జరిగిన ప్రచార సభలో పాల్గొన్నారు.

**పుదుచ్చేరిని లూటీ చేసిన కూటమి ప్రభుత్వం**

పుదుచ్చేరిలోని అధికార ఆల్ ఇండియా ఎన్ఆర్ కాంగ్రెస్ (ఏఐఎన్ఆర్సీ), భాగస్వామ్య పార్టీ బీజేపీ కలిసి పుదుచ్చేరిని లూటీ చేసిందని ఖర్గే ఆరోపించారు. పుదుచ్చేరికి పూర్తి స్థాయి రాష్ట్ర హోదా ఇవ్వాలని డిమాండ్ చేశారు. 'పుదుచ్చేరికి పూర్తి స్థాయి హోదా ఇవ్వాలి. ఎందుకంటే ప్రభుత్వ ప్రక్రియలో లెఫ్టినెంట్ గవర్నర్ జోక్యం చేసుకుంటున్నారు. పుదుచ్చేరిలో 30 శాతం కమిషన్ వ్యవహారం నడుస్తోంది. ఎన్ఆర్, బీజేపీ కలిసి పుదుచ్చేరిని లూటీ చేస్తున్నారు. అన్నిచోట్లా అవినీతి జరుగుతోంది. అవినీతి అస్సలు లేదని మోదీ చెబుతున్నారే కానీ ప్రతీదీ లూటీ చేసి అదానీకి కట్టబెడుతున్నారు' అని ఖర్గే విమర్శించారు. పుదుచ్చేరిలో ఎన్ఆర్ బీజేపీ ప్రభుత్వం 450 లిక్కర్ షాపులు తెరవడాన్ని, డ్రగ్స్ కేసులు పెరగడాన్ని ఆయన ప్రశ్నించారు.

# ప్రజాబలం

**05 ఏప్రిల్ 2026 ఆదివారం**


## రాష్ట్రాల్లో చట్టంగా మారుతున్న యూసీసీ

దేశవ్యాప్తంగా పలు రాష్ట్ర అసెంబ్లీలు యూనిఫాం సివిల్ కోడ్ బిల్లుకు వరుసగా ఇప్పుడు అది చట్టంగా మారనుంది. ఉమ్మడి పౌర స్మృతి (యూసీసీ) అవసరంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మాట్లాడారు.ఒకే కుటుంబంలో ఇద్దరికి భిన్నమైన నిబంధనలు వర్తించకూడదు. అసలు ఒకే ఇంట్లో రెండు విధానాలు ఎలా సాధ్యం?" అని ప్రధాని మోదీ ప్రశ్నించారు. ఒకవేళ ఒకే ఇంట్లోని కుటుంబంలో ఇద్దరు వ్యక్తులకు రెండు రకాల చట్టాలుంటే, ఆ ఇల్లు నడవదు" అని అన్నారు.చట్టం కూడా సమానత్వం గురించే మాట్లాడుతుందన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని మోదీ అన్నారు.ఈ బిల్లు మహిళలకు ప్రయోజనకరమని ప్రజావేదికల పైనా, మీడియాతోనూ, శాసనసభలోనూ మంత్రులు పదేపదే చెబుతున్నారు. ఈ బిల్లు ఆమోదం పొందాక, గుజరాత్‌లో మహిళల స్థితిగతులు, లివ్-ఇన్ రిలేషన్‌షిప్‌ల గురించి కూడా చర్చ మొదలైంది.ఈ బిల్లు వల్ల మహిళలకు పెద్దగా ప్రయోజనం ఉండదని, పైగా సామాజిక సమస్యలు పెరుగుతాయని కొందరు నిపుణుల అభిప్రాయం. మరోవైపు, అణగారిన వర్గాల మహిళలకు ఈ బిల్లు వల్ల మేలు జరుగుతుందని మరికొందరు అంటున్నారు.యూనిఫాం సివిల్ కోడ్ బిల్లులో మహిళల కోసం ఉన్న ముఖ్యమైన నిబంధనలు ఏమిటి, వారికి ఎలాంటి కొత్త హక్కులు కల్పించబోతున్నారు?నిపుణులు ఏమంటున్నారు?ప్రతి మహిళకు వారసత్వ ఆస్తిలో సమాన వాటా లభిస్తుంది. మతం ఆధారంగా మహిళల కోసం ఎటువంటి ప్రత్యేక నిబంధనలు ఉండవుసామాజిక సంప్రదాయాల ప్రకారం ఇచ్చే విడాకులు కాకుండా, కోర్టు ద్వారా మంజూరయ్యే విడాకులు మాత్రమే చెల్లుబాటు అవుతాయి.వివాహం ప్రతి మతంలో వారి ఆచారాల ప్రకారం చేసుకోవచ్చు, కానీ వివాహం రిజిస్ట్రేషన్ చేయించుకోవడం తప్పనిసరి.లివ్-ఇన్ రిలేషన్‌షిప్‌లో ఉన్న మహిళను భాగస్వామి వదిలేస్తే, ఆమెకు భరణం పొందే హక్కు ఉంటుంది, వారికి పుట్టిన బిడ్డకు వారసత్వ హక్కులు లభిస్తాయి.వారసత్వ ఆస్తికి సంబంధించి ఎటువంటి వీలునామా రాయకపోతే స్థిరాస్తులు, చరాస్తులలో మహిళకు సమాన హక్కు లభిస్తుంది.ఏ మతంవారైనా సరే ఒక భార్య ఉండగా రెండో వివాహం చేసుకోకూడదనే నియమం తీసుకొచ్చారు.భర్త విడిచిపెట్టిన మహిళలకు న్యాయం చేసే అంశం కూడా ఈ బిల్లులో ఉంది.కోర్టు ద్వారానే కచ్చితంగా విడాకులు తీసుకోవాలనే నిబంధన గురించి రిటైర్డ్ జడ్జి జ్యోత్స్నా యాజ్ఞిక్ మాట్లాడారు."యూనిఫాం సివిల్ కోడ్‌లో సామాజిక పద్ధతుల్లో ఇచ్చే విడాకులను అంగీకరించే బదులు, కోర్టు ద్వారానే విడాకులు తీసుకోవడం తప్పనిసరి చేశారు. అయితే ప్రస్తుత పరిస్థితిని గమనిస్తే, ఫ్యామిలీ కోర్టులలో ఇప్పటికే విడాకుల కేసులు భారీగా పెండింగ్‌లో ఉన్నాయి. అటువంటప్పుడు రాబోయే రోజుల్లో విడాకుల కేసుల భారం మరింత పెరుగుతుంది" అన్నారు యాజ్ఞిక్."ప్రస్తుతం చాలా కులాల్లో సామాజిక పద్ధతుల్లో జరిగే విడాకులు ఇకపై చెల్లకుండా పోతాయి. దీనివల్ల ఫ్యామిలీ కోర్టుల్లో కేసుల పరిష్కారానికి ఎక్కువ సమయం పడుతుంది. కొన్ని కేసుల్లో తక్కువ వయసున్న అమ్మాయిలు లేదా అబ్బాయిల విడాకుల పిటిషన్లు సరైనవే అయినప్పటికీ, ఇటువంటి పరిస్థితుల్లో కేసులు సుదీర్ఘకాలం కొనసాగుతాయి. దీనివల్ల విడాకుల తర్వాత తిరిగి వివాహం చేసుకునే అవకాశం చాలామందికి తగ్గిపోతుంది" అని జ్యోత్స్నా యాజ్ఞిక్ చెప్పారు."చాలా సమాజాలలో 'లేఖణి', 'సాటాపాటా' వంటి ఆచారాలు ఇంకా కొనసాగుతున్నాయి. ఇటువంటి సంప్రదాయ పద్ధతుల ద్వారా జరిగే విడాకుల ప్రక్రియ దుర్వినియోగమవుతున్నట్లు 2021 చివరిలో గుజరాత్ హైకోర్టులో జస్టిస్ జేబీ పార్దీవాలా, జస్టిస్ నానావతి ధర్మాసనం గుర్తించింది. అయినప్పటికీ, నేటికీ ఈ పద్ధతులు కొనసాగుతున్నాయి. తక్కువ చదువుకున్నవారు, ఆత్మగౌరవం కోసం విడాకులు తీసుకునే మహిళలు ఈ పద్ధతుల ద్వారా విడాకులు పొందినా స్వల్ప కాలంలోనే మరో వివాహం చేసుకోగలుగుతున్నారు. ఇప్పుడు కోర్టులలో ఇటువంటి కేసుల భారం పెరిగి, న్యాయమూర్తుల సంఖ్య తక్కువగా ఉంటే, కొన్ని కులాలకు చెందిన మహిళలు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది" అని ఆమె అభిప్రాయపడ్డారు."మహిళలకు అత్యంత ప్రమాదకరమైన నిబంధన ఏదైనా ఉందంటే, అది లివ్-ఇన్ రిలేషన్‌షిప్‌కు గుర్తింపునివ్వడమే. ఈ సంబంధాలను రిజిస్ట్రేషన్ చేసుకోవడం తప్పనిసరి చేశారు. గతంలో లివ్-ఇన్ రిలేషన్‌షిప్‌లో ఉండేవారు సమాజానికి భయపడేవారు. కానీ ఇప్పుడు బహిరంగంగా, చట్టబద్ధంగా ఇటువంటి సంబంధాల్లో ఉండవచ్చు. కొత్త తరంలో లివ్-ఇన్ రిలేషన్‌షిప్‌లకు ఈ విధంగా గుర్తింపు లభిస్తే, సమాజాన్ని ఏకంగా ఉంచే వివాహ వ్యవస్థ బలహీనపడిపోతుంది. ఇది రాబోయే రోజుల్లో ప్రమాదకరం" అని న్యాయవాది పూజా ప్రజాపతి అభిప్రాయపడ్డారు"లివ్-ఇన్ రిలేషన్‌షిప్ ద్వారా జన్మించిన బిడ్డకు కూడా హక్కులు కల్పించే అంశం ఈ చట్టంలో ఉంది. ఈ సంబంధాల వల్ల కలిగే పిల్లల విషయంలో స్త్రీ, పురుషుల మధ్య కొత్త చట్టపరమైన వివాదాలు తలెత్తుతాయి. లివ్-ఇన్‌లో ఉన్న మహిళపై ఆరోపణలు వస్తే, కొత్త గొడవలు మొదలయ్యే అవకాశం ఉంది. దీనివల్ల మహిళలకు ఎక్కువ నష్టం కలగవచ్చు. అంతేకాకుండా, 18 నుంచి 21 ఏళ్ల లోపు యువతీ యువకులు లివ్-ఇన్ రిజిస్ట్రేషన్ చేయించుకుంటే వారి తల్లిదండ్రులకు సమాచారం అందించాలనే నిబంధన ఉంది. దీనివల్ల కొత్త సామాజిక సంఘర్షణలు మొదలవుతాయి. ఈ యూనిఫాం సివిల్ కోడ్ వల్ల దీర్ఘకాలంలో ప్రయోజనం కంటే వివాహ వ్యవస్థకే ముప్పు పొంచి ఉంది" అని చెప్పారు.యూనిఫాం సివిల్ కోడ్ ద్వారా విడాకుల కేసుల్లో మహిళలకు తక్షణమే భరణం అందడం, వివాహం జరిగిన ఏడాది తర్వాతే విడాకుల కేసు దాఖలు చేయాలనే నిబంధనలు మంచి పరిణామాలే. అయితే, మహిళలకు దీనివల్ల ఏవో పెద్దఎత్తున ప్రయోజనాలు కలుగుతాయని మాత్రం అనిపించడం లేదు" అని పూజా ప్రజాపతి అన్నారు.

## మాధాపూర్‌లో చెరువులను పరిశీలించిన హైడ్రా కమిషనర్

**రెండు నెలల్లో పూర్తి చేయాలంటూ అధికారులకు ఆదేశం**

**పర్యటక కేంద్రాలుగా తీర్చిదిద్దాలంటూ హైడ్రా కమిషనర్ హితవు**

**చెరువుల చెంత ప్రభుత్వ భూములుంటే స్వాధీనానికి సూచనలు**





హైదరాబాద్, ఏప్రిల్ 04: మాధాపూర్‌లోని తమ్మిడికుంటతో పాటు సున్నం చెరువులను హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ శనివారం పరిశీలించారు. చెరువుల పునరుద్ధరణ పనులు జరుగుతున్న తీరును క్షేత్ర స్థాయిలో పరిశీలించి.. అధికారులతో సమీక్షించారు. రెండు నెలల్లో చెరువుల అభివృద్ధి పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకస్మికంగా తమ్మిడికుంటను పరిశీలించిన నేపథ్యంలో హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ శనివారం సందర్శించారు.

ఐటీ కేంద్రానికి చేరువగా ఉన్న తమ్మిడికుంటను ప్రముఖ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడమే కాకుండా.. ఇక్కడకు వస్తే ఒత్తిడి కూడా దూరమమయ్యేలా అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించిన విషయాన్ని చెరువు అభివృద్ధి పనులు పర్యవేక్షిస్తున్న అధికారులకు కమిషనర్ చెప్పారు. చెరువు చుట్టూ పచ్చదనం నిండుగా కనిపించాలని సూచించారు. బయట కంటే చెరువు చెంత 3 నుంచి 4 డిగ్రీల ఉష్ణోగ్రతలు తక్కువ ఉండేలా పచ్చదనాన్ని పెంపొందించాలన్నారు. చెరువు చుట్టూ పాత్ వేలు, కూర్చొని సేద దీరేందుకు వీలుగా సీటింగ్ వ్యవస్థ, పార్కులు, పచ్చిక బైళ్లు.. ఉండేలా చూడాలన్నారు. × ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకోండి..చెరువుల చుట్టూ ఉన్న ప్రభుత్వ భూముల గురించి పూర్తి స్థాయిలో విచారించి.. వాటిని స్వాధీనం చేసుకుని చెరువు అభివృద్ధిలో భాగం చేయాలని అధికారులను హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ఆదేశించారు. ఆక్రమణదారుల పత్రాలను పరిశీలించి చర్యలు తీసుకోవాలని సూచించారు. సున్నం చెరువు చెంత సర్వే నంబరు 30, 31కి సంబంధించిన పూర్తి వివరాలు తెలుసుకుని.. ప్రభుత్వ భూమి ఉంటే అంగుళం కూడా పోకుండా సెక్యూర్ చేయాలన్నారు. ఈ రెండు సర్వే నంబర్ల మధ్య ఉన్న ప్రభుత్వ భూమికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకోవడమే కాకుండా.. క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. తమ్మిడికుంట చెరువుకు పై భాగంలో కింది భాగంలో ఉన్న ప్రభుత్వ భూములను తమదిగా క్లైమ్ చేస్తున్న వారి పత్రాలను పరిశీలించాలన్నీరు. తమ్మిడికుంట చెరువును ఎంతో సుందరంగా తీర్చిదిద్దుతుంటే.. పై భాగంలో వేస్తున్న చెత్త, వ్యర్థాల వల్ల మళ్లీ నీరు కలుషితమయ్యే ప్రమాదముందని హెచ్చరించారు. × వరద కాలువ సమస్యను పరిష్కరిస్తాం..సున్నం చెరువు చెంతన ఉన్న బోరబండ బస్తీ, ఎన్ ఆర్ ఆర్ పురం నుంచి వచ్చే వరద నీరు నేరుగా చెరువులోకి కలిసేలా ఇన్‌లెట్లను హైడ్రా కమిషనర్ పరిశీలించారు. వరద నీరు చెరువులోకి చేరేలా.. మురుగు నీరు కిందకు పోయేలా డైవర్ట్ కాలువ నిర్మాణం కూడా పూర్తయ్యిందని.. త్వరలో అనుసంధానం చేయాల్సి ఉందని అధికారులు ఈ సందర్భంగా కమిషనర్‌కు వివరించారు. అయితే ఈ అనుసంధానం జరగకపోవడంతో సున్నం చెరువు రోడ్డు నుంచి బస్తీలోకి వెళ్లే మార్గం ప్రమాదకరంగా మారిందని.. ఇక్కడ పైపులైన్లు వేసి మురుగు సాఫీగా సాగేలా చూడాలని స్థానికులు కమిషనర్‌కు ఫిర్యాదు చేయగా.. రెండు రోజుల్లో మున్సిపల్ అధికారులతో కలిసి వచ్చి సమస్య పరిష్కరిస్తామని చెప్పారు. సున్నం చెరువును ఆనుకుని వెళ్తున్న హైటెన్షన్ వైర్ల కింద ఆక్రమణలను తొలగించి.. రహదారి విస్తరణపై చర్యలు తీసుకోవాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు.

## ఈ నెల 6 నుంచి హెల్త్ వీక్

**వారం రోజుల పాటు విస్తృతంగా కార్యక్రమాలు**

**ఉన్నతాధికారులకు మంత్రి దామోదర్ రాజనర్సింహ దిశానిర్దేశం**

**ఈ నెల 6న ఉదయం నెక్లెస్ రోడ్డులో ఈట్ రైట్ వాక్**

**అదేరోజు మధ్యాహ్నం నేచురోపతిలో మిల్లెట్ మేళా**

**ఈ నెల 7న 871 మంది డాక్టర్లకు నియామక పత్రాలు**

**అదే రోజు కేన్సర్ రిజిస్ట్రీ ప్రారంభించనున్న మంత్రి**

**నిమ్స్‌లో అందుబాటులోకి రానున్న LINAC సేవలు**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈ నెల 6 నుంచి 11వ తేదీ వరకూ హెల్త్ వీక్ నిర్వహించనున్నారు. హెల్త్ వీక్‌లో రోజువారీగా నిర్వహించనున్న కార్యక్రమాలపై ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులతో శనివారం మంత్రి దామోదర్ రాజనర్సింహ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. హెల్త్ వీక్‌లో చేపట్టనున్న కార్యక్రమాలపై అధికారులకు మంత్రి దిశానిర్దేశం చేశారు. ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన పెంచేలా, ప్రభుత్వ వైద్య సేవలను మరింత చేరువ చేసేలా కార్యక్రమాలు ఉండాలని మంత్రి సూచించారు.

హెల్త్ వీక్‌లో ప్రతి రోజు ప్రత్యేక థీమ్‌తో నిర్వహించే కార్యక్రమాల వివరాలను సమీక్షించిన మంత్రి, అన్ని శాఖల సమన్వయంతో కార్యక్రమాలను విజయవంతం చేయాలని సూచించారు. హెల్త్ వీక్‌లో భాగంగా నిర్వహించే అన్ని కార్యక్రమాల్లోనూ విద్యార్థులు, మహిళలు, యువతను భాగస్వాములను చేయాలని మంత్రి సూచించారు.

ఆహార నాణ్యత ప్రాముఖ్యతను తెలిపేలా ఏప్రిల్ 6న ఫుడ్ సేఫ్టీ ఫోకస్ డే నిర్వహించనున్నారు. ఆరోజు ఉదయం 6.30 గంటలకు హైదరాబాద్ నెక్లెస్ రోడ్ వద్ద ఈట్ రైట్ వాక్ నిర్వహించనున్నారు. మధ్యాహ్నం 3.00 నుంచి నేచురోపతి హాస్పిటల్‌లో 40 స్టాళ్లతో మిల్లెట్ మేళా నిర్వహించనున్నారు. ఇదే కార్యక్రమంలో ఫుడ్ హ్యాండ్లర్లకు శిక్షణ, స్ట్రీట్ ఫుడ్ వ్యాపారులకు సర్టిఫికేట్ల పంపిణీ, హైజీన్ రేటింగ్ సర్టిఫికేట్ల పంపిణీ చేపట్టనున్నారు. జిల్లాల్లో కూడా ఉదయం ఈట్ రైట్ వాక్‌లు, మధ్యాహ్నం ఫుడ్ రిజిస్ట్రేషన్ మేళాలు నిర్వహించాలని మంత్రి ఆదేశించారు.

ఏప్రిల్ 7న ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని మంత్రి సూచించారు. కేన్సర్ పేషెంట్లకు అత్యాధునిక వైద్య సేవలు అందించేందుకు నిమ్స్‌లో ఏర్పాటు చేసిన అధునాతన LINAC యంత్రాన్ని ఉదయం 10 గంటలకు మంత్రి ప్రారంభించనున్నారు. అనంతరం రవీంద్రభారతిలో జరిగే కార్యక్రమంలో మంత్రి పాల్గొంటారు. ఇందులో తెలంగాణ కేన్సర్ రిజిస్ట్రీ ప్రారంభం, ట్రామా కేర్ పాలసీ, క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ పోర్టల్, PC&PNDT, ART సరోగసీ పోర్టల్స్ ప్రారంభం, అవార్డుల ప్రదానం వంటి కార్యక్రమాలు ఉంటాయి. అసిస్టెంట్ ప్రొఫెసర్, సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్ట్ పోస్టులకు ఎంపికైన 871 మంది డాక్టర్లకు మంత్రి నియామక పత్రాలు అందజేయనున్నారు. అనంతరం, ఎర్రగడ్డలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ భవనాన్ని మంత్రి ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమాలు రాష్ట్ర ఆరోగ్య రంగ అభివృద్ధికి దోహదపడేలా సమర్థంగా నిర్వహించాలని మంత్రి సూచించారు.ఏప్రిల్ 8న సేఫ్ మదర్ డేగా నిర్వహిస్తూ ఉదయం 11.00 గంటలకు బోయిగూడలోని మిడ్‌వైఫరీ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్‌లో కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. జిల్లాల్లో ANC పరీక్షలు, హైరిస్క్ కేసుల గుర్తింపు, ప్రసూతి సేవలపై వర్క్‌షాప్‌ల నిర్వాహణ, గ్రామస్థాయిలో మహిళలకు అవగాహన కల్పించాలని మంత్రి ఆదేశించారు.

ఎయిడ్స్‌పై అవగాహన కల్పించేందుకు ఏప్రిల్ ఉదయం 7.00 గంటలకు హైదరాబాద్‌లో రెడ్ రన్ నిర్వహించనున్నారు. జిల్లాల్లో కూడా ఇదే సమయానికి అవగాహన ర్యాలీలు నిర్వహించాలని మంత్రి సూచించారు. జైళ్లలో ప్రత్యేక వైద్య శిబిరాలు, ట్రాన్స్‌జెండర్ క్లినిక్స్‌లో వైద్య సేవలు, ఉచిత పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు.

ఏప్రిల్ 10న హోమియోపతి, ఆయుష్ డేగా నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా ఉదయం 6.30 గంటలకు యోగా కార్యక్రమాలు నిర్వహించాలని మంత్రి తెలిపారు. ఉదయం 11.00 గంటలకు హోమియోపతి కళాశాలలో రాష్ట్ర స్థాయి సెమినార్ నిర్వహించనున్నారు. జిల్లాల్లో యోగా ప్రదర్శనలు, వైద్య శిబిరాలు విస్తృతంగా నిర్వహించాలని మంత్రి సూచించారు. ఏప్రిల్ 11న డ్రగ్స్ కంట్రోల్ రెగ్యులేటరీ స్ట్రెంథెనింగ్ డేగా నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా ఏప్రిల్ 11న మెడిసిన్ సేఫ్టీ, డ్రగ్స్ తీసుకోవడం వల్ల కలిగే అనర్థాలపై హైదరాబాద్ లోని పలు ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి గాంధీ హాస్పిటల్ డీ అడిక్షన్ ట్రీట్మెంట్ క్యాంపు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాల గురించి విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహించాలని మంత్రి ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, డాక్టర్ క్రిస్టినా జడ్ చొంగ్తు, హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్, డాక్టర్ సంగీత సత్యనారాయణ, పబ్లిక్ హెల్త్ డైరెక్టర్ రవింద్ర నాయక్ , వైద్య విధాన పరిషత్ కమిషనర్ అజయ్ కుమార్, మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ నరేంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జస్టిస్ సుదర్శన్ రెడ్డి తీర్పులోతప్పేమిటి?

న్యూ డిల్లి ఏప్రిల్ 4, పార్లమెంట్ లో నక్సలిజంపైన మాట్లాడుతూ హోంశాఖ మంత్రి, సుప్రీం కోర్టు జస్టిస్ సుదర్శన్ రెడ్డి పైన తీవ్ర ఆరోపణలు చేశారు. చత్తీస్గడ్ లో సాల్వాజుడుం ను రద్దుచేయక పోయివుంటే నక్సలిజం ఎప్పుడో అంతమయ్యేదన్నదన్నారు. రాజ్యాంగ బద్ధంగా పరిశీలిస్తే, నాయకులు పార్లమెంట్, అసెంబ్లీ సమావేశాల్లో పదేపదే ఉచ్చరించే భాషలో ప్రైవేట్ వ్యక్తులు ఆయుధాలు కలిగి ఉండరాదు, హింసకు పాల్పడరాదని కదా. చట్టపరిధిలోనే న్యాయంకోసం పోరాడాలని పదేపదే ఉచ్ఛరిస్తున్నారు కూడా. అలాంటప్పుడు చట్ట వ్యతిరేకంగా హింసను కొనసాగిస్తున్న సాల్వాజుడుంను రద్దు చేయాలని ప్రజాస్వామిక వాదులు సుప్రీం కోర్టులో పిల్ వేశారు. దీనిని సుదీర్ఘంగా పరిశీలించిన సుప్రీం కోర్టు బెంచ్ జస్టిస్ సుదర్శన్ రెడ్డి , సాల్వాజుడుం చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారన్న ఆధారాలను పరిశీలించి రద్దు చేయాలని తీర్పును ఇచ్చారు. రాజ్యాంగ బద్ధంగా, చట్టాన్ని సక్రమంగా అమలు చేయాలని ఇచ్చిన తీర్పు ఇది. దీన్ని పౌరసమాజం స్వాగతించింది. సాల్వాజుడుం ను ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ తీర్పును అమలు చేసింది. దీనిలో న్యాయమూర్తిని గాని, బెంచినిగాని అభిశంసిం చాల్సిన అంశం ఏదీ లేదు. జస్టిస్ సుదర్శన్ రెడ్డి తో కూడిన బెంచి ఇచ్చినతీర్పును తప్పుపట్టడం చాలా విచారకరం. దీనితో పాటు ఏఐసీసీ నాయకులు రాహుల్ గాంధీ తోపాటు, మిగిలిన కాంగ్రెస్ నాయకులను కూడా తీవ్రంగానే విమర్శించారు. నాయమూర్తులు, ప్రజాస్వామిక వాదులు, బుద్ధిజీవులు, కాంగ్రెస్ పార్టీ నేతలు ఈ కీలకఅంశంపై నోరుమెదపకుండా మిన్నకుండి పోయారు.పోరాసమాజం నుండి రాజకీయ పార్టీలనుండి కూడా ఎలాంటి స్పందన కానరాలేదు. రాజ్యాంగ పరిరక్షణ కోసం, చట్టం సక్రమంగా అమలుజరగాలనే ఆకాంక్షతో, ప్రజాస్వామిక విలువల పరిరక్షణకు కట్టుబడి ఇచ్చిన తీర్పుపైన ఎవరూ మాట్లాడక పోవడాన్ని ఎలా అర్థం చేసుకోవాలి. ప్రశ్నించే గొంతులు మూగబోతే దేశ భవిష్యత్ ఏమిటి? అన్నది ప్రస్తుతం పౌరసమాజం ముందున్న/ ఎదుర్కొంటున్న అతి పెద్ద సవాల్! .

## బిఆర్ఎస్ రాజకీయ వ్యభిచారిలా మారింది

**మెట్టు సాయి కుమార్ ఫిషరీస్ కార్పోరేషన్ చైర్మన్...**



హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి

హైద్రాబాద్ ఏప్రిల్ 4 ; బిఆర్ఎస్ రాజకీయ వ్యభిచారిలా మారిందనిఫిషరీస్ కార్పోరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్ విమర్శించారు. ఇబ్రహీంపట్నంలో బీజేపీతో పొత్తు పెట్టుకుని గెలిచిందిలి

బిఆర్ఎస్ చైర్మన్,బీజేపీ వైస్ ఛైర్మన్ అయ్యారులి

క్యాతనపల్లిలో బిఆర్ఎస్ దౌర్జన్యాలకు పాల్పడి సీపీఐ పార్టీ మద్దతు ఇస్తే గెలిచింది

కేటీఆర్ రాష్ట్రంలో అనైతిక రాజకీయాలు చేస్తున్నారు2024 లోక్ సభ ఎన్నికల్లో బీజేపీ,బిఆర్ఎస్ ఒక్కటి అయ్యాయిగ్రామ పంచాయతీ,మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్,బీజేపీ కలిసి పని చేశాయి

బిఆర్ఎస్,బీజేపీ కుమ్మక్కు రాజకీయాలను తెలంగాణ ప్రజలు గమనించాలని విజ్ఞప్తి చేశారు.

# కర్ణాటక సంస్కృతి, సంప్రదాయం గొప్పది

**సైనికుల ప్రాణత్యాగాలు మనం ఎప్పటికీ మర్చిపోకూడదు**

**పెద్దపెద్ద కలలు కని వాటి సాకారానికి కృషిచేయాలి**

**చంద్రబాబు గారిని అక్రమంగా నిర్బంధించినప్పుడు అండగా నిలిచారు**

**మా కుటుంబం జీవితాంతం మీకు రుణపడి ఉంటుంది**

**రాష్ట్రాల మధ్య పోటీ ఉంటేనే కసి ఉంటుంది**

**కుమార స్వామి విశాఖ ఉక్కును కాపాడారు**

**కుమారస్వామి కి ఎప్పుడూ అండగా నిలవాలి**

**సింధనూరులో శ్రీకృష్ణదేవరాయ సైనిక్ స్కూల్ ప్రారంభోత్సవంలో మంత్రి లోకేష్**







సింధనూరు: తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు గారిని అక్రమంగా అరెస్ట్ చేసినప్పుడు ఇక్కడున్న తెలుగువారు అండగా నిలిచారు. మా కుటుంబం జీవితాంతం మీకు రుణపడి ఉంటుందని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. కర్ణాటకలోని రాయచూర్ జిల్లా సింధనూరు హోసల్లీ క్యాంప్ లో నూతనంగా ఏర్పాటుచేసిన శ్రీకృష్ణదేవరాయ సైనిక్ స్కూల్ ను కేంద్ర ఉక్కుశాఖ మంత్రి హెచ్.డీ కుమారస్వామి, కేంద్ర రక్షణశాఖ సహాయమంత్రి సంజయ్ సేథ్ తో కలిసి మంత్రి లోకేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన బహిరంగ సభలో మంత్రి నారా లోకేష్ ప్రసంగిస్తూ... ఎల్లారిగు నమస్కారా. నిమ్మ ప్రీతిగే ధన్యవాదగలు అంటూ కన్నడలో పలకరించారు. కర్ణాటక కర్ణాటక పవిత్ర భూమి. కర్ణాటక సంస్కృతి, సంప్రదాయం గొప్పది. కన్నడ, తెలుగు తుంబా సేమ్. నమ్మ సంస్కృతి కూడా సేమ్. ఆంధ్రా, కర్ణాటక అన్నా తమ్మన తారా.

సైనికుల ప్రాణత్యాగాలు మనం ఎప్పటికీ మర్చిపోకూడదు

శ్రీకృష్ణదేవరాయ సైనిక్ స్కూల్ ప్రారంభోత్సవం సందర్భంగా మీ అందరినీ కలవడం ఆనందంగా ఉంది. నేను ఏపీ విద్యాశాఖ మంత్రిగా ఇక్కడకు రాలేదు. భారతీయ పౌరుడిగా వచ్చాను. ఇక్కడున్న విద్యార్థుల్లో ఎంతమంది డాక్టర్లు, ఐఏఎస్, ఐపీఎస్, ఇంజనీర్లు, టీచర్లు, పొలిటీషియన్స్ కావాలనుకుంటున్నారు? రాజకీయ నాయకులు కావాలనుకునే వారు తక్కువగా ఉన్నారు. మీలో ఎంతమంది సైనికులు కావాలనుకుంటున్నారు? ఇక్కడ మనం ప్రశాంతంగా సమావేశం అయ్యామంటే కారణం సరిహద్దుల్లోని సైనికులు. సైనికుల ప్రాణత్యాగాలు మనం ఎప్పుడూ మర్చిపోకూడదు. ఎక్కడైనా సైనికులు కనపడితే సెల్యూట్ చేయండి.

మురళీ నాయక్ కుటుంబానికి దేశం మొత్తం అండగా నిలిచింది

ఉగ్రవాదులు పెహల్గాంపై దాడి చేశారు. అమాయకులను చంపేశారు. అప్పుడు మన ప్రధాని నరేంద్ర మోదీ ఆపరేషన్ సిందూర్ తో పాకిస్థాన్ కు తగిన గుణపాఠం చెప్పారు. కానీ ఆ పోరాటంలో మురళీ నాయక్ అనే ఒక జవాన్ చనిపోయాడు. అతనిది అనంతపురం జిల్లా పుట్టపర్తి నియోజకవర్గం. ఆ తల్లిదండ్రులకు ఒక్కడే కొడుకు. మురళీ నాయక్ కి చిన్నప్పటి నుంచి దేశభక్తి ఎక్కువ. ఆర్మీకి వెళ్తాను అంటే ముందు అతని తల్లిదండ్రులు ఒప్పుకోలేదు. అప్పుడు మురళీ నాయక్ ఒక్కటే చెప్పాడు. నేను దేశం కోసం చనిపోతే దేశం మొత్తం మీకు అండగా ఉంటుంది అని. అదే జరిగింది. మురళీ నాయక్ ని పాకిస్థాన్ ఆర్మీ చంపేసింది. దేశం మొత్తం ఆ కుటుంబానికి అండగా నిలబడింది.

చిన్ననాటి నుంచే మహిళలను గౌరవించడం నేర్పాలి

ఆంధ్రప్రదేశ్ లో విలువల ఆధారిత విద్యా బోధన మొదలు పెట్టాం. సమాజంలో విలువలు తగ్గిపోతున్నాయి. చిన్నప్పటి నుంచే విలువలు పెంచాలి అని గౌరవ ముఖ్యమంత్రి సీబీఎన్ డైరెక్షన్ ఇచ్చారు. చాగంటి కోటేశ్వరరావు ని కేబినెట్ ర్యాంక్ ఇచ్చి అడ్వైజర్ గా నియమించుకున్నాం. ఆయన విలువలపై పుస్తకాలు రాశారు. చిన్నప్పటి నుంచే మహిళలను గౌరవించడం నేర్పాలి. మహిళలను అవమానించే కొన్ని మాటలు ఉన్నాయి. గాజులు తొడుక్కున్నావా, చీర కట్టుకున్నావా, ఆడపిల్లలా ఏడుస్తావు లాంటి మాటలు ఎవరు మాట్లాడినా తప్పు అని చెప్పాలి. మార్పు ఇంటి నుంచే మొదలవ్వాలి. చాగంటి కోటేశ్వరరావు గారు ఒక గొప్ప మాట చెప్పారు. తల్లికి చెప్పలేని పని చేయకూడదు అని. చాలా సింపుల్.. బట్ పవర్ ఫుల్. అమ్మకు చెప్పలేని పని ఎప్పుడూ చేయవద్దు.

మార్కులు తక్కువగా వచ్చాయని, ఎదురుదెబ్బలు తగిలాయని అధైర్యపడకూడదు

ఎన్టీఆర్ మనవడు, చంద్రబాబు గారి కొడుకు, బాలయ్య బాబు అల్లుడిని. లోకేష్ కు ఏంటి గోల్డెన్ స్పూన్ అనుకుంటారు. కానీ నాకు ఇది అంత ఈజీగా రాలేదు. నేను తెలుగుదేశం పార్టీ 1985 నుంచి గెలవని మంగళగిరి నియోజకవర్గంలో 2019లో పోటీచేసి ఓడిపోయాను. జీవితంలో ఓటమి అనేది సహజమే. కానీ ఆ ఓటమి ద్వారా పాఠాలు నేర్చుకోవాలి. ఆ తర్వాత ఐదేళ్లు కష్టపడ్డాను. 2024 ఎన్నికల్లో రాష్ట్రంలోనే మూడో అత్యధిక మెజార్టీ 91వేల ఓట్ల మెజార్టీతో గెలిచాను. నేటి పిల్లలు చాలా సెన్సిటివ్ గా మారిపోయారు. ఒక్క ఎగ్జామ్ లో ఫెయిల్ అయితే ఏకంగా ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. మార్కులు తక్కువగా వచ్చాయని, జీవితంలో ఎదురుదెబ్బలు తగిలాయని అధైర్యపడకూడదు. ఆ ఎదురుదెబ్బే మనలో కసిపెంచాలి. అహర్నిశలు కష్టపడాలి. అనుకున్నది సాధించాలి. ఫెయిల్ అంటే ఫస్ట్ ఎటెమ్ట్ ఇన్ లెర్నింగ్. కర్ణాటక విద్యార్థులు చాలా తెలివైన వారు, క్రమశిక్షణ కలిగి ఉంటారు. మీ భవిష్యత్ ఉజ్వలంగా ఉంటుంది. మీరు దేశ భవిష్యత్. పెద్దపెద్ద కలలు కని వాటి సాకారానికి కృషిచేయాలి.

చంద్రబాబు గారిని అక్రమంగా నిర్బంధించినప్పుడు అండగా నిలిచారు

నేను కర్ణాటక వచ్చినట్టు లేదు. ఆంధ్రప్రదేశ్ లో ఉన్నట్టు ఉంది. పెద్దఎత్తున నాకు ఘనస్వాగతం పలికారు. ఇక్కడ ఆంధ్రాలో జన్మించిన వారు ఉన్నారు. కర్ణాటకకు వలస వచ్చారు. ఆంధ్రప్రదేశ్ అంటే ఇష్టమైనా కర్ణాటకను కన్నతల్లిలా భావిస్తారు. ఆంధ్ర రాష్ట్రాన్ని కాపాడుకోవడానికి మీరు ఎంత కష్టపడ్డారో నేను చూశాను. చంద్రబాబు ని అక్రమంగా అరెస్ట్ చేసినప్పుడు కర్ణాటకలో ఉన్న తెలుగువాళ్లు రోడ్లపైకి వచ్చి మాకు అండగా నిలిచారు. సింధనూరు లో 10వేల మందితో ర్యాలీ చేశారు. రాయచూర్, గంగావతిలో పెద్దఎత్తున ఆందోళన చేశారు. మీకు అవి ర్యాలీలుగా కనిపించవచ్చు. కానీ మా కుటుంబానికి అవి కొండంత బలం. దేశంలోనే కాదు.. ప్రపంచంలోని తెలుగువారంతా మాకు అండగా నిలిచారు. మా జీవితాంతం మీకు రుణపడి ఉంటాం. ఎన్నికల్లో కూడా మీరు రాష్ట్రానికి వచ్చి పనిచేశారు. భారీ మెజార్టీతో గెలిచాం. ఇందుకు మా కుటుంబం మీకు రుణపడి ఉంటుంది.

సింధనూరు రికార్డ్స్ ఎవరూ బ్రేక్ చేయలేరు

సింధనూరు ఎడ్యుకేషన్ లో నెం.1. ఆటోమొబైల్, రైస్ ప్రొడక్షన్, హయ్యస్ట్ ట్యాక్స్ పేయింగ్ లో నెం.1. సింధనూరు రికార్డ్స్ ఎవరూ బ్రేక్ చేయలేరు. సింధనూరులో శ్రీకృష్ణదేవరాయ సైనిక్ స్కూల్ కూడా నెం.1 కావాలని కోరుకుంటున్నా. ఇక్కడికి వలస వచ్చిన తెలుగువారు సొంత నిధులతో నిరుపేదలకు విద్య, వైద్యం అందించారు. ఈ సేవా దృక్పథాన్ని ముందుకు తీసుకెళ్లాలని ఇక్కడున్న తెలుగువారిని కోరుతున్నా.

రాష్ట్రాల మధ్య పోటీ ఉంటేనే కసి ఉంటుంది

ఇక్కడికి వచ్చినప్పుడు నా పాత రోజులు గుర్తువచ్చాయి. అప్పుడు కర్ణాటక సీఎంగా ఎస్ఎం కృష్ణ ఉండేవారు. ఉమ్మడి ఏపీలో సీబీఎన్ సీఎంగా ఉండేవారు. ఇద్దరిమధ్య హెల్దీ కాంపిటీషన్ ఉండేది. ఎవరు ఏ కంపెనీని తమ రాష్ట్రానికి తీసుకెళ్తారో అని పోరాడేవారు. ఆ పోటీయే వారిలో కసి పెంచింది. ఆ పోటీ వల్లే అటు ఉమ్మడి ఏపీ, ఇటు కర్ణాటక అద్భుతంగా అభివృద్ధి చెందాయి. కాంపిటీషన్ ఉంటేనే కసి ఉంటుంది.

కుమార స్వామి విశాఖ ఉక్కును కాపాడారు

కుమార స్వామి కుటుంబంతో మాకు మంచి అనుబంధం ఉంది. దేవగౌడ తో సీబీఎన్ గారికి మంచి అనుబంధం ఉంది. ఆనాడు యునైటెడ్ ఫ్రంట్ కన్వీనర్ గా చంద్రబాబు ఉంటే.. దేశ ప్రధానిగా దేవగౌడ గారు ఉన్నారు. వారిద్దరూ కలిసికట్టుగా అద్భుతమైన సంస్కరణలు తీసుకువచ్చారు. దేశాన్ని అభివృద్ధి చేశారు. 30 ఏళ్ల తర్వాత నేను కుమారస్వామి తో మాట్లాడటం జరిగింది. గత పాలకుల అవినీతి వల్ల విశాఖ ఉక్కు పరిశ్రమ అనేక ఇబ్బందులు పడింది. చివరకు ప్లాంట్ మూయడమో, విక్రయించే పరిస్థితి వచ్చింది. ఏపీకి మద్దతుగా నిలుస్తానని, విశాఖ ఉక్కును ప్రైవేటుపరం కానివ్వబోమని కుమారస్వామి మాట ఇచ్చారు. మాట నిలబెట్టుకున్నారు. దేశంలోనే అతిపెద్ద గ్రీన్ స్టీల్ ప్లాంట్ ఏకంగా అనకాపల్లికి వచ్చింది. లక్ష ఉద్యోగాలు రానున్నాయి. ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ ఏపీకి రావడం వెనుక కుమారస్వామి గారి పాత్ర ఉంది. కుమారస్వామి గారు కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కశాఖ మంత్రిగా ఉండటం దక్షిణ భారతదేశం చేసుకున్న అదృష్టం. మీకు అన్ని విధాల మద్దతుగా ఉంటాం. దక్షిణ భారతదేశ, కర్ణాటక, ఏపీ అభివృద్ధికి కలిసి పనిచేద్దాం. దేశానికి గర్వకారణంగా నిలుద్దాం.

కుమారస్వామి కి ఎప్పుడూ అండగా నిలవాలి

కుమారస్వామి కి ఎమోషన్స్ చాలా ఎక్కువ. మనసులో ఉంది చేసేస్తారు. అందరూ అది బలహీనత అంటారు. అది మన కుమారస్వామి బలం అని తెలియజేస్తున్నా. మనందరం కలిసికట్టుగా కుమారస్వామి కి అండగా నిలబడాలి. మనకు ఎప్పుడు కష్టం వచ్చినా ఆయన అండగా నిలిచారు. కాబట్టి నాడు, నేడు, ఎప్పుడూ కుమారస్వామి కి మనందరం అండగా నిలవాలి. శ్రీకృష్ణదేవరాయ సైనిక్ స్కూల్ కు నా హృదయపూర్వక శుభాకాంక్షలు. దేశంలో ఉత్తమ సైనిక స్కూల్స్ లో ఒకటిగా నిలవాలని కోరుకుంటున్నాను. ఎలాంటి సపోర్ట్ కావాలన్నా నేను అండగా ఉంటాను. నేను కూడా ఈ దేశ పౌరుడినే. నేను కర్ణాటక చిన్న తమ్ముడిని. అన్నివేళలా అండగా ఉంటాను. ఎన్నో ఏళ్లుగా ఈ పాఠశాలను విజయవంతంగా నిర్వహిస్తున్న యాజమాన్యానికి, ఉపాధ్యాయులకు నా అభినందనలు. కర్ణాటక కేవలం ఒక రాష్ట్రం మాత్రమే కాదని, మనదేశానికి బలమని మంత్రి పేర్కొన్నారు. ఘనస్వాగతం పలికిన తెలుగువారందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. దీనిని జీవితాంతం గుర్తుపెట్టుకుంటానని.. మీకు జీవితాంతం రుణపడి ఉంటానని మంత్రి చెప్పారు.



ఈ కార్యక్రమంలో కేంద్ర ఉక్కుశాఖ మంత్రి హెచ్.డీ కుమారస్వామి, కేంద్ర రక్షణశాఖ సహాయమంత్రి సంజయ్ సేథ్ తో పాటు విశాఖ ఎంపీ శ్రీ భరత్, కర్ణాటక వైద్య విద్య, నైపుణ్యాభివృద్ధి శాఖ మంత్రి శరణ్ ప్రకాష్ పాటిల్, కర్ణాటక కన్నడ, సాంస్కృతిక శాఖ మంత్రి శివరాజ్ ఎస్. తంగడగి, కర్ణాటక చిన్న నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఎస్ బోసురాజు, కొప్పళ మాజీ ఎంపీ కే.విరూపాక్షప్ప, కర్ణాటక మాజీ మంత్రి, కేవోఎఫ్(బెంగళూరు) ప్రెసిడెంట్ వెంకటరావు నాడగౌడ, కర్ణాటక మాజీ ఎమ్మెల్సీ బసనగౌడ బాదర్లీ, కొప్పళ ఎంపీ కే.రాజశేఖర్ బసవరాజ్ హిట్నాల్, రాయచూర్ ఎంపీ జి.కుమార్ నాయక్, సింధనూరు ఎమ్మెల్యే హంపనగౌడ బాదర్లీ, ఎమ్మెల్సీ బసవగౌడ బాదర్లీ, అమృత కన్ స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్(బెంగళూరు) వ్యవస్థాపకులు పీవీ రావు, శ్రీకృష్ణదేవరాయ ఎడ్యుకేషనల్ సొసైటీ ప్రెసిడెంట్ బి.వెంకటరావు, డైరెక్టర్లు, సింధనూరు స్థానిక తెలుగు ప్రజానీకం పెద్దఎత్తున పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుంది

**ఘనంగా జిల్లా కాంగ్రెస్ నూతన కార్యవర్గ మొదటి సమావేశం**

**నియామక పత్రాలను అందించిన టిపిసిసి చీఫ్ గా మహేష్ కుమార్ గౌడ్**

కాంగ్రెస్ పార్టీ బలోపేతంలో భాగంగా ఇటీవల నియమించిన కాంగ్రెస్ పార్టీ నూతన కార్యవర్గ సభ్యులు నూతన ఉపాధ్యక్షులు, జనరల్ సెక్రటరీలు, సెక్రటరీలు, అధికార ప్రతినిధుల సమావేశం కు ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ . కార్యవర్గ సభ్యులందరికీ నియామక పత్రాలు అందించి వారితో ప్రమాణం చేయించారు, నూతన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. తదనంతరం ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డా నరేష్ జా దవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని నూతనంగా నియమించబడ్డ కార్యవర్గ సభ్యులు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ మహాత్మా గాంధీ సిద్ధాంతలతో బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగ విలువలతో నడిచే పార్టీ అని వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం పని చేయాలని తెలిపారు ఈ సందర్భంగా వెనుక బడిన ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు కేటాయించడం కోసంద జిల్లా కేంద్రంలో యూనివర్సిటీ, జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల కోసం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడి గా మీ సహకారం ఉండాలని శ్రీ మహేష్ కుమార్ గౌడ్ కి విన్నవించుకున్నారు.

తదనంతరం తెలంగాణ పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల పార్టీ అని ముఖ్యంగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీల పార్టీ అని ఆదిలాబాద్, నిర్మల్, ఆసిఫాబాద్ డిసిసిలుగా ఆదివాసి గిరిజనులను నియమించడమే దీనికి నిదర్శనమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్త కు గుర్తింపు ఉంటుందని వచ్చే నామినేటెడ్ పోస్టుల్లో కార్పొరేషన్ నియామకాల్లో గాని ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ నాయకుల కు ఎక్కువ అవకాశం ఇస్తామని తెలిపారు. ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధి కోసం రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని అందుకోసం జిల్లా కేంద్రంలో విమానాశ్రయం ఏర్పాటు కోసం కృషి చేస్తుందని విమానాశ్రయం ఏర్పాటు తో ఆదిలాబాద్ పారిశ్రామిక అభివృద్ధికి ఎంత తోడ్పడుతుందని తెలిపారు. ఆదిలాబాద్ జిల్లాలో నూతన పారిశ్రామిక కారిడార్ ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు, ఆర్ఎస్ఎస్ బిజెపి మతోన్మాద రాజకీయాలకు అడుగడుగున నిలువరించాలని గత పది సంవత్సరాలు గా రాముడి పేరుతో ప్రజలను రెచ్చగొట్టి ఓట్లు దండుకొని దేశాన్ని అంబానీ ఆదాని లాంటి కార్పొరేట్లకు కట్ట పెట్టడం తప్ప పేద ప్రజలకు బీజేపీ చేసింది ఏమీ లేదని ఆయన అన్నారు, బిజెపి తన అధికారం కోసం ఎలక్షన్ కమిషన్ ను వాడుకుంటుందని ఎస్ఐఆర్ (s i r )పేరుతో కాంగ్రెస్ పార్టీ సానుభూతి ఓట్లను తొలగిస్తోందని ఇది దేశ ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని తెలిపారు. దేశం మొత్తంలో పేద ప్రజల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రం లో ని కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు పేదలకు రేషన్ కార్డులు ఉచిత సన్న బియ్యం పథకం, మహిళలకు ఉచిత బస్సు, రైతులకు రుణమాఫీ, రాష్ట్రం ఎంత అప్పుల్లో ఉన్న రైతు భరోసా అమలు చేస్తున్నామని, పేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇలా ఎన్నో సంక్షేమ పథకాల అమలు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు ఏఐసీసీ జనరల్ సెక్రటరీ గౌ సచిన్ సావంత్ , ఇంద్రకరణ్ రెడ్డి , మాజీ ఎంపీ సోయం బాపురావు , మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు , మాజీ ఎంపీ వేణుగోపాల చారి ,ఆదిలాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ కంది శ్రీనివాస్ రెడ్డి , బోత్ నియోజకవర్గా ఇన్చార్జ్ ఆడే గజేంద్ర , ఆసిఫాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ శ్యామ్ నాయక్ , ఆదిలాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అను సతీష్ , జిల్లా గ్రంథాలయ చైర్మన్ మల్లెపూల నరసయ్య , ,టీపీసీసీ మాజీ జనరల్ సెక్రెటరీ గండ్రత్ సుజాత ,aicc intectual forum తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ తుల అరుణ్ ,జైనథ్ మార్కెట్ కమిటీ చైర్మన్ అల్లూరి అశోక్ రెడ్డి , ఇచ్చోడా మార్కెట్ కమిటీ చైర్మన్ కుమర సత్యవతి కోటేష్ మాజీ మార్కెట్ చైర్మన్ అల్లూరి సంజీవరెడ్డి ,ఆదిలాబాద్ మాజీ డిసిసి అధ్యక్షులు సాజిద్ ఖాన్ , రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ శ్రీకాంత్ రెడ్డి, మాజీ డిసిసిబి చైర్మన్ అడ్డి బోజా రెడ్డి , జిల్లా కాంగ్రెస్ నాయకులు అశ్విన్ రెడ్డి , మాజీ మున్సిపల్ చైర్మన్ దిగంబర్ పాటిల్ , ఆదిలాబాద్ ఆత్మ కమిటీ చైర్మన్ గిమ్మ సంతోష్ ,జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షులు ఆసిఫ్ ఖాన్ , సేవాదళ్ జిల్లా అధ్యక్షులు మోతిరామ్ , intuc జిల్లా అధ్యక్షులు మునిగేలా నర్సింగ్ , జిల్లా కాంగ్రెస్ నూతన కార్యవర్గ సభ్యులు,కాంగ్రెస్ ముఖ్య నాయకులు అనుబంధ సంస్థల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు .





# సంగారెడ్డి నియోజకవర్గం లోని నాలుగు మండలాలు, రెండు మున్సిపాలిటీ లలో తాగునీటి సమస్య పై మిషన్ భగీరథ, మున్సిపల్ అధికారులతో జగ్గారెడ్డి, నిర్మల సమీక్ష సమావేశం

**ఎండా కాలంలో సంగారెడ్డి నియోజకవర్గం లో ఎక్కడా తాగు నీటి సమస్య రావద్దు... అధికారులకు జగ్గారెడ్డి నిర్మల ఆదేశం**

**నాలుగు మండలాలు , రెండు మున్సిపాలిటీల్లో తాగునీటి సరఫరా లో ఉన్న ఇబ్బందులను స్థానిక నేతలు, ప్రజా ప్రతినిధులను అడిగి తెలుసుకున్న జగ్గారెడ్డి, నిర్మల**

**ఆ ఇబ్బందుల ను తొలగించేందుకు అత్యవసర, శాశ్వత పనుల కోసం అవసరమైన నిధులు తెచ్చేలా కలెక్టర్, ప్రభుత్వానికి నివేదిక ఇస్తానన్న జగ్గారెడ్డి, నిర్మల**

**సంగారెడ్డి నియోజకవర్గం లో తాగునీటి సరఫరా లో తక్షణ అవసరాల కోసం 71 లక్షల అవసరమని అధికారుల ప్రతి పాదనలు**

**మిషన్ భగీరథ సరఫరా లో ఇబ్బందులు తొలగించేందుకు రూ.3 కోట్ల 70 లక్షల తో ప్రతిపాదనలు**

**తాగు నీటి ఎద్దడి ఉన్న చోట్ల తక్షణమే కొత్త బోర్లు వేయించి నీటి సరఫరా లో ఇబ్బందులు తొలగించాలని అధికారులకు సూచించిన జగ్గారెడ్డి, నిర్మల**

**ప్రజలకు తాగు నీరు అందించడం కోసం మిషన్ భగీరథ, మున్సిపల్ అధికారులు సమన్వయంతో పనిచేయాలనీ అధికారులకు సూచన**

**తాగు నీటి సరఫరా అనేది అత్యవసర అంశం.. ఆ సమస్య పరిష్కారం కోసం అధికారులు, ప్రజా ప్రతినిధులు ఎవరి అనుమతుల కోసం ఎదురుచూడొద్దు. మీరే నిర్ణయాలు తీసుకోవాలి**



సంగా రెడ్డి ఏప్రిల్.4: వేసవి కాలం నేపథ్యం లో సంగారెడ్డి నియోజకవర్గ వ్యాప్తంగా తాగునీటికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకూడదని జగ్గారెడ్డి, నిర్మల అధికారులను ఆదేశించారు. శనివారం సంగారెడ్డి పట్టణం రామ్ నగర్ లోని జగ్గారెడ్డి ఇంట్లో మిషన్ భగీరథ, మున్సిపల్, పబ్లిక్ హెల్త్ అధికారులతో జగ్గారెడ్డి, నిర్మల సమీక్ష సమావేశం నిర్వహించారు. సంగారెడ్డి నియోజకవర్గం లోని నాలుగు మండలాల, రెండు మున్సిపాలిటీ లలోని స్థానిక నేతలు, ప్రజా ప్రతినిధులు ఈ సమావేశం లో పాల్గొన్నారు.

కంది, సంగారెడ్డి మండలాలు:
కంది, సంగారెడ్డి మండలాల్లో మిషన్ భగీరథ లో అత్యవసర పనుల కోసం 18 లక్షలు కావాలని అధికారులు జగ్గారెడ్డి కి వివరించారు. కంది, సంగారెడ్డి మండలాల్లో మిషన్ భగీరథ పైప్ లైన్ రిపేర్లు, ఓవర్ హెడ్ ట్యాంక్ ల వంటి పనుల కోసం రూ.2.9 కోట్ల ప్రతిపాదనలు సిద్ధం చేశామని, నిధులు మంజూరు చేయించాలని అధికారులు జగ్గారెడ్డి ని కోరారు.

కొండాపూర్ మండలం
కొండాపూర్ మండలం లో మిషన్ భగీరథ నీటి సరఫరా కోసం అత్యవసరంగా 10 లక్షలు అవసరమని అధికారులు జగ్గారెడ్డి కి వివరించారు. మిషన్ భగీరథ శాశ్వత పనుల కోసం 80 లక్షల తో ప్రతీపాధనలు సిద్ధం చేశారు. కొండాపూర్ మండలం లో మన్సాన్ పల్లి గ్రామానికి నీటి సరఫరా కోసం ప్రత్యేకంగా మునిదేవుని పల్లి లో సంప్ నిర్మాణం చేసి నీటి సరఫరా చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు అధికారులు జగ్గారెడ్డి కి వివరించారు.

సదాశివపేట మండలం
మిషన్ భగీరథ ద్వారా నీటి సరఫరా కోసం అత్యవసరంగా 15 లక్షలు కావాలని అధికారుల వినతి
... నీటి ఎద్దడి ఉన్న గ్రామాల్లో బోర్లు, మోటార్ ల కోసం 62 లక్షల తో ప్రతిపాదనలు సిద్ధం చేసిన అధికారులు

సదాశివపేట మున్సిపాలిటీ
.. సదాశివపేట మున్సిపాలిటీ లోని 26 వార్డుల్లో మిషన్ భగీరథ ద్వారా రోజు విడిచి రోజు నీటి సరఫర జరుగుతుందని , దీనివల్ల ఇబ్బందులు వస్తున్నాయని స్థానిక నాయకులు జగ్గారెడ్డి కి తెలిపారు. సదాశివపేట లో 221 బోర్లు ఉండగా 30 బోర్లు పూర్తి గా డ్రై అయ్యాయని అధికారులు వివరించారు. తక్షణమే అవసరమైన చోట్ల అవసరం ఉన్న సంఖ్య లో వెంటనే బోర్లు వేయించాలని జగ్గారెడ్డి అధికారులకు సూచించారు. బోర్ల వేయడానికి టెండర్లు పూర్తయ్యాయి, త్వరలో వేస్తామ ని మున్సిపల్ కమిషనర్ వివరించారు. సదాశివపేట ప్రభుత్వ ఆసుపత్రి లో వెంటనే బోర్ వేసి మోటార్ బిగించాలని జగ్గారెడ్డి మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. మున్సిపాలిటీ లో నీటి సరఫరా కోసం అత్యవసరంగా 30 లక్షలు కావాలని కమిషనర్ కోర గ, కలెక్టర్ ద్వారా నిధులు మంజూరు చేయిస్తానని జగ్గారెడ్డి తెలిపారు.

సంగారెడ్డి మున్సిపాలిటీ
సంగారెడ్డి మున్సిపాలిటీ కి మిషన్ భగీరథ నుండి ప్రతీ రోజూ 2 మీణ నీరు తక్కువగా వస్తుందని దీంతో అన్ని వార్డుల్లో పూర్తి స్థాయి లో నీటి సరఫరా చేయలేక పోతున్నామని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, కూన సంతోష్ లు జగ్గారెడ్డి కి వివరించారు. మిషన్ భగీరథ నుండి బల్క్ వాటర్ సప్లై పెంచాలని కోరారు. మిషన్ భగీరథ నుండి వచ్చే నీటి పరిణామం కొలిచేందుకు ఫ్లో మీటర్ ను వెంటనే ఏర్పాటు చేయాలని మున్సిపల్ అధికారుల ను జగ్గారెడ్డి ఆదేశించారు. తాగు నీరు అనేది అత్యవసరం అని ఈ విషయం లో అధికారులు సత్వర నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. మిషన్ భగీరథ అధికారులు, మున్సిపల్ అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. సంగారెడ్డి మున్సిపాలిటీ లో తాను తెచ్చిన మంజీరా వాటర్ స్కీమ్ ను గత పదేళ్ల కాలంలో నాశనం చేశారని అందుకే ఈ సమస్యలు వస్తున్నాయని జగ్గారెడ్డి తెలిపారు.

ఈ సమీక్ష సమావేశం లో నియోజకవర్గ కన్వీనర్ చేర్యాల ఆంజనేయులు, టీ పిసిసి ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత్ కిషన్, సిడిసి చైర్మన్ రామ్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, నాయకులు కూన సంతోష్, కిరణ్ గౌడ్ ,సత్యనారాయణ, చిరు, నర్సింహ రెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి , సదాశివ పేట, సంగారెడ్డి మున్సిపల్ కమిషనర్ లు, మిషన్ భగీరథ అధికారులు పాల్గొన్నారు

## సెల్ఫ్ గోల్ చేసుకుంటున్న జగన్

విజయవాడ, ఏప్రిల్ 4, ప్రస్తుతం రాజకీయంగా ఆత్మరక్షణలో పడటమే కాకుండా వరుస తప్పిదాలతో సెల్ఫ్ గోల్స్ వేసుకుంటోంది. అమరావతి రాజధాని అంశం మొదలుకొని తాజా మత మార్పిడి వ్యవహారాల వరకు ప్రతి నిర్ణయం పార్టీ ఉనికిని ప్రశ్నార్థకం చేస్తోంది. క్షేత్రస్థాయిలో ఉన్న కార్యకర్తలు సైతం నాయకత్వ ధోరణి చూసి అయోమయానికి గురవుతున్నారు.రాజధాని అమరావతికి పార్లమెంట్ సాక్షిగా చట్టబద్ధత లభిస్తున్న తరుణంలో వైసీపీ అనుసరించిన తీరు ఆ పార్టీకి తీరని నష్టం చేకూర్చింది. ఒకవైపు వికేంద్రీకరణ అంటూనే, మరోవైపు రాజ్యాంగబద్ధంగా జరుగుతున్న ప్రక్రియను అడ్డుకోలేక సభ నుంచి వాకౌట్ చేయడం ద్వారా ఓటమిని అంగీకరించినట్లయింది. ఈ పరిణామం ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లోనూ పార్టీ పట్ల నమ్మకాన్ని తగ్గించింది. రాజధాని విషయంలో స్పష్టమైన వైఖరి లేకపోవడం వల్ల అటు ప్రజలు, ఇటు క్యాడర్ తీవ్ర అసంతృప్తితో ఉన్నారు.టిటిడి మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి తిరుపతిలో ఒక ముస్లిం జంటను హిందూ మతంలోకి మార్చిన ఉదంతం రాజకీయంగా పెను దుమారం రేపుతోంది. హిందూ ఓటు బ్యాంకును ఆకట్టుకోవాలనే తాపత్రయంతో చేసిన ఈ పని వికటించేలా కనిపిస్తోంది. నిజానికి రాష్ట్రంలో క్రైస్తవ మతంలోకి మారిన వారిని తిరిగి హిందూత్వంలోకి తీసుకురావాలనే డిమాండ్లు ఎక్కువగా ఉన్నాయి. కానీ వాటిని పట్టించుకోకుండా, ఎప్పుడూ వివాదాలకు దూరంగా ఉండే ముస్లింలను మత మార్పిడి అంశంలోకి లాగడం చర్చనీయాంశమైంది.వైసీపీ ఆవిర్భావం నుండి ముస్లింలు ఆ పార్టీకి బలమైన అండగా నిలుస్తూ వచ్చారు. అయితే ఇప్పుడు భూమన కరుణాకర్ రెడ్డి నేరుగా ఒక ముస్లిం కుటుంబాన్ని మతం మార్చి దానిని గొప్పగా ప్రచారం చేసుకోవడం ఆ వర్గంలో ఆగ్రహాన్ని కలిగిస్తోంది. మైనారిటీల మనోభావాలను దెబ్బతీసేలా ఉన్న ఈ చర్య వల్ల రాబోయే రోజుల్లో ఆ ఓటు బ్యాంకు పార్టీకి దూరం అయ్యే ప్రమాదం ఉంది. సొంత పార్టీ నేతలే ఈ వ్యవహారంపై లోలోపల మదనపడుతున్నారు.పార్టీ తీసుకుంటున్న అనాలోచిత నిర్ణయాల వల్ల క్షేత్రస్థాయిలో సమాధానం చెప్పుకోలేక వైసీపీ కార్యకర్తలు సతమతమవుతున్నారు. ఒక సమస్యను పరిష్కరించబోయి మరో కొత్త సమస్యను సృష్టించుకోవడం నాయకత్వ లోపంగా కనిపిస్తోంది. హిందూత్వ కార్డు వాడాలా లేక మైనారిటీలను కాపాడుకోవాలా అనే సందిగ్ధంలో పార్టీ కొట్టుమిట్టాడుతోంది. ఇలాంటి గందరగోళ పరిస్థితుల వల్ల పార్టీ కేడర్ మానసికంగా కుంగిపోతోంది. రాజకీయాల్లో ఏ నిర్ణయమైనా ఆచితూచి తీసుకోవాలి. కానీ వైసీపీ మాత్రం వరుసగా వివాదాస్పద అంశాలను నెత్తిన వేసుకుంటోంది.

## ప్రజలకు స్వచ్ఛమైన మంచినీటిని అందించేందుకు మినరల్ వాటర్ కంపెనీలు కృషి చేయాలి

### కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత వెంకటేష్




హైద్రాబాద్ ఏప్రిల్ 4: ప్రజలకు స్వచ్ఛమైన మంచినీటిని అందజేయాలి - లక్కీ డ్రాప్స్ మినరల్ వాటర్ విడుదల కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత వెంకటేష్ ప్రజలకు నాణ్యమైన, స్వచ్ఛమైన మంచి నీటిని అందజేసేందుకు మినరల్ వాటర్ కంపెనీలు తమ వంతు కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, రాజీవ్ సేవాసమితి రాష్ట్ర అధ్యక్షులు కె.వెంకటేష్ అన్నారు. లక్కీ డ్రాప్స్ మినరల్ వాటర్ సంస్థ కార్యాలయాన్ని వారసీ గూడ లో జరిగిన కార్యక్రమంలో వెంకటేష్ ముఖ్య అతిథిగా హాజరై శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా "లక్కీ డ్రాప్స్" మినరల్ వాటర్ ను సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఓదెల శివరాజ్ తో కలిసి వెంకటేష్ మార్కెట్లోకి విడుదల చేశారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే దిశగా తాగునీటిని అందించాలని అన్నారు.మంచి క్వాలిటీతో చూడడానికి అందంగా లక్కీ డ్రాప్స్ మినరల్ వాటర్ బాటిల్స్ అందరికీ నచ్చుతుందని అన్నారు.అందులోని మంచినీరు కూడా ఎలాంటి కెమికల్స్ వాడకుండా సాధారణ మంచినీరు త్రాగితే ఏ విధంగా ఉంటుందో అలానే ఈ మినరల్ వాటర్ ఉందని అన్నారు. అందరూ వేసవి కాలంతో పాటు సాధారణ రోజుల్లో సైతం లక్కీ డ్రాప్స్ మినరల్ వాటర్ ను వాడాలని అన్నారు. కార్యక్రమంలో మదర్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు అంకేనపల్లి మల్లికార్జున రావు,నాగులపల్లి ఆనంద్ కుమార్,రాఘవ,ప్రశాంత్,అక్షయ్ కుమార్, సుశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రలయానికి మంచి రోజులు

కర్నూలు, ఏప్రిల్ 4 కర్నూలు జిల్లా మంత్రాలయానికి బైపాస్ రోడ్డుకు సంబంధించి తొలి అడుగు పడింది. కొత్త బైపాస్ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేశారు. రూ.59 కోట్లతో మంత్రాలయానికి బైపాస్‌ను రెండు లైన్లుగా నిర్మిస్తున్నారు. ఈ బైపాస్ అందుబాటులోకి వస్తే మంత్రాలయానికి ట్రాఫిక్ కష్టాలు తీరినట్లే. నిత్యం మంత్రాలయానికి భక్తులు తరలివస్తుంటారు.. ఈ క్రమంలో ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురవుతున్నాయి. దీంతో ప్రభుత్వం బైపాస్ రోడ్డు కోసం నిధులు విడుదల చేసింది.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా హైవేలు, స్టేట్ హైవేలతో పాటుగా అవసరమైన చోట్ల రోడ్లను విస్తరిస్తున్నారు. అలాగే కొన్ని నగరాలకు, పట్టణాలకు బైపాస్ రోడ్లను నిర్మిస్తున్నారు. రాయలసీమలో కూడా రోడ్ల నిర్మాణంపై ప్రభుత్వం ఫోకస్ పెట్టింది. ఇటీవల మంత్రాలయం బైపాస్ రోడ్డు నిర్మాణానికి నిధులు విడుదలైన సంగతి తెలిసిందే. అయితే తాజాగా మంత్రాలయం బైపాస్ నిర్మాణానికి తొలి అడుగు పడింది. మంత్రాలయం బైపాస్‌కు శ్రీమఠం పీఠాధిపతి సుబుదేంద్ర తీర్థులు స్థానిక నేతలతో కలిసి భూమిపూజ నిర్వహించారు. రూ.59 కోట్లతో నిర్మించే ఈ రెండు లైన్ల బైపాస్ నిర్మాణం పూర్తయితే మంత్రాలయానికి ట్రాఫిక్ చిక్కులు తొలగిపోతాయంటున్నారు.కర్నూలు జిల్లా ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయంలో రాఘవేంద్ర స్వామి కొలువై ఉన్నారు. స్వామివారిని దర్శించుకోవడానికి నిత్యం దేశ, విదేశాల నుంచి భక్తులు తరలివస్తుంటారు.

ముఖ్యమంత్రులు, కేంద్రమంత్రులు, సినీ, రాజకీయ, వ్యాపారంగాల నుంచి ప్రముఖులు వస్తుంటారు. వీరితో పాటుగా నిత్యం భక్తులు మంత్రాలయం వస్తుండటంతో వాహనాల రద్దీ కూడా పెరిగింది. మంత్రాలయం వచ్చే భక్తులకు తోడు స్థానికుల వాహనాలతో తరచూ ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురవుతున్నాయి. 167వ నంబర్ జాతీయ రహదారి మంత్రాలయం మధ్య నుంచి వెళుతుండంతో ట్రాఫిక్ రద్దీ కనిపిస్తోంది.. భక్తులు కూడా ఇబ్బందిపడుతున్నారు. ఈ క్రమంలో ట్రాఫిక్ సమస్యను పరిష్కరించడంపై శ్రీమఠం పీఠాధిపతి సుబుదేంద్ర తీర్థులు, స్థానిక ప్రజాప్రతినిధులు ఫోకస్ పెట్టారు.శ్రీమఠం పీఠాధిపతి, ప్రజా ప్రతినిధులు మంత్రాలయానికి బైపాస్ రోడ్డు కావాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు.

బైపాస్ రోడ్డు నిర్మిస్తే ట్రాఫిక్ సమస్యల నుంచి రిలీఫ్ దక్కుతుందని వివరించారు. ఈ మేరకు కల్లుదేవకుంట- చెట్నేపల్లి మధ్య 4 కిలోమీటర్ల మేర బైపాస్ రోడ్డు నిర్మాణానికి గ్రీన్‌సిగ్నల్ వచ్చింది. బైపాస్ నిర్మించేందుకు మొత్తం రూ.59 కోట్లతో నిధులు కూడా విడుదల కాగా.. బైపాస్ కోసం భూమిని సేకరించి భూమిపూజ చేశారు. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పిస్తూ గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి దిశగా తీసుకెళ్లడమే లక్ష్యమన్నారు మంత్రాలయం నియోజకవర్గం టీడీపీ ఇంఛార్జ్ రాఘవేంద్ర రెడ్డి. మంత్రాలయం క్షేత్ర అభివృద్ధి, భక్తులకు సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు కేటాయించిందన్నారు.

## తెగేవరకు లాగుతున్న అరవ

కడప, ఏప్రిల్ 4,జనసేన అంటేనే ఒక భరోసా.. ఒక ప్రశ్న!. సమాజంలోని అబలలు, ఆర్తుల పక్షాన పోరాడతామని ప్రతిన బూనిన పార్టీ. అందుకే.. అనంతపురం నుంచి అనకాపల్లి వరకు జనసేనపై ప్రజలకు గట్టి నమ్మకం.. పవన్ వస్తున్నాడంటే.. తమ సమస్యలు పరిష్కారం అవుతాయని భావించే వారు లక్షల్లో ఉన్నారు. అలాంటి ఇమేజ్ సంపాయించుకున్న జనసేనాని, ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్.. కొందరు చేస్తున్న పనుల కారణంగా.. పరువు పోగొట్టుకునే పరిస్థితి వస్తోందని..ఆయన అభిమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఓ ఉద్యోగినిని లోబరుచుకుని.. ఐదు సార్లు అబార్షన్ చేయించారన్న ఆరోపణలు ఉన్నాయి. స్వయంగా బాధితురాలే.. మీడియాముందుకువ చ్చి విషయం చెప్పింది. దీనిపై జనసేన అధినేత విచారణ కమిటీ వేశారు. కానీ.. ఏం తేల్చారో.. ఇప్పటికీ తెలియదు. పోనీ.. అది అరవ శ్రీధర్ వ్యక్తిగత వ్యవహారమని పేర్కొన్నా.. మరి ఆయన ఎమ్మెల్యేగా కొనసాగుతున్న నేపథ్యంలో మరింత బాధ్యతగా ఉండాలనైనా సూచించాలి. చిలికి చిలికి గాలివానగా మారినట్టు.. తాజాగా బాధితురాలిని.. నడిరోడ్డుపై.. అరవ శ్రీధర్ సమక్షంలోనే.. ఆయన ప్రధాన అనుచరుడు తాతంశెట్టి నాగేంద్ర.. పోలీసుల నుంచి లాఠీని లాక్కు ని మరీ చితకబాదడం.. బాధితురాలి వ్యక్తిగత వ్యవహారం అనాలా.. లేక.. అరవ శ్రీధర్ వ్యక్తిగత వ్యవహారం అనాలా? అనేది ఇప్పుడు సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున ఎదురవుతున్న సమస్య. పూలు కొన్నుకు నేందుకు వచ్చిన బాధితురాలిని గమనించిన ఎమ్మెల్యే వర్గం.. ఆమెను ఉరికించి ఉరికించి చితక్కొట్టడం .. సంచలనంగా మారింది.అక్కడే ఉన్న పోలీసులు(తమ చేతిలో లాఠీని లాక్కున్నా చోద్యం చూశారు)కానీ.. కారులో కూర్చుకున్న ఎమ్మెల్యే అరవ శ్రీధర్‌కానీ.. ఈ దారుణాన్ని ఆపలేదు. ఇదేసమయంలో బాధితురాలి లాయర్‌ను కూడా చితక్కొట్టి .. ఊరి నుంచి పొమ్మన్నారు. అయితే.. వాస్తవానికి ఈ సమస్య అరవ శ్రీధర్ వ్యక్తిగత మని అనుకున్నా.. అంతిమంగా పార్టీపైనే మచ్చలు , మరకలు పడుతున్నాయి. ఇకనైనా ఈ ఎపిసోడ్‌కు ముగింపు పలకకపోతే.. అది జనసేననై వ్యతిరేక ప్రచారాన్ని తీసుకువస్తుంది.. పార్టీ పరువుకు కూడా భంగం కలిగిస్తుందనడంలో సందేహం లేదని అంటున్నారు పరిశీలకులు

## మళ్లీ 3వ వారంలో పార్లమెంట్ సెషన్స్...

న్యూఢిల్లీ, ఏప్రిల్ 4 (న్యూస్ పల్స్) కేంద్ర ప్రభుత్వం మహిళా రిజర్వేషన్ల అమలును వేగవంతం చేసేందుకు ఏప్రిల్ 16 నుంచి 18 వరకు మూడు రోజుల పాటు పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలను నిర్వహించాలని నిర్ణయించింది. 2023లో ఆమోదం పొందిన ఈ చట్టం.. కొత్త జనగణన, నియోజకవర్గాల పునర్విభజన తర్వాతే అమల్లోకి వస్తుందని గతంలో పేర్కొన్నారు. అయితే, తాజా సవరణల ద్వారా ఈ నిబంధనలను సడలించి, 2029 సార్వత్రిక ఎన్నికల నాటికే 33 శాతం మహిళా కోటాను అమలు చేయాలన్నది ప్రభుత్వ ప్రధాన వ్యూహం.ఈ ప్రత్యేక సెషన్‌లో ప్రవేశపెట్టబోయే ప్రతిపాదనల్లో అత్యంత కీలకమైనది లోక్‌సభ స్థానాల పెంపు . ప్రస్తుతం ఉన్న 543 స్థానాలను 816కు పెంచాలని ప్రభుత్వం యోచిస్తోంది. దీనివల్ల పెరిగిన స్థానాల్లో సుమారు 273 సీట్లను మొత్తం స్థానాల్లో మూడో వంతు మహిళలకు కేటాయించే అవకాశం ఉంటుంది. ఇలా చేయడం వల్ల ప్రస్తుతం ఉన్న పురుష ఎంపీల ప్రాతినిధ్యానికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా, అదనపు స్థానాల ద్వారా మహిళా రిజర్వేషన్లను అమలు చేయవచ్చని కేంద్రం భావిస్తోంది. ఇదే తరహా మార్పులను రాష్ట్ర అసెంబ్లీల్లో కూడా ప్రవేశపెట్టనున్నారు. అమలు ప్రక్రియలో ఉన్న ప్రధాన అడ్డంకిని తొలగించేందుకు ప్రభుత్వం ఒక వినూత్న మార్గాన్ని ఎంచుకుంది. కొత్త జనగణన కోసం వేచి చూడకుండా, 2011 జనాభా లెక్కల ఆధారంగానే నియోజకవర్గాల పునర్విభజన చేపట్టేందుకు వీలుగా డీలిమిటేషన్ చట్టాన్ని సవరించనున్నారు. దీనివల్ల జనాభా నియంత్రణ పాటించిన దక్షిణాది రాష్ట్రాల సీట్ల సంఖ్య తగ్గకుండా, అన్ని రాష్ట్రాల్లోనూ దాదాపు 50 శాతం మేర సీట్లు పెరిగేలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఇందుకోసం ఒక రాజ్యాంగ సవరణ బిల్లుతో పాటు సాధారణ బిల్లును కూడా సభలో ప్రవేశపెట్టనున్నారు. ప్రతిపక్షాల నుంచి వస్తున్న విమర్శలు, సందేహాలను నివృత్తి చేసేందుకు కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఇప్పటికే పలువురు విపక్ష నేతలతో సంప్రదింపులు జరుపుతున్నారు. కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమే ప్రభుత్వం ఈ హడావుడి చేస్తోందని కాంగ్రెస్ వంటి పార్టీలు విమర్శిస్తున్నప్పటికీ, మహిళా సాధికారత విషయంలో వెనక్కి తగ్గకూడదని కేంద్రం గట్టి పట్టుదలతో ఉంది. ఈ ప్రత్యేక సమావేశాలు విజయవంతమైతే, భారత పార్లమెంట్ చరిత్రలో మహిళల ప్రాతినిధ్యం అత్యున్నత స్థాయికి చేరుకోవడం ఖాయం.

## అక్సిజన్ అందక పసికందు మృతి




అనకాపల్లి జిల్లా అనకాపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో ఆక్సిజన్ అందక మూడు రోజుల పసికందు మృతి డాక్టర్ల నిర్లక్ష్యం వల్లే ఈ సంఘటన చోటు చేసుకుంది అంటూ తల్లిదండ్రులు ఆసుపత్రి ముందు స్థానికులు నిరసన తెలిపారు. కసింకోట మండలం గవరపేటకు చెందిన శ్రీనివాసరావు ఆమె భార్య తులసి ప్రసవం నిమిత్తం అనకాపల్లి ప్రభుత్వాసుపత్రిలో ఒకటో తేదీన అడ్మిట్ అయ్యి పెద్దాపరేషన్తో ఒక బిడ్డకు జన్మనిచ్చారు ఆ బిడ్డ పుట్టిన తర్వాత ఆరోగ్యం నిలకడగా ఉందని శుక్రవారం మధ్యాహ్నం బాబు ఫీడింగ్ సమయంలో రంగు మారడంతో డాక్టర్ను సంప్రదించగా వైద్యులు లేరని ఆరోపించారు దీంతో బాబు ఆక్సిజన్ అందక మరణించారని తల్లిదండ్రులు కన్నీరు మున్నీరవుతున్నారు

# ఎవరి ట్రాప్ లో ఎవరు...

విజయవాడ, ఏప్రిల్ 4, అమరావతి రాజధాని ఎపిసోడ్ లో అధికార టీడీపీ విపక్ష వైసీపీ ఇద్దరూ ఢీ కొడుతున్నారు. ఎవరి ఆలోచనలు వారివిగా ఉన్నాయి. అమరావతి అసాధ్యం అని వైసీపీ అంటూంటే భవిష్యత్తు రాజధాని అని టీడీపీ అంటోంది. ఈ నేపథ్యంలో జగన్ మావిగాన్ పేరుతో ప్లాన్ బీని ప్రకటించారు. ఇక కూటమి అయితే అమరావతి చట్టబద్ధత మీద సంబరాలు చేసుకుంటోంది. వైసీపీని అమరావతి ద్రోహిగా టీడీపీ విమర్శిస్తూంటే వైసీపీ ఏపీకి అమరావతి రాజధాని ఒక అంతులేని కథ యాభై ఏళ్ళు అయినా పూర్తి కాదంటోంది. ఇలా అమరావతి మీద హీటెడ్ డిస్కషన్ తో ఎవరి ట్రాప్ లో ఎవరు పడుతున్నారు అన్నదే ఇపుడు చర్చగా ఉంది. గడచిన మూడు రోజులుగా వైసీపీ మీద ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర స్థాయిలో విమర్శిస్తున్నారు దాని కంటే ముందు మార్చి 28న అమరావతికి చట్టబద్ధత కోసం ప్రత్యేక శాసనసభ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో కూడా వైసీపీ తీరు మీదనే కూటమి ఎమ్మెల్యేలు మంత్రులు విరుచుకుపడ్డారు. ఈ సమావేశానికి వైసీపీ గైర్ హాజరు అయింది. నిజానికి వైసీపీ వస్తుందని ఒక దశలో అంతా అనుకున్నారు. కానీ అది జరగలేదు. అలా వైసీపీ వ్యూహాత్మకంగా సాగించిన అమరావతి రాజధాని ఎపిసోడ్ లో తనదైన ఎత్తుగడలు పార్లమెంట్ సాక్షిగా పదును తేరాయి. దాంతో టీడీపీకి ఇది ఇబ్బందికరంగా మారిందా అన్న చర్చ వస్తోంది. ఏపీలో రెండు పార్టీలు దశాబ్దాల రాజకీయ వైరం అన్నది అయిదు కోట్ల మంది ప్రజలకు తెలిసిందే. కానీ దేశమంతా చూసే పార్లమెంట్ లో వైసీపీ వ్యవహరించిన తీరు అయితే టీడీపీని ఇబ్బంది పెట్టిందనే అంటున్నారు. మొత్తం యాభై పార్టీలు కలసి అమరావతి రాజధానికి మద్దతుగా నిలిస్తే వైసీపీ మాత్రం వ్యతిరేకించి వాకౌట్ చేసింది. పైగా ఏపీకి చెందిన ఒక పార్టీ అమరావతి రాజధాని విషయంలో తాము ససేమిరా మద్దతు ఇవ్వమని అక్కడ రైతులకు అన్యాయం జరుగుతోంది అంటూ ఎలుగెత్తి చాటింది. అయితే బిల్లు పాస్ అయింది కానీ ఈ విషయం అయితే చర్చకు జాతీయ స్థాయిలోనూ వచ్చింది. ఇదే ఇపుడు టీడీపీని మరింతగా ఇరిటేట్ చేస్తోందా అన్నదే చర్చ. బాబు మీడియా సమావేశంలో మాట్లాడుతూ వైసీపీ మీద నిప్పులు చెరిగారు. ఒక్క వైసీపీ మినహా దేశంలోని అన్ని పార్టీలు ఏపీ రాజధాని అమరావతికి అండగా నిలిచాయని చంద్రబాబు చెప్పుకొచ్చారు. పార్లమెంటు ఉభయ సభల్లో అన్ని రాజకీయ పార్టీలూ, ఎంపీలు అమరావతి చట్టబద్ధత కల్పించే బిల్లుపై మద్దతు పలికితే ఒక్క వైసీపీ ఎంపీలు మాత్రమే వ్యతిరేకించి వాకౌట్ చేశారని ఆయన వ్యాఖ్యానించారు. కొందరికి రాష్ట్రం గురించి తెలియదని రాష్ట్రంతో అవసరం కూడా ఉండకపోవచ్చు కానీ అలాంటి పార్టీలు కూడా రాజధాని చట్ట బద్ధత కల్పించే బిల్లుకు సహకరించాయి, అనుకూలంగా ఓటేశాయని బాబు గుర్తు చేశారు. ఏపీలో ఓట్లు పొంది ఇక్కడి నుంచి ఎంపీలుగా ఎన్నికైన వ్యక్తులు రాష్ట్రానికే ద్రోహం చేసేలా వ్యవహరించారని బాబు మండిపడ్డారు. అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లును వ్యతిరేకించారని అన్నారు. దేశంలోని పార్టీలన్నీ ఓవైపు ఉంటే వైసీపీ మాత్రం మరో వైపు నిలిచిందని బాబు విమర్శించారు. వైసీపీ మాత్రమే రాష్ట్ర ప్రయోజనాలకు విరుద్ధంగా వ్యవహరించిందని ఆయన ఆరోపించారు. రాష్ట్రం నాశనమైనా పర్వాలేదనే రీతిలో వైసీపీ ఆలోచిస్తోందని బాబు ఫైర్ అయ్యారు. కుట్రలు..కుతంత్రాలు : అమరావతి రాజధాని విషయంలో వైసీపీ చాలా డ్రామాలు ఆడిందని బాబు విమర్శించారు. అమరావతి మీద వైసీపీ వారు అడుగడుగునా కుట్రలు, కుతంత్రాలు చేస్తూనే ఉన్నారని అన్నారు. తుగ్లక్ లు కొత్తగా పాలనలోకి వచ్చి రాజధానిని ప్రతీసారీ మారుస్తామంటే ఎలా అని బాబు ప్రశ్నించరు. దీనికి అర్థం ఉంటుందా అని నిలదీశారు. శాశ్వత రాజధాని అని పార్లమెంటు చట్టం చేస్తే దానిని కూడా మార్చేస్తామని మాట్లాడతారా అని జగన్ మీద గుస్సా అయ్యారు. ఇదేం రాజకీయమని అంటూనే ఇలాంటి నాయకులు ఉండటం రాష్ట్ర దౌర్భాగ్యం అని బాబు అసహనం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కూడా అవహేళన చేసి మాట్లాడతారా అని ఆయన ప్రశ్నించారు. ఏకంగా ప్రజలకు, ప్రజాధనానికి నష్టం జరిగేలా వ్యవహరిస్తారా అని బాబు గద్దించారు. ప్రజలకు సంక్షేమం, జీవన ప్రమాణాలను కల్పించటంపైనే ఎవరైనా మాట్లాడుకోవాలి కానీ ఇలాంటి వారి పట్ల మాట్లాడటం కూడా అనవసరమని బాబు చివరికి అభిప్రాయపడ్డారు. సవాల్ గా తీసుకోవాల్సిందే : అమరావతి రాజధాని విషయంలో వైసీపీ వ్యతిరేకించింది అన్నది టీడీపీ అభిప్రాయంగా ఉంది. అయితే వైసీపీ తన స్టాండ్ చెప్పేసింది, ఆ మీదట ప్రజలు ఆ పార్టీ విషయంలో నిర్ణయించుకుంటారు. వైసీపీ అమరావతి నిర్మాణం అసాధ్యం అని అంటోంది. దానిని సవాల్ గా తీసుకుని టీడీపీ నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం వేగంగా అడుగులు ముందుకు వేయాలి, వైసీపీని విమర్శిస్తూ కూర్చుంటే వారి వ్యూహంలోనే చిక్కుకున్నట్లు అవుతుందని అంటున్నారు. ఈ రోజున అయితే వైసీపీ మాటలను పక్కన పెట్టి మరీ అయిదు కోట్ల మంది ప్రజలు కూటమి వైపు చూస్తున్నారు. మరి కూటమి అమరావతికి ఒక రూపూ షేపూ తేవడం మీదనే అందరి భవిష్యత్తు ఆధారపడి ఉందన్నది మరవరాదు అంటున్నారు రాజకీయ విశ్లేషకులు.

# హర్మూజ్‌ను తెరవడానికి 35 దేశాలు ప్రయత్నాలు..

## భారత్‌కు ఆహ్వానంపై స్పందించిన కేంద్రం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 4, (న్యూస్ పల్స్) ఇరాన్‌తో తాము చేస్తున్న యుద్ధానికి మద్దతు ఇవ్వడం లేదని నాటో సహా మిత్ర దేశాలపై అమెరికా అధినేత డొనాల్డ్ ట్రంప్ కాలుగాలిన పిల్లిలా చిందులు వేస్తున్నారు. నాటో నుంచి అమెరికా వైదొలగుతుందని ఆయన బెదిరింపులకు దిగారు. బ్రిటన్ మాత్రం ఈ యుద్ధంతో తమకు ఎలాంటి సంబంధం లేదని ఖరాఖండిగా చెప్పింది. అవసరమైతే హర్మూజ్ తెరవడానికి దౌత్య మార్గాల్లో ప్రయత్నిస్తామని ప్రకటన చేసింది. దీంతో 35 దేశాలతో సమావేశం నిర్వహిస్తుండగా.. దీనికి భారత్‌ను ఆహ్వానించింది.పశ్చిమాసియాలో యుద్ధం కారణంగా దాదాపు మూసివేసిన హర్మూజ్ జల సంధిని తెరిపించడానికి యూకే నాయకత్వంలోని 35 దేశాలు ఏర్పాటుచేసిన సమావేశానికి భారత్‌కు ఆహ్వానం అందినట్టు కేంద్ర విదేశాంగ శాఖ వెల్లడించింది. ఆ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ మీడియాతో మాట్లాడుతూ.. గురువారం జరగబోయే సమావేశంలో భారత్ తరఫున విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్త్రీ వర్చువల్‌గా హాజరవుతారని ఆయన తెలిపారు. ' హర్మూజ్ జల సంధి అంశంపై చర్చించేందుకు ఏర్పాటుచేసిన సమావేశానికి భారత్ సహా పలు దేశాలను యూకే ఆహ్వానించింది.. భారత తరఫున విదేశాంగ కార్యదర్శి హాజరవుతారు' అని జైస్వాల్ తెలిపారు.చమురు, ఎల్పీజీ, ఎల్ఎన్జీ సహా ఇంధనం మోసుకొచ్చే నౌకల సురక్షిత ప్రయాణం కోసం ఇరాన్, ఇతర దేశాలతో మేము సంప్రదింపులు జరుపుతున్నాం.. గత కొన్ని రోజులుగా జరిపిన చర్చల ఫలితంగా భారత్‌కు చెందిన ఆరు ట్యాంకర్లు హర్మూజ్‌ను సురక్షితంగా దాటాయి.. నిరంతరం సంబంధిత పార్టీలతో సంప్రదింపులు కొనసాగిస్తున్నాం" అని విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి వెల్లడించారు. ప్రపంచ ఇంధన సరఫరాకు హర్మూజ్ అత్యంత కీలకమైంది. దీని ద్వారానే ప్రపంచ ఐదో వంతు ఇంధనం సరఫరా అవుతుండగా.. భారత్ దిగుమతి చేసుకునే చమురులో 40 శాతం, ఎల్ఎన్జీలో 50 శాతం, ఎల్పీజీలో 80 శాతం హర్మూజ్ నుంచే వస్తుంది.ఈ జలసంధిని తిరిగి తెరవడం తన కీలక ప్రాధాన్యతలలో ఒకటని చెబుతూ వచ్చిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బుధవారం మాట మార్చారు. యూకేతో సహా అమెరికా మిత్రదేశాలను వారి చమురును వారే సమకూర్చుకోవాలని కోరారు. ఇకపై అమెరికా వారికి సహాయం చేయదని ఆయన నొక్కి చెప్పారు. అమెరికాకు అండగా నిలవని దేశాలకు.. తాము కూడా సహాయం చేయబోమని పేర్కొన్నారు. యూకే వంటి దేశాలకు రెండే మార్గాలున్నాయని ఒకటి ఇంధనం పుష్కలంగా ఉన్న తమ నుంచి ఆయిల్ కొనాలని.. రెండు ధైర్యం ఉంటే హర్మూజ్ దగ్గరకు వెళ్లి తెచ్చుకోవాలని బెదిరింపులకు దిగారు.

# కాంగ్రెస్ కు దూరమౌతున్న సీనియర్లు

హైదరాబాద్, ఏప్రిల్ 4,సీనియర్లు, సీనియర్ లీడర్ల వారసులు. వాళ్లంతా కాంగ్రెస్ పార్టీకి లాయలిస్ట్‌లు. కానీ ఒక్కక్కొరుగా హస్తం పార్టీకి గుడ్ బై చెప్తున్నారు. పార్టీని నమ్ముకుని ఉంటే నట్టేట ముంచుతున్నారని మండిపడుతూ..ఎన్నో ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీతో ఉన్న అనుబంధాన్ని తెంచుకుంటున్నారు. లేటెస్ట్‌గా దివంగత నేత డీఎస్ తనయుడు సంజయ్ కూడా కాంగ్రెస్ గూటి నుంచి బయటికి వచ్చేందుకు రెడీ అయ్యారు. ఈ మధ్యే సీనియర్ మోస్ట్ కాంగ్రెస్ లీడర్ జీవన్‌రెడ్డి కూడా హస్తం పార్టీకి గుడ్‌బై చెప్పారు. ఎక్కడైనా ప్రతిపక్షాల నుంచి అధికార పార్టీలోకి జంపింగ్స్ ఉంటాయ్. లేటెస్ట్‌గా తెలంగాణలో డిఫరెంట్ సీన్ కనిపిస్తోంది. కాంగ్రెస్ అంటే ఆ నేతలు..ఆ నేతల పేరు ఎత్తితే కాంగ్రెస్ గుర్తుకు వచ్చే లీడర్లు..హస్తం పార్టీకి హ్యాండ్ ఇస్తున్నారు. ఇప్పటికే జగిత్యాలకు చెందిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి పార్టీని వీడారు. నాలుగు దశాబ్దాలకు పైగా కాంగ్రెస్‌తో అనుబంధం ఉన్న ఆయన పార్టీ కష్టకాలంలో అండగా నిలిచారు. అలాంటి నేత కాంగ్రెస్‌ను వీడటం చర్చనీయాంశంగా మారింది.తనకు అన్యాయం జరిగిందని, గుర్తింపు ఇవ్వలేదన్న ఆవేదనతో..సొంత పార్టీ అధిష్టానం, రాష్ట్ర పెద్దల తీరుపై అసహనం వ్యక్తం చేస్తూ హస్తం పార్టీకి గుడ్‌బై చెప్పారు జీవన్‌రెడ్డి. ఇప్పుడు మరో కుటుంబం కూడా కాంగ్రెస్‌తో బంధం తెచ్చుకుంది. దివంగత నేత డి. శ్రీనివాస్ తనయుడు ధర్మపురి సంజయ్ కాంగ్రెస్‌కు రాజీనామా చేయడానికి రెడీ అయ్యారట. గత ఎన్నికల్లో నిజామాబాద్ అర్బన్ టికెట్ ఆశిస్తే ఇవ్వలేదని..కార్పొరేషన్ పదవి ఇస్తామని మొండి చెయ్యి చూపారని అసహనం వ్యక్తం చేస్తున్నారు. పార్టీకి లాయల్‌గా ఉన్నా పదవి ఇవ్వలేదని అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు సంజయ్.కాంగ్రెస్ పార్టీకి ఉమ్మడి రాష్ట్రంలో రథసారథిగా పని చేసిన డి.శ్రీనివాస్‌కు..రాష్ట్ర రాజకీయాల్లో ప్రత్యేక స్థానం ఉంది. డీఎస్ పీసీసీ చీఫ్‌గా ఉన్నప్పుడు ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ రెండుసార్లు అధికారంలోకి వచ్చింది. అలాంటి డీఎస్ తెలంగాణ ఏర్పడిన తర్వాత అనివార్య కారణాలతో కాంగ్రెస్‌ను వీడారు. బీఆర్ఎస్‌లోకి రాజ్యసభ సభ్యుడు అయ్యారు. ఆ తర్వాత కొంతకాలానికి మళ్లీ కాంగ్రెస్ గూటికి చేరారు. కాంగ్రెస్ పార్టీపై మమకారంతో తిరిగి వస్తున్నానని..తాను చనిపోతే తనపై కాంగ్రెస్ జెండా కప్పాలంటూ చెప్పిన నాయకుడు డీఎస్.ఆయన కాంగ్రెస్‌లోకి వచ్చినా తన ఇద్దరు కుమారుల్లో నిజామాబాద్ ఎంపీ అరవింద్ బీజేపీలో ఉన్నారు. డీఎస్ మరో తనయుడు కాంగ్రెస్‌లో ఉన్నారు. డీఎస్ మరణానంతరం కూడా..ఆయన పెద్ద కొడుకు సంజయ్ కాంగ్రెస్‌తోనే ఉంటూ వచ్చారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు అవుతున్నా..సంజయ్ విషయంలో పార్టీ పెద్దలు పెద్దగా పట్టించుకోవడం లేదట. పైగా ప్రస్తుతం పీసీసీ చీఫ్‌గా ఉన్న మహేష్ గౌడ్‌కు డీఎస్ కుటుంబానికి కాస్త గ్యాప్ ఉందనే ప్రచారం ఉంది. పీసీసీ చీఫ్‌గా మహేష్ గౌడ్ ఉన్నంత కాలం పార్టీలో కానీ, ప్రభుత్వంలో కానీ తనకు ఎలాంటి ప్రాధాన్యత దక్కదనే ఆలోచనకు వచ్చిన సంజయ్..కాంగ్రెస్ వీడుతున్నారట.కాంగ్రెస్‌తో బలమైన బంధం ఉన్న జీవన్ రెడ్డి దారిలోనే డీఎస్ కొడుకు సంజయ్ నడవాలనే ఆలోచనలో ఉన్నారట. జీవన్ రెడ్డికి, డీఎస్‌కు మధ్య మంచి స్నేహం ఉండేది. అందుకే జీవన్ రెడ్డి దారిలో సంజయ్ వెళ్లాలనే ఆలోచన చేస్తున్నారట. సంజయ్ కూడా బీఆర్ఎస్‌లో చేరే ఛాన్స్ ఉందనే చర్చ జోరుగా నడుస్తోంది. పైగా ఇద్దరు నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో అంతో ఇంతో పట్టున్న నేతలు కావడంతో..కాంగ్రెస్‌కు అంతో ఇంతో డ్యామేజ్ తప్పదన్న చర్చ జరుగుతోంది.మరో దివంగత నేత పీజేఆర్ మరణానంతరం తనయుడు కూడా గతంలోనే కాంగ్రెస్ పార్టీని వీడి ప్రస్తుతం బీఆర్ఎస్‌లో కొనసాగుతున్నారు. తన తండ్రి పార్టీకి చేసిన సేవలను గుర్తించైనా తగిన గుర్తింపు ఇవ్వలేదన్న అసహనంతో విష్ణువర్ధన్‌రెడ్డి హస్తం పార్టీని వీడారు. ఇలా కాంగ్రెస్‌తో అవినాభావ సంబంధం ఉన్న కీలక నేతలు..లీడర్ల వారసులు పార్టీని వీడుతుండటం తెలంగాణ పాలిటిక్స్‌లో చర్చనీయాంశంగా మారింది.



నాంపల్లి ప్రజాబలం ప్రతినిధి: జాంబాగ్ డివిజన్ కంటెస్టడ్ కార్పోరేటర్ సీ.కె.మూర్తి జన్మదిన సందర్భంగా శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ఖైరతాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ఎస్.ధన్‌రాజ్ ,కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు బస్తీ వాసులు మిత్రులు తదితరులు

# బెర్త్ కోసం వ్యూహాలు

హైదరాబాద్, ఏప్రిల్ 4, తెలంగాణ రాజకీయాల్లో ఇప్పుడు అందరి దృష్టి మంత్రివర్గ విస్తరణపైనే ఉంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని సర్కారులో మార్పులు జరుగుతాయనే అంశంపై ఊహాగానాలు ఊపందుకున్నాయి. ప్రస్తుత పరిస్థితులు, పార్టీ వ్యూహాలను విశ్లేషిస్తే, ఈ విస్తరణ అంశం ఎందుకు ఆసక్తికరంగా మారిందో అర్థం చేసుకోవచ్చు.తెలంగాణ మంత్రివర్గంలో ప్రస్తుతం రెండు బెర్తులు ఖాళీగా ఉన్నాయి. వాస్తవానికి, ఏప్రిల్ మొదటి వారంలోనే ఈ ఖాళీలను భర్తీ చేస్తారని, మంత్రివర్గ విస్తరణ ఉంటుందని అందరూ భావించారు. అసెంబ్లీ సమావేశాలు ముగియగానే ఈ ప్రక్రియ వేగవంతం అవుతుందని రాజకీయ వర్గాల్లో చర్చ జరిగింది. అయితే, తాజా పరిణామాల దృష్ట్యా ఈ విస్తరణ ప్రస్తుతానికి వాయిదా పడినట్లు తెలుస్తోంది.మంత్రివర్గ విస్తరణ వాయిదా పడటానికి ప్రధాన కారణం ఐదు రాష్ట్రాల ఎన్నికలేనని సమాచారం. ప్రస్తుతం కాంగ్రెస్ అధిష్టానం కేరళ, తమిళనాడు, పశ్చిమ బెంగాల్, అస్సాం, పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికలపై పూర్తి స్థాయిలో దృష్టి సారించింది. ముఖ్యంగా కేరళలో అధికారంలోకి వస్తామనే ధీమాతో ఉన్న కాంగ్రెస్ అగ్రనాయకత్వం, అక్కడ ప్రచారంలో నిమగ్నమైంది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు పలువురు మంత్రులు కూడా కేరళలో ఎన్నికల ప్రచారానికి వెళ్లారు. ఈ కీలక సమయంలో మంత్రివర్గ విస్తరణ వంటి కీలక నిర్ణయాలు తీసుకోవడం వల్ల పార్టీ దృష్టి మళ్లుతుందని అధిష్టానం భావిస్తున్నట్లు కనిపిస్తోంది.కేవలం రెండు ఖాళీలను భర్తీ చేయడమే కాకుండా, మంత్రివర్గంలో పూర్తి స్థాయి ప్రక్షాళన చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యోచిస్తున్నట్లు సమాచారం. ప్రస్తుతం ఉన్న మంత్రుల పనితీరును బేరీజు వేసి, అవసరమైతే ఒకరిద్దరిని తప్పించి కొత్త వారికి అవకాశం ఇవ్వాలనే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఈ విషయంలో అధిష్టానం నుంచి గ్రీన్ సిగ్నల్ రావాల్సి ఉంది. అయితే, ఈ మార్పుల వల్ల పార్టీలో అంతర్గత విభేదాలు లేదా అసంతృప్తి తలెత్తకుండా జాగ్రత్త పడాలని అధిష్టానం సూచించినట్లు సమాచారం.విస్తరణ వార్తలతో ఆశావహులు తమ ప్రయత్నాలను ముమ్మరం చేశారు. పదవి దక్కుతుందని ఆశపడ్డ నాయకులు విస్తరణ వాయిదా పడటంతో కొంత నిరాశకు గురైనప్పటికీ, తమ ప్రయత్నాలను మాత్రం కొనసాగిస్తూనే ఉన్నారు. కొందరిలో రిలాక్స్ కనిపిస్తుంటే, మరికొందరిలో టెన్షన్ పెరుగుతోంది. ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాతే తెలంగాణలో కేబినెట్ విస్తరణపై ఒక స్పష్టత వచ్చే అవకాశం ఉంది.మొత్తానికి, తెలంగాణ మంత్రివర్గ విస్తరణ కేవలం రాష్ట్ర రాజకీయాలకే పరిమితం కాకుండా, జాతీయ స్థాయిలో కాంగ్రెస్ అనుసరిస్తున్న ఎన్నికల వ్యూహాలతో ముడిపడి ఉంది. ఐదు రాష్ట్రాల ఎన్నికల సందడి ముగిసిన తర్వాతే రేవంత్ రెడ్డి తన టీమ్ లో ఎవరికి చోటు కల్పిస్తారు, ఎవరిని మారుస్తారనేది స్పష్టమవుతుంది. అప్పటి వరకు ఆశావహులు వేచి చూడక తప్పని పరిస్థితి నెలకొంది.

# కాళేశ్వరం చుట్టూ రాజకీయం

హైదరాబాద్, ఏప్రిల్ 4, తెలంగాణ రాజకీయ ముఖచిత్రం ఇప్పుడు మళ్లీ 'కాళేశ్వరం' చుట్టూ తిరుగుతోంది. నిన్నటి వరకు కేవలం రాష్ట్రానికి పరిమితమైన ఈ వివాదం, ఇప్పుడు పార్లమెంట్ వేదికగా జాతీయ స్థాయి చర్చగా మారింది. ముఖ్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మొదటి నుంచి చేస్తున్న "కూలేశ్వరం" విమర్శలకు, కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ రాజ్యసభలో ఇచ్చిన సమాధానం ఒక ఆయుధంలా మారింది. దీంతో అటు కాంగ్రెస్, ఇటు బీజేపీ పకడ్బందీగా వేస్తున్న వ్యూహాల మధ్య బీఆర్ఎస్ ఆత్మరక్షణలో పడిపోయింది.రాజ్యసభలో అమరావతిపై చర్చ జరుగుతున్న సమయంలో బీఆర్ఎస్ ఎంపీలు అడ్డుతగలడం వికటించింది. కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ దీనిపై ఘాటుగా స్పందించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో దాదాపు లక్ష కోట్ల రూపాయల ప్రజాధనం వృథా అయిందని కుండబద్దలు కొట్టారు. ప్లానింగ్, డిజైన్ లోపాల వల్లే మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోయిందని కేంద్రం అధికారికంగా ప్రకటించడం బీఆర్ఎస్‌కు చావుదెబ్బ వంటిది. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏవైతే ఆరోపణలు చేస్తోందో, వాటన్నింటినీ కేంద్రం ధ్రువీకరించినట్లయింది.సాధారణంగా తెలంగాణలో కాంగ్రెస్, బీజేపీ ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటాయి. కానీ, కాళేశ్వరం విషయంలో మాత్రం ఈ రెండు పార్టీల వాదన ఒకేలా ఉంది. కాళేశ్వరం ఒక అవినీతి తిమింగలమని, దీనివల్ల తెలంగాణకు ప్రయోజనం కంటే నష్టమే ఎక్కువని రేవంత్ రెడ్డి వాదిస్తున్నారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సైతం కాళేశ్వరాన్ని గత ప్రభుత్వం ఒక ఏటీఎం లాగా వాడుకుందని, కేవలం కమీషన్ల కోసమే రీ-డిజైనింగ్ పేరుతో వేల కోట్లు అదనంగా ఖర్చు చేశారని విమర్శించారు. ఢిల్లీ వేదికగా బీఆర్ఎస్ ఇమేజ్‌ను దెబ్బతీయడంలో బీజేపీ సక్సెస్ కాగా, దానిని రాష్ట్రంలో పొలిటికల్ మైలేజీగా మార్చుకోవడంలో రేవంత్ రెడ్డి దూకుడు ప్రదర్శిస్తున్నారు.నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఇచ్చిన నివేదికలు ఇప్పటికే బీఆర్ఎస్ నాయకత్వాన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లు కుంగిపోవడం, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లో లీకేజీలు బయటపడటం సాంకేతిక వైఫల్యాలు మాత్రమే కాదు, అవి రాజకీయ వైఫల్యాలుగా ముద్రపడ్డాయి. పార్లమెంట్‌లో అమరావతి అంశంపై మాట్లాడబోయి, కాళేశ్వరం అంశాన్ని తెరపైకి తెచ్చి బీఆర్ఎస్ ఎంపీలు సెల్ఫ్ గోల్ చేసుకున్నారని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.ప్రస్తుతం కాళేశ్వరంపై అటు రాష్ట్రంలో విజిలెన్స్ విచారణ, ఇటు కేంద్ర సంస్థల నివేదికలు కొనసాగుతున్నాయి. "లక్ష కోట్లు నీళ్లపాలు" అనే మాట బీఆర్ఎస్ కు ఇబ్బందికరంగా మారింది. దీనిని కప్పిపుచ్చుకోవడానికి బీఆర్ఎస్ చేస్తున్న ప్రయత్నాలు వర్కవుట్ కావట్లేదు. ప్రాజెక్టు వైఫల్యంపై సమాధానం చెప్పలేక, అటు కాంగ్రెస్ ఇటు బీజేపీలను ఎదుర్కోలేక గులాబీ దళం ప్రస్తేతుతం రక్షణలో పడిపోయింది.

# టీఆర్ఎస్ పేరు వాడేసుకుంటారా

హైదరాబాద్, ఏప్రిల్ 4, టీఆర్ఎస్ (తెలంగాణ రాష్ట్రసమితి).. ఒకప్పుడు గ్రామ గ్రామాన నినదించిన పేరు.. వినిపించిన పేరు. తెలంగాణ ఉద్యమ సమయం నుంచి తెలంగాణ ఆవిర్భావం వరకు.. కూడా టీఆర్ ఎస్ తెలంగాణ పల్లె నుంచి పట్నం వరకు ప్రజల నరాల్లో జీర్ణించుకుపోయింది. పూర్తిస్థాయి పేరు పలకడం రాని వారు కూడా 'టీఆర్ఎస్' జపం చేసిన రోజులు ఇంకా గుర్తుండే ఉన్నాయి. టీఆర్ ఎస్ అధినేత కేసీఆర్.. అధికారంలోకి వచ్చిన ఏడు సంవత్సరాల వరకు టీఆర్ ఎస్ పార్టీనే ఉంది. ఆ తర్వాత.. దానిని బీఆర్ ఎస్‌గా మార్పు చేశారు. .. ఇప్పుడు ఈ 'టీఆర్ ఎస్' పేరును వినియోగించుకునే దిశగా కేసీఆర్ తనయ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత అడుగులు వేస్తున్నారా? అంటే.. ఔననే సమాధానమే వినిపిస్తోంది. ప్రస్తుతం టీఆర్ ఎస్ ఖాళీగా ఉందని.. దానిని ఎవరూ వినియోగించుకోవడం లేదని.. దీనిని ఎవరైనా వినియోగించుకునే సౌకర్యం ఉందని కవిత వ్యాఖ్యానించారు. దీనిని బట్టి.. ఆమెస్థాపించ బోయే కొత్త పార్టీకి ఈ పేరు పెట్టినా ఆశ్చర్యంలేదన్న వాదన వినిపిస్తోంది వాస్తవానికి కొన్ని రోజుల కిందట.. కవిత.. తన పార్టీ పేరును తెలంగాణ 'జాగృతి'గానే పేర్కొన్నారు. ఈ పేరునే కేంద్ర ఎన్నికల సంఘంలో నమోదు చేసేందుకు ఇచ్చినట్టు ప్రచారం కూడాఉంది. కానీ, ఇంత లోనే ఆమె తనదైన శైలిలో వ్యూహం మార్చినట్టు తెలుస్తోంది. తెలంగాణ జాగృతి కంటే.. 'టీఆర్ఎస్' పేరు ఇప్పటికే ప్రజలకు చేరువైన నేపథ్యంలో ప్రజల నాలుకలపై ఒకప్పుడు పెద్ద ఎత్తున కదలాడిన పేరు కూడా కావడంతో ఆ పేరునే ఆమె ఓన్ చేసుకునే అవకాశం కనిపిస్తోంది. ఈ విషయాన్ని నర్మగర్భంగా చెప్పుకొచ్చిన కవిత.. "పాత పేరు, కొత్త అజెండాతో ప్రజల ముందుకు వస్తా" అని వ్యాఖ్యానించారు. టీఆర్ఎస్ పేరు ఫ్రీ అయిందని అన్నారు. ఈ పేరును ఇప్పుడు ఎవరైనా వాడుకోవచ్చని వ్యాఖ్యానించారు. అయితే.. తాను తీసుకుంటున్నట్టుగా ఆమె స్పష్టం చేయలేదు. ఇదిలావుంటే.. ఆచార్య జయశంకర్ సిద్ధాంతాల ప్రకారమే తమ పార్టీ నడుస్తుందని కవిత వెల్లడించారు. తాము ఏ బీహార్‌కు చెందిన వ్యక్తుల సలహాలను తీసుకునేది లేదన్నారు. సో.. దీనిని బట్టి కవిత పార్టీ 'టీఆర్ ఎస్' అయ్యే అవకాశం ఉందన్న చర్చకు తెరలేచింది.

# రాములమ్మ శాపనార్థాలు



హైదరాబాద్, ఏప్రిల్ 4, కాంగ్రెస్ పార్టీ నాయకురాలు.. ఎమ్మెల్సీ విజయశాంతి.. ఉరఫ్ రాములమ్మ.. ఇటీవల మండలి సమావేశా ల్లో చివరి రోజు పెద్ద ఎత్తున మాట్లాడిన విషయం తెలిసిందే. తెలంగాణ ఉద్యమంలో పాలు పంచుకున్న వారికి న్యాయం చేయాలని.. లేక పోతే.. కాంగ్రెస్ ప్రభుత్వం చరిత్ర హీనంగా మిగిలిపోతుందని ఆమె సంచ లన వ్యాఖ్యలు చేశారు. అంతేకాదు.. 25 వేల రూపాయల పింఛను, ఉద్యోగాలు, భూములు ఇవ్వాలని కూడా సూచించారు. దీనిపై వేసిన కమిటీ కాలయాపన కమిటీగా ఉందన్నారు. ఉద్యమ కారుల తరఫున విజయశాంతి మండలిలో పలు వ్యాఖ్యలు చేశారు. గత ప్రభుత్వంపై( బీ ఆర్ ఎస్)పైనా విమర్శలు చేసినా.. అవి సునిశితంగా సున్నితంగా ఉన్నాయన్న వాదన వినిపించింది. ఇక, ఈ వ్యవహారంపై కాంగ్రెస్ పార్టీలో గుసగుస మొదలైంది. ఆమె లేవనెత్తిన అంశాలపై ఎవరూ విభేదిం చకపోయినా.. ఆమె తీరును మాత్రం కొందరు తప్పుబడుతున్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టేలా.. బీఆర్ ఎస్ వంటి ప్రత్యర్థి పార్టీలకు ఊతమిచ్చేలా ఆమె వ్యాఖ్యానించారని ఓ మంత్రి ఆఫ్ దిరికార్డుగా అన్నారు. ఇదే మాట మరికొందరు కూడా చెబుతున్నారు. గతంలో బీఆర్ ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు.. విజయశాం తి ప్రకటనలకే పరిమితం అయ్యారని అప్పట్లో ఎందుకు ప్రశ్నించలేదని వ్యాఖ్యానించడం గమనార్హం. అంతేకాదు.. ఇప్పుడు సొంత పార్టీ ప్రభుత్వం ఎన్నో అమలు చేస్తోందని.. కానీ, విజయశాంతికి అవేవీ కనిపించడం లేదా? అని ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమకారులకు ప్రభుత్వం పింఛన్లు ఇస్తున్న విషయాన్ని ప్రస్తావించారు. కానీ.. విజయశాంతి ప్రత్యేక ఎజెండా పెట్టుకుని మాట్లాడారని.. ఒక వర్గాన్ని రెచ్చగొట్టే ధోరణి కనిపించిందని మెజారిటీ నాయకులు వ్యాఖ్యానించారు. . కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నప్పటికీ.. రాములమ్మ ప్రత్యేక శైలిని అవలంభిస్తున్న విషయం తెలిసిందే. రాష్ట్రస్థాయి నాయకుల కంటే కూడా ఆమె జాతీయ స్థాయి నాయకులతోనే ఎక్కువగా టచ్‌లో ఉంటున్నారు. అంతేకాదు.. రాష్ట్ర ప్రభుత్వ పనిలోనూ ఆమె భాగస్వామ్యం తక్కువగానే ఉంది. కొన్ని కొన్నిసందర్భాల్లో అసలు లేనే లేదన్న వాదన కూడా ఉంది. ఈ నేపథ్యంలోనే గత రెండు రోజులుగా విజయశాంతి వ్యవహారంపై పార్టీలో చర్చసాగుతోంది.

రేసులో మహేశ్ గౌడ్, విజయశాంతి, రాజగోపాల్..

రెండు బెర్తులనే ఫిలప్ చేస్తే..ఆశావహులను ఎలా సంతృప్తి పరుస్తారనేది ఆసక్తికరంగా మారింది. ఎమ్మెల్యేలు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, మల్ రెడ్డి రంగారెడ్డి అమాత్య యోగం కోసం గట్టి పట్టుబడుతున్నారు. ఇక బీసీ వర్గం నుంచి కూడా పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ పేరు ప్రధానంగా చర్చకు వస్తున్నా..విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, బీర్ల అయిలయ్య వంటి వారు పోటీ పడుతున్నారు. విజయశాంతి పేరు కూడా రేసులో ప్రధానంగా వినిపిస్తోంది. అయితే రెండు బెర్తుల కోసం అరడజను మంది ఆశావహులు సీరియస్‌గా ట్రై చేస్తుండటంతో ఎవరికి అవకాశం కల్పిస్తారనే ఉత్కంఠ కంటిన్యూ అవుతోంది.ఖాళీగా ఉన్న రెండు మంత్రి పదవులపై అటు రాములమ్మకు..ఇటు రాజన్న బోలెడు ఆశలు పెట్టుకున్నారు. కాంగ్రెస్ పార్టీలో ఈ ఇద్దరిది స్పెషల్ కాంబినేషన్. మనుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి, ఎమ్మెల్సీ విజయశాంతి. ఈ ఇద్దరి కల, ఆశ ఒకటే. అదే క్యాబినెట్ మినిస్టర్. అయితే అమాత్య యోగం కోసం వెయిటింగ్‌లో ఉన్న వీళ్లిద్దరు..తమకు మంత్రివర్గంలో చోటు దక్కకపోవడంతో అసంతృప్తిగా ఉన్నారు. ఈ క్రమంలోనే సమయం సందర్భం దొరికినప్పుడల్లా సొంత ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టేలా కామెంట్స్ చేస్తున్నారు.ఈ మధ్య అటు మండలిలో రాములమ్మ, ఇటు అసెంబ్లీ రాజగోపాల్‌రెడ్డి చేసిన కామెంట్స్ అధికార కాంగ్రెస్‌ను ఇరకాటంలో పడేశాయన్న చర్చ నడుస్తోంది. వారి అసంతృప్తి చల్లార్చేందుకు హస్తం పార్టీ పెద్దలు పావులు కదుపుతున్నట్లు తెలుస్తోంది. రాజగోపాల్‌రెడ్డికి అధిష్టానమే హామీ ఇచ్చి ఉండటంతో ఆయనకు బెర్త్ పక్కా అంటున్నారు. ఇక లేడీ ఫైర్ బ్రాండ్‌గా..బీఆర్ఎస్‌పై బాణాలు ఎక్కు పెట్టాలంటే రాములమ్మకు మంత్రివర్గంలోకి తీసుకుంటే బాగుంటుందన్న చర్చ జరుగుతోందట.ఇప్పటికే రెండున్నరేళ్ల పాలన పూర్తి కావొస్తోంది. ఎన్నికలకు ఇంకో రెండున్నరేళ్లే ఉన్నట్లు. ఈ అంశాన్ని దృష్టిలో క్యాబినెట్‌లో ఖాళీగా ఉన్న రెండు బెర్తుల భర్తీపై ఫోకస్ పెట్టింది. అయితే విప్‌లుగా పని చేస్తున్న వారు ప్రమోషన్ కోసం ఎదురుచూస్తున్నారు. గతంలో ఇద్దరికి ప్రమోషన్ దక్కగా..మరో ఇద్దరు కూడా అమాత్య యోగం కోసం వెయిటింగ్ లిస్ట్‌లో ఉన్నారు. విప్‌లు ఆది శ్రీనివాస్, బీర్ల అయిలయ్య ఇద్దరు కూడా మంత్రివర్గంలో ఛాన్స్ కోసం ఆశలు పెట్టుకున్నారు.మున్నూరుకాపు సామాజిక వర్గం నుంచి ఆది శ్రీనివాస్..యాదవ సామాజిక వర్గం నుంచి బీర్ల అయిలయ్య తనకు క్యాబినెట్‌లో చోటు కల్పించాలని కోరుతున్నారు. అయితే విస్తరణకే పరిమితం అయితే మాత్రం ఈ ఇద్దరి ఆశలు నెరవేరుతాయో లేదోనన్న డైలమా కంటిన్యూ అవుతోంది. క్యాబినెట్ విస్తరణతో పాటు షఫ్లింగ్ చేస్తే మాత్రం ఆది శ్రీనివాస్, బీర్ల అయిలయ్యకు ప్రమోషన్ దక్కే చాన్సెస్ ఎక్కువగా ఉన్నాయంటున్నారు. అదే జరిగితే ఇప్పటికే క్యాబినెట్‌లో ఉన్నవారిలో ఎవరికి ఉద్వాసన పలుకుతారన్నది మరో చర్చ. క్యాబినెట్ ఎక్స్‌ప్యాన్షన్‌తోనే సరిపెడుతారా? లేక ప్రక్షాళన చేస్తారా అనేది చూడాలి.

# వైఎస్ బాటలనే రేవంత్

# సలహాదారుడిగా వేం నరేందర్ రెడ్డి

మహబూబ్ నగర్ ,ఏప్రిల్ 4, ముఖ్యమంత్రికి నీడలాగ ఉండే పోస్ట్. తెలంగాణలో ఆ కీలక పదవి ఎవరికి దక్కబోతోంది? సీఎం సన్నిహితుడు రాజీనామా చేసిన ఆ పోస్టు దక్కేదెవరికి? ఆ పదవి విషయంలో సీఎం రేవంత్ రెడ్డి మనసులో ఏముంది? ఇప్పుడిదే అధికార కాంగ్రెస్‌తో పాటు రాజకీయవర్గాల్లో జరుగుతున్న చర్చ. రేవంత్ రెడ్డి స్నేహితుడు వేం నరేందర్ రెడ్డి స్థానంలో ఎవరిని నియమిస్తారన్నదే ఆసక్తికరంగా మారింది. అత్యంత కీలకమైన ప్రభుత్వ సలహాదారు పదవి అంశంలో ముఖ్యమంత్రి మదిలో ఏముందనేది ఉత్కంఠ రేపుతోంది. వేం నరేందర్ రెడ్డి ప్లేస్‌లో మరొకరిని నియమిస్తారా? అసలు సలహాదారుల పదవిపై సీఎం ఆలోచన ఏంటి?తెలంగాణ ప్రభుత్వ సలహాదారుగా ఉన్న వేం నరేందర్ రెడ్డి రాజ్యసభ సభ్యుడిగా ఎలక్ట్ అయ్యారు. దీంతో వేం నరేందర్ రెడ్డి రాజీనామా చేసిన సలహాదారు పోస్ట్‌ను ఎవరితో భర్తీ చేస్తారన్న అంశం అధికార కాంగ్రెస్ పార్టీలో జోరుగా చర్చ జరుగుతోంది. తెలంగాణ ప్రభుత్వంలో ఎంతమంది సలహాదారులు ఉన్నా వేం నరేందర్‌రెడ్డికి ఉన్న ప్రాముఖ్యత వేరుగా ఉంటూ వచ్చింది. సీఎం రేవంత్‌రెడ్డికి అత్యంత సన్నిహితుడే కాకుండా..ఆయనకు అత్యంత నమ్మకస్తుడు కూడా.ఏ విషయాన్నైనా నేరుగా సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగలిగిన చనువు, చొరవ ఒక్క వేం నరేందర్ రెడ్డికే ఉన్నాయి. అందుకే సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణలో ప్రభుత్వం ఏర్పడిన వెంటనే వేం నరేందర్ రెడ్డిని తన రాజకీయ సలహాదారుగా నియమించుకున్నారు. అయితే రాజ్యసభ ఎంపీగా నామినేషన్ వేయడానికి ముందే ప్రభుత్వ సలహాదారు పదవికి రిజైన్ చేశారాయన. దీంతో ఇప్పుడు వేం నరేందర్ రెడ్డి స్థానంలో వచ్చే సలహాదారు ఎవరనే చర్చ కాంగ్రెస్ వర్గాల్లో జోరుగా జరుగుతోంది.రేవంత్ రెడ్డితో సాన్నిహిత్యం విషయంలో వేం నరేందర్ రెడ్డి స్థానాన్ని ఎవరూ భర్తీ చేయలేరు. కానీ ఆయన రాజీనామా చేసిన ప్రభుత్వ సలహాదారు పదవిపై మాత్రం చాలా మందే ఆశలు పెట్టుకున్నారట. ముఖ్యమంత్రికి సన్నిహితంగా ఉండే కొందరు నేతలు గవర్నమెంట్ అడ్వైజర్ పోస్ట్ కోసం ప్రయత్నాలు చేస్తున్నారట.

తమ మనసులోని మాటను కొందరు ఇప్పటికే రేవంత్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలుస్తోంది. అయితే సీఎం మాత్రం ఇప్పటివరకు ఎవరికీ హామీ ఇవ్వలేదని అంటున్నారు.ఇక ఈ మధ్య ప్రభుత్వ సలహదారు నియామకం విషయంలో కాస్త కాంట్రవర్సీ చర్చ జరుగుతోంది. ఈ మధ్యే కాంగ్రెస్‌కు రాజీనామా చేసిన మాజీమంత్రి జీవన్ రెడ్డి హాట్ కామెంట్స్ చేశారు. ముఖ్యంగా సలహాదారులనే టార్గెట్ చేస్తూ విమర్శలు గుప్పించారు. వేం నరేందర్ రెడ్డి..పోచారం శ్రీనివాస్ రెడ్డి ఎవరంటూ మండిపడ్డారు. వాళ్లిచ్చిన సలహాలేంటి అంటూ ప్రశ్నించారు. దీంతో అడ్వైజర్ల అంశంలో విమర్శలు రాకుండా చూసుకోవాలనే ఆలోచనలో సీఎం రేవంత్ రెడ్డి ఉన్నట్లు చర్చ జరుగుతోంది.ప్రస్తుతం వేం నరేందర్ రెడ్డి రాజీనామా చేసిన సలహాదారు పోస్టు చాలా కీలకమని చెప్పొచ్చు. సీఎంకు రాజకీయ సలహాదారుగా ఉండే ఈ పోస్టులో అత్యంత నమ్మకమైన వ్యక్తిని పెట్టుకుంటారు.

సీఎంకు ఎక్కడా ఎలాంటి రిమార్క్ రాకుండా చూడాల్సిన బాధ్యత ఈ పోస్టులో ఉండేవారికి ఉంటుంది. అందుకే కీలకమైన పోస్టు విషయంలో ఆచితూచి నిర్ణయం తీసుకోవాలని భావిస్తున్నారట సీఎం రేవంత్‌రెడ్డి. గతంలో కాంగ్రెస్ ముఖ్యమంత్రిగా వైఎస్ఆర్ ఉన్నప్పుడు కేవీపీ రామచందర్‌రావు కూడా సేమ్ టు సేమ్ వేం నరేందర్ రెడ్డి రోల్‌ను పోషించారు.

అప్పట్లో కేవీపీ రాజ్యసభ ఎంపీగా ఎన్నికైన తర్వాత..రాష్ట్ర ప్రభుత్వంలో కీరోల్‌లో కంటిన్యూ అయ్యారు.వైఎస్..కేవీపీని నమ్మినంతగా మరే నేతను నమ్మలేదు. ఇప్పుడు రేవంత్ రెడ్డి కూడా సేమ్ సిచువేషన్‌ను కంటిన్యూ చేసేలా ఉందనే చర్చ కూడా బలంగా వినిపిస్తోంది. పొలిటికల్ అడ్వైజరీ పోస్ట్‌ను కూడా ఎవరికి ఇవ్వకుండా..ఇన్ డైరెక్ట్‌గా వేం నరేందర్ రెడ్డినే కొనసాగిస్తారనే చర్చ కూడా జరుగుతుంది. సలహాదారు పోస్ట్ విషయంలో నేతల ఆశలు మాటేమిటి? సీఎం రేవంత్ ఆలోచన ఏంటో ఇప్పట్లో అయితే క్లారిటీ వచ్చే అవకాశం లేదంటున్నారు.

# మీ హయంలోనే అక్రమ సర్వే నెంబర్లు వచ్చాయి

మచిలీపట్నం కొబ్బరితోటలో అక్రమ కట్టడం కూల్చివేతపై మంత్రి కొల్లు రవీంద్ర, జనసేన ఇన్ ఛార్జ్ బండి రామకృష్ణ మీడియా సమావేశం నిర్వహించారు.మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ కోర్టు ఆదేశాల మేరకే కొబ్బరితోటలో అక్రమ కట్టడాన్ని మున్సిపల్ అధికారులు తొలగించడం జరిగింది. నిన్నటి రోజున పేర్నినాని, పేర్ని కిట్టు ప్రవర్తించిన తీరును యావత్ ప్రజానీకం ఛీ కొడుతున్నారు. మీరు కాదా మీ హయాంలో అక్కడ దొంగ సర్వే నెంబర్లు వేసి ప్లాట్లు వేసింది. అక్రమ ఇంటికి సంబంధించిన వారు నన్ను కలవడం జరిగింది. ఆ ప్రదేశంలో ఎటువంటి కట్టడాలు చేయము అని మీరు నా దగ్గర ప్రమాణాలు చేసింది నిజం కాదా అని ప్రశ్నించారు.నిన్నటి రోజున పేర్ని నాని అధికారులను, పోలీసులను ఇష్టానుసారంగా మాట్లాడటం మీకు సబబేనా. అధికారులను నానా దుర్భషాలు ఆడుతున్నావు. పేర్ని నాని నువ్వు ఒక బాఫూన్ వి. గతంలో పేదల ఇళ్ళు పగుల కొట్టించింది నువ్వు కాదా. నీకు ఆ రోజు ఏ అవసరం లేకపోయినా చిలకలపూడి దగ్గర 130 అడుగులు పెట్టించి పేదల ఇళ్ళు పగుల కొట్టింది వాస్తవం కాదా. కోనేరు సెంటర్ నుంచి రోడ్డు వెడల్పు పేరుతో వాళ్ళందరినీ ఇబ్బంది పెట్టింది నువ్వు కాదా. బందరు ప్రజలు అమాయకులు కాదు. నువ్వు చెప్పే మాయమాటలు ఎవ్వరు కూడా వినే పరిస్థితి లేదు.గత మీ హయాంలో నువ్వు చేసిన పనులు ఎవ్వరికి తెలియవు...?? బందరు అభివృద్ధి అడ్డుకుని వరం మాల్ కి ఐదేళ్లు నీ స్వార్థం కోసం వాళ్ళని ఇబ్బంది పెట్టలేదా. బైపాస్ రోడ్ లో దేవుడు భూములను కావాలని ఆ రోజు ఆక్షన్ పెట్టించి మరి ఇప్పించింది నీ అనునియులకు కాదా. ఎన్ని పాపలు చేశావు. బందరును అభివృద్ధి చేద్దామనే ఆలోచన నీకు లేకపోయే. మీ లాంటి నీచమైన సంస్కృతి మా కూటమి ప్రభుత్వానికి లేదు. ఆర్డీవో పై తీవ్ర వ్యాఖ్యలు చేస్తున్నావు. పేర్ని నాని నీకు సిగ్గు అనిపించడం లేదా. నువ్వు ఏనాడైనా నీ తండ్రికి కూడు పెట్టావా. నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడుస్తుంటే అడుగు అడుగునా అడ్డుపడటమే మీ లక్ష్యం. మీ భాషా విధానం మార్చుకోవాలి. నీకు కాపుల గురించి మాట్లాడే అర్హత లేదు. ఆ నాడు వంగవీటి రంగ హత్య కి సంబంధించిన వారితో అంటకాకిన వ్యక్తి వి నువ్వు కాదా. గడిచిన ఐదు ఏళ్లలో ఒక్క జ+3 ఇళ్ళు అయినా ఇచ్చావా. మేము అధికారంలోకి వచ్చాక 2006 ఇళ్ళు జ+3 ఇళ్ళు ఇవ్వడం జరిగిందని అన్నారు.

ఆ రోజుల్లో డ్రైనేజీ లపై బడ్డీలను ఏర్పాటు చేసి అద్దెలకు ఇచ్చింది వైసీపీ వాళ్ళే. మేం డ్రైన్లపై ఆక్రమణలు తొలగించడంతో మొన్న వర్షా కాలంలో డ్రైనేజీ సమస్య లేకుండా ఉన్న పరిస్థితులు చూసాం కదా.మా కూటమి నాయకులలో సమన్వయ లోపం అయితే లేదు.పేర్ని నానిని ఎవరు పిలిచారు.ఎందుకు మా కుటుంబంలో మీరు ఎంటర్ అవుతారు.మా కూటమి ప్రభుత్వ సమస్యను మేమే సమిక్షగా సర్దుబాటు చేసుకుంటామని అన్నారు.బండి రామకృష్ణ మాట్లాడుతూ ఆ రోజు పర్మిషన్ ఇచ్చింది మీ ప్రభుత్వంలో కాదా. మా కుటుంబంలో అనేక సమస్య లు ఉంటాయి. మేము మేము సర్దు బాటు చేసుకుంటాం. పోలీసులపై ఇష్టానుసారంగా మాట్లాడటం మీకు సరి కాదు. నేను దమ్మి నా...? మీరు ఎక్కడి నుంచి వచ్చారు. మా ముందు తరాల వారు ఎవ్వరు కూడా మాకు ఏమి ఆస్తులు ఇవ్వలేదు. మేము కష్టపడి రూపాయి రూపాయి సంపాదించి ఇక్కడ వరకు ఎదిగం. నాకు ఎక్కడ ఎక్కడ ఆస్తులు ఉన్నాయో చెప్పగలను. మీకు కాపులు ఈ రోజు గుర్తు వచ్చారా అని నిలదీసారు.

వందకి 90% కాపులు మా నాయకులు పవన్ కళ్యాణ్ వైపే ఉన్నారని అన్నారు.

## శ్రీకాకుళంలో కలకలం..

## బాదం పాలు తాగి 80 మందికి అస్వస్థత

శ్రీకాకుళం జిల్లాలో తీవ్ర కలకలం రేగింది. గ్రామీణ మండలం సింగుపురంలో బాదం పాలు వికటించి సుమారు 80 మంది అస్వస్థతకు గురయ్యారు. వాంతులు, విరేచనాలు, కడుపునొప్పి వంటి లక్షణాలతో బాధపడుతుండటంతో వారిని ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు.వివరాల్లోకి వెళితే... సింగుపురంలో ఈ నెల 1, 2 తేదీల్లో కొండమ్మ తల్లి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ జాతర సందర్భంగా ఓ వ్యక్తి వ్యాన్‌లో బాదం పాలు విక్రయించాడు. ఎండ తీవ్రంగా ఉండటంతో ఉత్సవాలకు వచ్చిన పలువురు ఈ పాలను కొనుగోలు చేసి తాగారు. అయితే, గురువారం అర్ధరాత్రి నుంచి పాలు తాగిన వారికి వాంతులు, విరేచనాలు, కడుపునొప్పి, జ్వరం వంటి లక్షణాలు మొదలయ్యాయి. దీంతో బాధితులను హుటాహుటిన సమీపంలోని ఆసుపత్రులకు తరలించారు.ఈ ఘటనపై జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ స్పందించారు. బాధితులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు. ఘటనపై సమగ్ర విచారణ జరిపేందుకు ఒక ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ప్రస్తుతం బాధితులంతా వైద్యుల పర్యవేక్షణలో చికిత్స పొందుతున్నారు. జాతరలో నాణ్యత లేని పానీయం అమ్మడం వల్లే ఈ ఘటన జరిగిందని ప్రాథమికంగా భావిస్తున్నారు.

## ఉప్పల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో విజిలెన్స్ తనిఖీలు:



ఉప్పల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో విజిలెన్స్ తనిఖీలు: అవకతవకలు వెలుగులోకిహైదరాబాద్‌లోని ఉప్పల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో విజిలెన్స్ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో సిబ్బంది హాజరులో లోపాలు, సిటిజన్ ఛార్టర్ లేకపోవడం, ఆర్టీఐ బోర్డు దెబ్బతినడం వంటి పలు అవకతవకలు బయటపడ్డాయి. అక్రమ రిజిస్ట్రేషన్లు, నియమావళి ఉల్లంఘనలు జరిగినట్లు అధికారులు గుర్తించారు. ప్రజలు అనుమానాస్పద అంశాలను 14432కు ఫోన్ చేసి సమాచారం అందించాలని విజిలెన్స్ అధికారులు కోరారు. ఈ సంఘటన ఉప్పల్, అంబర్‌పేట్ ప్రాంతాల్లో కలకలం రేపింది.

## అత్తాపూర్ లో రెచ్చిపోయిన రౌడీ గ్యాంగ్

రాజేంద్రనగర్ అత్తాపూర్ లో జహౌర్ ఇక్బాల్ గ్యాంగ్ రెచ్చిపోయింది. సద్దాం అనే యువకుడిని బైక్ పై కిడ్నాప్ చేసి, చింతల్ మెట్ ప్రాంతానికి తీసుకొని వచ్చి దాడి చేసింది. సిద్దాం పై పిడు గుద్దుల వర్షం కురిపించిన గ్యాంగ్. విచక్షణారహితంగా కర్రలతో చితకబాది తీవ్రంగా గాయపరచి పారిపోయింది. సిసి టివి కెమరాలో రికార్డ్ అయిన దాడి దృశ్యాలు. అందరూ చూస్తుండగా రెచ్చిపోయిన గ్యాంగ్ దాడికి పాల్పడింది. ఘటనతో స్థానికులు ఒక్కసారిగా భయభ్రాంతులకు గురైయారు. గ్యాంగ్ దాడి లో తీవ్రంగా గాయపడిన సద్దాం ను హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. 100 కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వడంతో పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు.

## తెలంగాణలో బిజెపి అధికారంలోకి రావాలని రామయ్యను కోరుకున్నాము: ఎంపీ ఈటల రాజేందర్.



హుజురాబాద్ నియోజకవర్గం ఇల్లందకుంట సీతారామచంద్రస్వామి రథోత్సవ కార్యక్రమానికి మల్కాజిగిరి పార్లమెంటు సభ్యుడు ఈటల రాజేందర్ ముఖ్యఅతిథిగా హాజరైయారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి మొక్కలు చెల్లించుకున్నారు. రథోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇల్లందకుంట సీతారామచంద్ర స్వామి ఆలయం శ్రీరాముడు నడిగాడిన ప్రాంతంగా పేరుగాంచింది.. స్వయంభు దేవాలయం. వందల సంవత్సరాల క్రితం ఈ దేవాలయం కట్టబడింది. ఈ చుట్టుపక్క ప్రాంత ప్రజలందరూ వేలాదిగా తరలివచ్చి సీతారామ కళ్యాణోత్సవం మొదలుపెట్టి రథోత్సవం వరకు గొప్పగా నిర్వహించుకుంటున్నారని అన్నారు.

జైశ్రీరామ్ నినాదాలతో ఈ ప్రాంతమంతా దద్దరిల్లుతుంది. ఈ ఆలయాన్ని గొప్పగా నిర్మించుకోవాలని పాత ఆలయం కి సౌకర్యాలు పెంచి గ్రామస్తుల సహకారంతో గొప్ప రథాన్ని నిర్మాణం చేసుకున్నాము. ఈ ఆలయ ప్రాంగణమంతా కొన్ని కోట్ల రూపాయలతో బాగు చేయించాము. వేలాదిమంది ఇక్కడ పెళ్లిళ్లు చేసుకుంటారు, అనేక దైవిక కార్యక్రమాలు జరుపుకునేందుకు వీలుగా..ఈ ప్రాంత ప్రజలకు సౌకర్యాలు ఉండాలని రెండు పెద్ద షెడ్డులు నిర్మాణం చేయడం జరిగింది. ఒక మాటలో చెప్పాలంటే ఈ ఆలయంలో నేను ఇక్కడ ఎమ్మెల్యేగా, మంత్రిగా ఉన్న కాలంలో గొప్పగా అభివృద్ధి చేశాము. రాబోయే కాలంలో మరింత అభివృద్ధి చేసుకుందాము. వేలమంది భక్తులు ఇక్కడికి వచ్చేలా చేయడంలో ఇక్కడ ఉన్న యాజమాన్యం తోడ్పాటు అందించాలని కోరుతున్నామని అన్నారు.

ఈరోజు మొక్కులు చెల్లించుకున్నాము. రాబోయే కాలంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి రావాలని ప్రజలకు మంచి జరగాలని మనస్ఫూర్తిగా కోరుకున్నామని అన్నారు.

# మీ హాయంలోనే అక్రమ సర్వే నెంబర్లు వచ్చాయి

మచిలీపట్నం కొబ్బరితోటలో అక్రమ కట్టడం కూల్చివేతపై మంత్రి కొల్లు రవీంద్ర, జనసేన ఇన్ ఛార్జ్ బండి రామకృష్ణ మీడియా సమావేశం నిర్వహించారు.


మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ కోర్టు ఆదేశాల మేరకే కొబ్బరితోటలో అక్రమ కట్టడాన్ని మున్సిపల్ అధికారులు తొలగించడం జరిగింది. నిన్నటి రోజున పేర్నినాని, పేర్ని కిట్టు ప్రవర్తించిన తీరును యావత్ ప్రజానీకం ఛీ కొడుతున్నారు. మీరు కాదా మీ హయాంలో అక్కడ దొంగ సర్వే నెంబర్లు వేసి ప్లాట్లు వేసింది. అక్రమ ఇంటికి సంబంధించిన వారు నన్ను కలవడం జరిగింది. ఆ ప్రదేశంలో ఎటువంటి కట్టడాలు చేయము అని మీరు నా దగ్గర ప్రమాణాలు చేసింది నిజం కాదా అని ప్రశ్నించారు.

నిన్నటి రోజున పేర్ని నాని అధికారులను, పోలీసులను ఇష్టానుసారంగా మాట్లాడటం మీకు సబబేనా. అధికారులను నానా దుర్భాషలు ఆడుతున్నావు. పేర్ని నాని నువ్వు ఒక బాఫూన్ వి. గతంలో పేదల ఇళ్ళు పగుల కొట్టించింది నువ్వు కాదా. నీకు ఆ రోజు ఏ అవసరం లేకపోయినా చిలకలపూడి దగ్గర 130 అడుగులు పెట్టించి పేదల ఇళ్ళు పగుల కొట్టింది వాస్తవం కాదా. కోనేరు సెంటర్ నుంచి రోడ్డు వెడల్పు పేరుతో వాళ్ళందరినీ ఇబ్బంది పెట్టింది నువ్వు కాదా. బందరు ప్రజలు అమాయకులు కాదు. నువ్వు చెప్పే మాయమాటలు ఎవ్వరు కూడా వినే పరిస్థితి లేదు.గత మీ హయాంలో నువ్వు చేసిన పనులు ఎవ్వరికి తెలియవు...?? బందరు అభివృద్ధి అడ్డుకుని వరం మాల్ కి ఐదేళ్లు నీ స్వార్థం కోసం వాళ్ళని ఇబ్బంది పెట్టలేదా. బైపాస్ రోడ్ లో దేవుడు భూములను కావాలని ఆ రోజు ఆక్షన్ పెట్టించి మరి ఇప్పించింది నీ అనానియులకు కాదా. ఎన్ని పాపలు చేశావు. బందరును అభివృద్ధి చేద్దామనే ఆలోచన నీకు లేకపోయే. మీ లాంటి నీచమైన సంస్కృతి మా కూటమి ప్రభుత్వానికి లేదు. ఆర్డీవో పై తీవ్ర వ్యాఖ్యలు చేస్తున్నావు. పేర్ని నాని నీకు సిగ్గు అనిపించడం లేదా. నువ్వు ఏనాడైనా నీ తండ్రికి కూడు పెట్టావా. నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడుస్తుంటే అడుగు అడుగునా అడ్డుపడటమే మీ లక్ష్యం. మీ భాషా విధానం మార్చుకోవాలి. నీకు కాపుల గురించి మాట్లాడే అర్హత లేదు. ఆ నాడు వంగవీటి రంగ హత్య కి సంబంధించిన వారితో అంటకాకిన వ్యక్తి వి నువ్వు కాదా. గడిచిన ఐదు ఏళ్లలో ఒక్క ఙ+3 ఇళ్ళు అయినా ఇచ్చావా. మేము అధికారంలోకి వచ్చాక 2006 ఇళ్ళు ఙ+3 ఇళ్ళు ఇవ్వడం జరిగిందని అన్నారు.

ఆ రోజుల్లో డ్రైనేజీ లపై బడ్డీలను ఏర్పాటు చేసి అద్దెలకు ఇచ్చింది వైసీపీ వాళ్ళే. మేం డ్రైన్లపై ఆక్రమణలు తొలగించడంతో మొన్న వర్షా కాలంలో డ్రైనేజీ సమస్య లేకుండా ఉన్న పరిస్థితులు చూసాం కదా.మా కూటమి నాయకులలో సమన్వయ లోపం అయితే లేదు.పేర్ని నానిని ఎవరు పిలిచారు.ఎందుకు మా కుటుంబంలో మీరు ఎంటర్ అవుతారు.మా కూటమి ప్రభుత్వ సమస్యను మేమే సమీక్షగా సర్దుబాటు చేసుకుంటామని అన్నారు.

బండి రామకృష్ణ మాట్లాడుతూ ఆ రోజు పర్మిషన్ ఇచ్చింది మీ ప్రభుత్వంలో కాదా. మా కుటుంబంలో అనేక సమస్య లు ఉంటాయి. మేము మేము సర్దు బాటు చేసుకుంటాం. పోలీసులపై ఇష్టానుసారంగా మాట్లాడటం మీకు సరి కాదు. నేను దమ్మ్మి నా...? మీరు ఎక్కడి నుంచి వచ్చారు. మా ముందు తరాల వారు ఎవ్వరు కూడా మాకు ఏమి ఆస్తులు ఇవ్వలేదు. మేము కష్టపడి రూపాయి రూపాయి సంపాదించి ఇక్కడ వరకు ఎదిగం. నాకు ఎక్కడ ఎక్కడ ఆస్తులు ఉన్నాయో చెప్పగలను. మీకు కాపులు ఈ రోజు గుర్తు వచ్చారా అని నిలదీసారు. వందకి 90% కాపులు మా నాయకులు పవన్ కళ్యాణ్ వైపే ఉన్నారని అన్నారు.

# రాజధాని నిర్మాణ పనులపై సీఎం చంద్రబాబు సమీక్ష





అమరావతి రాజధాని నిర్మాణ పనులపై క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షకు హాజరైన రాయణ, సీఆర్డీఏ, ఏడీసీ ఉన్నతాధికారులు, రాజధాని నిర్మాణ పనులు చేస్తోన్న సంస్థల ప్రతినిధులు హాజరయ్యారు.

ప్రస్తుతం రాజధానిలో వివిధ దశాల్లో సాగుతోన్న రూ.57,821 కోట్ల విలువైన పనులు, హౌసింగ్, రోడ్లు, ట్రంక్‌ఇన్ఫ్రాస్ట్రక్చర్, ఎల్పిఎస్‌ఇన్ఫ్రాస్ట్రక్చర్ తో పాటు అసెంబ్లీ, హైకోర్టు, సచివాలయం వంటి ఐకానిక్ భవనాల నిర్మాణం, వైసీపీ ప్రభుత్వం నిలిపివేసిన, రద్దు చేసిన పనులకు సంబంధించి ఉన్న వివాదాలనై సమీక్ష జరిగింది.

నాటికి నేటికి నిర్మాణ వ్యయం పెరగడం సహా పలు సవాళ్లను అధిగమించి టెండర్లు పూర్తి చేసి సీఆర్డీఏ పనులు అప్పగించింది. ప్రస్తుతం రాజధానిలో 20 వేల మంది కార్మికులు, నిపుణులు పనులు చేస్తున్నారు. ఏ నిర్మాణ సంస్థ ఎంత మేర పనులు చేసింది...టార్గెట్ ను ఎంత మేరకు చేరుకున్నారనే విషయంలో పనుల వారీగా సీఎం సమీక్ష నిర్వహించారు.

ఎంత మంది కార్మికులు పని చేయాలి, ఎంత మంది పనిచేస్తున్నారు..ఎంత మిషనరీ ఉపయోగించాలి, ఎంత ఉపయోగిస్తున్నారు అనే విషయంపై సమగ్ర చర్చ జరిగింది. వారం, నెల టార్గెట్ పెట్టుకుని పనులు పూర్తి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.

వర్షాకాలం వచ్చే సమయానికి పూర్తి చేయాల్సిన పనులపై తాము పెట్టుకున్న లక్ష్యాలను అధికారులు వివరించారు. రాజధాని నిర్మాణమనేది కేవలం ఒక కాంట్రాక్ట్ వర్క్ గా చూడొద్దు... ఇప్పుడు పనులు చేపట్టే వారంతా చరిత్రలో భాగస్వాములువుతున్నట్టే. నిర్మాణ సంస్థలుగా మీరు ఎన్నో ప్రాజెక్టులు చేసి ఉంటారు...కానీ రాజధాని నగరాన్ని నిర్మించే అవకాశం అందరికీ దక్కదు. రాజధానిని అద్భుతంగా, వినూత్నంగా నిర్మించేందుకు అపార అవకాశాలున్నాయి. అమరావతిని ఫ్యూచర్ సిటీగా నిర్మించాలనే ప్రభుత్వ ఆలోచనను క్షేత్రస్థాయిలో అమలు చేసి చూపించాల్సింది మీరే. ? నాణ్యతతో నిర్మాణాలు ఉండాలి... కాస్ట్ ఎఫెక్టివ్ చర్యలు తీసుకోవాలి... గ్రీన్ ఎనర్జీ, టెక్నాలజీ వంటి వాటిని వినియోగించుకోవాలి. రాజధాని ప్రతిష్టను పెంచేలా ఎవరికైనా ఆలోచనలు వస్తే వాటిని ప్రభుత్వంతో పంచుకోవచ్చు. ప్రభుత్వం నిర్దేసించిన సమయానికి నిర్మాణం పూర్తి చేసి తీరాల్సిందే.. ఈ విషయంలో ఏ మాత్రం రాజీ ఉండదు. మ్యాన్ పవర్ పెంచుకోవాల్సిన అవసరం ఉంది... ప్రతి నిర్మాణం సకాలంలో పూర్తి చేసి ప్రారంభించుకోవాలని సీఎం అన్నారు.

# ప్రతి ఇంట్లో సూర్యఘర్ వెలుగులు నింపుదాం.

## పీఎం సూర్యఘర్ పథకంపై ప్రజల్లో అవగాహన పెంచాలి.
## సూర్యాంధ్ర ప్రగతి శకటాలతో జనజాగృతికి శ్రీకారం.
## -మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు
## సౌరవిద్యుత్తు కనెక్షన్లు ప్రారంభించిన ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు

ఇబ్రహీంపట్నం, సౌరశక్తి వినియోగంపై ప్రజలను ప్రోత్సహిస్తూ ప్రతి ఇంట్లో సూర్యఘర్ వెలుగులు నింపుదామని, పీఎం సూర్యఘర్ పథకంపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు సూర్యాంధ్ర ప్రగతి శకటాల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు అన్నారు. ఇబ్రహీంపట్నం మండలంలోని కేతనకొండ గ్రామంలో పలు గృహాలపై అమర్చిన సౌర విద్యుత్ ఫలకాలను ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు శనివారం పరిశీలించారు. నేషనల్ సోలార్ ఎనర్జీ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్ఎస్ఈఎఫ్ఐ) - సూర్యాంధ్ర ప్రగతి రథ శకటాన్ని జెండా ఊపి ప్రారంభించారు. పలువురు లబ్ధిదారులు ఇళ్లకు అమర్చిన నూతన సోలార్ విద్యుత్తు కనెక్షన్లను ప్రారంభించారు. వారితో మాట్లాడి సౌరవిద్యుత్తు వల్ల కలిగే లాభాలను వివరించారు.ఈ సందర్భంగా వినియోగదారులతో నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ సూర్య ఘర్ యోజన పథకంతో విద్యుత్ బిల్లుల నుంచి విముక్తి లభించడంతో పాటు పర్యావరణ హిత జీవితానికి ఈ పథకం దోహదం చేస్తుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల చేయూతతో అమల్లో ఉన్న పీఎం సూర్యఘర్ - ముఫ్త్ బిజ్లీ యోజన పథకం ద్వారా 60 శాతం వరకు రాయితీతో సోలార్ వ్యవస్థను ఏర్పాటు చేసుకొని విద్యుత్ వినియోగదారులు ఉత్పత్తిదారులుగా మారొచ్చన్నారు. ఇంటి అవసరాలకు ఉపయోగించుకోగా మిగిలిన విద్యుత్‌ను గ్రిడ్‌కు అమ్మడం ద్వారా అదనపు ఆదాయం కూడా పొందవచ్చని పేర్కొన్నారు. విద్యుత్ స్వయం సమృద్ధితో విద్యుత్ కొనుగోలుపై ఆధారపడాల్సిన అవసరం లేదన్నారు. ఇంటి యజమానులు, అపార్టుమెంట్లు, హౌసింగ్ సొసైటీలు, చిన్న, మధ్యతరహా వ్యాపారస్తులు, రైతులు పథకానికి అర్హులని వివరించారు. పథకాన్ని సద్వినియోగం చేసుకునేలా ప్రోత్సహించేందుకు ఎన్ఎస్ఈఎఫ్ఐ - సూర్యాంధ్ర ప్రగతి రథాల ద్వారా గ్రామాల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఈ రథం ద్వారా పీఎం సూర్యఘర్ పథకం ప్రయోజనాలు, దరఖాస్తు విధానం, సబ్సిడీ వివరాలు ప్రజలకు తెలియజేస్తున్నట్లు వివరించారు. ప్రజల. భాగస్వామ్యంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కృషిచేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ) తదితరులు పాల్గొన్నారు.

# బడా కంపెనీలే లక్ష్యంగా వాట్సాప్ లో కొత్త తరహా మోసం.. జాగ్రత్త

## హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనర్,



వ్యాపార సంస్థల అధినేతలు, సీఈఓలు, సీఎఫ్ఓలే లక్ష్యంగా సైబర్ నేరగాళ్లు సరికొత్త వాట్సాప్ మోసాలకు పాల్పడుతున్నారని హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనర్, తెలిపారు. సంస్థల అధికారిక ఈమెయిల్స్‌కు హానికరమైన ఫిషింగ్ లింకులు పంపడం ద్వారా కంప్యూటర్లలోకి మాల్వేర్‌ను ప్రవేశపెడుతున్నారని ఆయన పేర్కొన్నారు. దీనివల్ల సిస్టమ్స్‌పై నేరగాళ్లు పూర్తిస్థాయి రిమోట్ యాక్సెస్‌ను పొందుతూ అక్రమాలకు తెరలేపుతున్నారని చెప్పారు.సిస్టమ్ నియంత్రణలోకి వచ్చిన తర్వాత అందులో యాక్టివ్‌గా ఉన్న వాట్సాప్ వెబ్ సెషన్లను నేరగాళ్లు చాకచక్యంగా వినియోగిస్తున్నారని అన్నారు. సీఈఓ లేదా సీఎఫ్ఓల పేరుతో అకౌంటెంట్లకు తప్పుదారి పట్టించే సందేశాలను పంపిస్తూ నమ్మిస్తున్నారని తెలిపారు. తాము అత్యవసర సమావేశంలో ఉన్నామని, ఫోన్ ఎత్తడం వీలుపడదని చెబుతూ కోట్లాది రూపాయలు కాజేస్తున్నారని పేర్కొన్నారు.సోషల్ ఇంజనీరింగ్ వ్యూహాలతో తక్షణమే తమ ఖాతాలకు డబ్బును బదిలీ చేయించుకుంటున్నారని చెప్పారు. పై అధికారుల నంబర్ల నుంచే సందేశాలు వస్తుండటంతో అకౌంటెంట్లు కూడా నిజమేనని నమ్మి మోసపోతున్నారని అన్నారు. ఇటీవల హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో ఇటువంటి కేసులు నమోదవుతున్నాయని తెలిపారు.ప్రతి కంపెనీ కూడా ఇటువంటి సైబర్ దాడుల పట్ల అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వాట్సాప్‌లో పై అధికారుల పేరుతో వచ్చే ఆర్థిక అభ్యర్థనలను గుడ్డిగా నమ్మకూడదని పేర్కొన్నారు. వెంటనే అధికారులకు నేరుగా ఫోన్ చేసి ఆ సందేశం నిజమేనా కాదా అని ధృవీకరించుకోవాలని చెప్పారు.ఆఫీసు సిస్టమ్స్‌లో నాణ్యమైన ఫైర్‌వాల్స్ మరియు యాంటీ వైరస్ సాఫ్ట్‌వేర్‌లను నిరంతరం అప్‌డేట్ చేసి ఉంచాలని అన్నారు. వాట్సాప్ వెబ్ వాడిన ప్రతిసారి తప్పకుండా లాగౌట్ చేయడం మర్చిపోవద్దని తెలిపారు. సాంకేతిక భద్రతా ప్రమాణాలను పాటించడం ద్వారానే ఇటువంటి దాడులను ఎదుర్కోగలమని పేర్కొన్నారు.ఒకవేళ ఎవరైనా సైబర్ మోసానికి గురైతే ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే 1930 హెల్ప్‌లైన్ నంబర్‌కు కాల్ చేయాలని సజ్జనర్ చెప్పారు. అలాగే బాధితులు ఫ్టబిబిజూ://ఇ.ఎవతీఇతీతిఎవ.ఙనీల.తిని పోర్టల్‌లో తమ ఫిర్యాదును వెంటనే నమోదు చేయాలని అన్నారు. సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడకుండా జాగ్రత్త వహించాలని ఆయన తెలిపారు.

# స్కూల్ ఫీజులపై తల్లిదండ్రుల ఆందోళన

హైదరాబాద్ హైదరాబాద్లోని షేక్పేట్ ఇంటర్నేషనల్ స్కూల్ వద్ద విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళనకు దిగారు. అడ్మిషన్ సమయంలో ప్రతి మూడు సంవత్సరాలకు కేవలం 10 శాతం మాత్రమే ఫీజు పెంపు ఉంటుందని హామీ ఇచ్చినప్పటికీ, ప్రస్తుతం ప్రతి ఏడాది ఫీజులను పెంచుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విధంగా తరచూ పెరుగుతున్న ఫీజులు తమపై తీవ్ర ఆర్థిక భారం మోపుతున్నాయని తల్లిదండ్రులు తెలిపారు. అంతేకాకుండా, జూలైలో చెల్లించాల్సిన ఫీజును ముందుగానే మార్చిలోనే వసూలు చేయడం, మళ్లీ జూలైలో సెకండ్ టర్మ్ ఫీజు పేరుతో వసూలు చేస్తున్నారని తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫీజు చెల్లింపులో ఒకరోజు ఆలస్యమైనా రోజుకు పది రూపాయల పెనాల్టీ విధించడం కూడా తీవ్రంగా బాధిస్తున్న అంశమని పేర్కొన్నారు. రాష్ట్రంలో విద్యా, వైద్య రంగాలు బలంగా ఉన్నప్పుడే సమగ్ర అభివృద్ధి సాధ్యమని చెబుతూ, ప్రైవేట్ విద్యాసంస్థల ఇలాంటి ఫీజు విధానాలను ప్రభుత్వం కట్టడి చేయాలని తల్లిదండ్రులు డిమాండ్ చేశారు. ఈ సమస్యపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి తక్షణ చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

## తిరుపతి లో దారుణం
## మహిళపై అత్యాచారయత్నం.

తిరుపతి బాబుతో ఉన్న ఒంటరి మహిళపై ఇంటి యజమాని అత్యాచారయత్నం చేసారు. అలిపిరి పోలీస్ స్టేషన్ పరిధిలోని శ్రీరాంనగర్ అక్కారం పల్లి రోడ్డులో ఈ నెల 2న గురువారం తెల్లవారుజామున ఘటన జరిగింది. మహిళపై దారుణంగా వికృత చేష్టలు చేసి ఫోన్లో ఫోటోలు తీసి బ్లాక్ మెయిల్ చేసి భయపెట్టిన వైనం బయటపడింది. భర్త విదేశాలలో ఉండడంతో మహిళ పుట్టింటికి వెళ్ళి బంధువుల సహాయంతో ఫిర్యాదు చేసింది. ఇంటి యజమాని శ్రీనివాసులు రెడ్డి పై పోలీసులు కేసు నమోదు చేసారు. రెండు రోజులపాటు శ్రమించి ఎట్టకేలకు అలిపిరి పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు.

# మృత్యుపాశంగా పసుమర్రు మలుపు
## తహసీల్దార్ కారు ఢీకొని వ్యక్తి మృతి





చిలకలూరిపేట: మండలంలోని పసుమర్రు గ్రామ సమీప మలుపు వద్ద శనివారం ఘోర ప్రమాదం జరిగింది. అతివేగంగా వచ్చిన పర్చూరు తహసీల్దార్ కారు, బైక్‌ను బలంగా ఢీకొనడంతో పసుమర్రుకు చెందిన మైల సుధాకర్ అక్కడికక్కడే మృతి చెందారు. వారం వ్యవధిలోనే ఇదే మలుపు వద్ద ఇది మూడో ప్రమాదం కావడంతో స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం, హెచ్చరిక బోర్డులు లేకపోవడం వల్లే ఈ 'డెత్ జోన్'లో ప్రాణాలు పోతున్నాయని, వెంటనే స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేసి ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# సీసీ రోడ్ల పనులు ప్రారంభించిన కిషన్ రెడ్డి, తలసాని

సికింద్రాబాద్ మోండా మార్కెట్ డివిజన్ లో 3 కోట్ల రూపాయల సీసీ రోడ్ పనులను కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రారంభించారు.

తలసాని మాట్లాడుతై డివిజన్లో ఐదు చోట్ల సీసీ రోడ్ల పనులను ప్రారంభం చేసాం. అన్ని చోట్ల తప్పక సిసి రోడ్లే వేస్తాం. అభివృద్ధి విషయంలో ఎక్కడ తగ్గకుండా పనులు పూర్తి చేస్తామని అన్నారు.

# విద్యార్థినుల్లో భద్రతపై అవగాహన కార్యక్రమం



చిత్తూరు పట్టణంలోని కస్తూరిబా మున్సిపల్ కార్పొరేషన్ గర్ల్స్ హైస్కూల్‌లో ఈరోజు చిత్తూరు జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో శక్తి టీమ్స్ విద్యార్థినుల కోసం ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళ స్టేషన్ ఎస్.ఐ. కరిమునిస్సా విద్యార్థినులకు మహిళలపై జరుగుతున్న వివిధ రకాల నేరాలు, వాటి నుంచి ఎలా రక్షించుకోవాలో, అలాగే అప్రమత్తంగా ఉండాల్సిన అవసరాన్ని వివరించారు.ముఖ్యంగా ఈవ్ టీజింగ్, స్టాకింగ్, సైబర్ క్రైమ్, సోషల్ మీడియా దుర్వినియోగం వంటి అంశాలపై విద్యార్థినులకు స్పష్టమైన అవగాహన కల్పించారు.తెలియని వ్యక్తులతో వ్యక్తిగత సమాచారం పంచుకోవడం, అనుమానాస్పద కాల్స్ లేదా మెసేజ్‌లకు స్పందించడం వలన ఎదురయ్యే ప్రమాదాలను కూడా వివరించారు.అదేవిధంగా, అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగించాల్సిన హెల్ప్‌లైన్ నంబర్లు, పోలీసులకు ఫిర్యాదు చేసే విధానం, మరియు వెంటనే స్పందించాల్సిన పరిస్థితులపై విద్యార్థినులకు సూచనలు అందించారు.శక్తి యాప్ ప్రాముఖ్యతను వివరించి, ఆ యాప్‌ను ఉపయోగించడం ద్వారా ఎలాంటి అత్యవసర పరిస్థితుల్లో త్వరగా సహాయం పొందవచ్చో వివరించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థినులకు స్వీయరక్షణ (ూవశ్రీట ఖతీనీబివఇబితినీని) పద్ధతులపై కూడా ప్రాథమిక సూచనలు ఇవ్వబడినవి. అనుమానాస్పద పరిస్థితులు ఎదురైనప్పుడు భయపడకుండా ధైర్యంగా స్పందించడం, వెంటనే పెద్దలకు లేదా పోలీసులకు సమాచారం ఇవ్వడం వంటి అంశాలను ప్రాముఖ్యతతో వివరించారు.సమాజంలో మహిళలపై జరిగే నేరాలను అరికట్టడానికి ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని, ముఖ్యంగా విద్యార్థినులు తమ హక్కులు మరియు భద్రతపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ప్రతి విద్యార్థిని తన భద్రతపై అప్రమత్తంగా ఉండడం ద్వారా సమాజంలో నేరాలను తగ్గించవచ్చని పేర్కొన్నారు.

# రోజు ఎంత మంది పేషంట్స్ వస్తున్నారు

## మందులు అందుబాటులో ఉన్నాయా..!!

## మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు

సిద్దిపేట ప్రతినిధి, హరీష్ రావు మాట్లాడుతూ సకాలంలో డాక్టర్ లు అందుబాటులో ఉండాలి పేద ప్రజలకు వైద్య సేవలు అందించాలానే లక్ష్యం తో గట్ల మల్యాల లో ఆరోగ్య కేంద్రం ఏర్పాటు.వాగు అవుతలి



గ్రామాల కు వైద్య సేవల కోసమే ఆరోగ్య సేవలుపేద ప్రజలకు వైద్య సేవల్లో ఎలాంటి ఇబ్బందులు కావద్దు.అన్ని రకాల మందులు మందులు అందుబాటులో ఉంచాలిబ్లడ్ శ్యాంపిల్స్ ఎప్పటికప్పుడు టి దయాగ్నోస్టిక్ కి పంపాలిఆసుపత్రి నిర్వహణ బాగుండాలి.నంగునూర్ మండలం గట్ల మల్యాల గ్రామం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు.రోజు ఎంత మంది పేషంట్స్ వస్తున్నారు.. మందులు అందుబాటులో ఉన్నాయా. అంటూ మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు నంగునూర్ మండలం గట్ల మల్యాల గ్రామం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించారు.. ఆసుపత్రి లో అందుతున్న సేవలను అడిగి తెల్సు కున్నారు. సకాలంలో డాక్టర్ లు అందుబాటులో ఉండాలని, పేద ప్రజలకు వైద్య సేవలు అందించాలానే లక్ష్యం తో గట్ల మల్యాల లో వాగు అవుతలి గ్రామాల ప్రజలకి వైద్య సేవల కోసమే ఏర్పాటు చేశామని చెప్పారు.. పేద ప్రజలకు వైద్య సేవల్లో ఎలాంటి ఇబ్బందులు కావద్దని సూచించారు. రోజు వారి పేషంట్స్ వివరాల రిజిస్టర్ ను పరిశీలించారు. అన్ని రకాల మందులు మందులు అందుబాటులో ఉంచాలని చెప్పారు. బ్లడ్ శ్యాంపిల్స్ ఎప్పటికప్పుడు టి దయాగ్నోస్టిక్ కి పంపాలని ఒక్క రోజుల్లోనే రిపోర్ట్ వారికి అందించాలని చెప్పారు. ఆసుపత్రి నిర్వహణ బాగుండాలని పలు సమస్య ల పై సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి సమస్యలు పరిష్కరించాలని చెప్పారు.

# వైద్య సేవలను మరింత మెరుగు పరచాలి



రాయచోటి, ఏప్రిల్ 04: అన్నమయ్య జిల్లాలోని అన్ని ప్రభుత్వ వైద్య శాలలలోనూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలోనూ మరింతగా వైద్య సేవలను మెరుగుపరచాల్సిన అవసరం ఎంతైనా ఉందని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆదేశించారు శనివారం అన్నమయ్య జిల్లాలోని రాయచోటి నియోజకవర్గం లోనిగాలివీడు మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి పరిసరాల పరిశుభ్రత, పారిశుద్ధ్య నిర్వహణ, వైద్య సేవల పనితీరు, సిబ్బంది హాజరు, మందుల నిల్వలు తదితర అంశాలను సమగ్రంగా పరిశీలించారు.తనిఖీ సమయంలో సిబ్బంది హాజరు పట్టిక సక్రమంగా నిర్వహించకపోవడం, పలువురు సిబ్బంది గైర్హాజరు ఉన్నట్లు గమనించిన కలెక్టర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. విధుల్లో నిర్లక్ష్యం ప్రదర్శించిన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ప్రసూతి గది (లేబర్ రూమ్) పరిశీలనలో అత్యవసర మందులు అయిన మెగ్నీషియం సల్ఫేట్, డెక్స్ట్రోస్, అట్రోపిన్,ఆక్సిటోసిన్ మందులు మరియు జంటామైసిన్, డైజోఫాం, మెట్రోనిడజోల్ ఇంజక్షన్లు సక్రమంగా నిల్వ చేయకపోవడం, లేబర్ రూమ్ ప్రోటోకాల్‌కు అనుగుణంగా అత్యవసర ఔషధాల ట్రే మరియు ఇతర ట్రేలను సక్రమంగా నిర్వహించకపోవడంతోపాటు డ్రగ్ స్టోర్‌లో మందుల నిర్వహణలో లోపాలు ఉన్నట్లు గుర్తించారు. ఔషధాల స్టాక్ రిజిస్టర్ సక్రమంగా నిర్వహించకపోవడంపై కూడా అసంతృప్తి వ్యక్తం చేశారు. అవసరమైన మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.అదేవిధంగా ఆసుపత్రి పరిసరాలు, లేబర్ రూమ్, జనరల్ వార్డు, మరుగుదొడ్లలో పరిశుభ్రత లోపంపై కలెక్టర్ తీవ్రంగా స్పందించారు. రోగులకు అవసరమైన ప్రాథమిక సదుపాయాలను తక్షణమే మెరుగుపరచాలని, పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు గ్రామీణ ప్రజలకు కీలక వైద్య సేవలను అందించే కేంద్రాలుగా ఉంటాయని, అక్కడి సేవలు నాణ్యంగా ఉండేలా సిబ్బంది బాధ్యతతో పనిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజలకు సమయానికి, నాణ్యమైన వైద్య సేవలు అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని కలెక్టర్ తెలిపారు.ఈ తనిఖీలో తహసీల్దార్, సీఐ, వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.మదనపల్లి జిల్లా కేంద్రం బిటి కాలేజ్ గ్రౌండ్ లో.. శారీరక దృఢత్వం మానసిక ఉల్లాసం పెంపొందేలా 4.91 ఎకరాలలో ఏర్పాటు చేయనున్నక్రీడా మైదానం ఏర్పాటుకు సాంకేతిక అనుమతుల నిమిత్తం వెంటనే ప్రతిపాదనలు సమర్పించాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. స్థానిక బీటి కాలేజీ గ్రౌండ్ నందు .. ప్రభుత్వం ద్వారా క్రీడా మైదానం ఏర్పాటుకు పరిపాలన అనుమతి లభించిందన్నారు. క్రీడలు మరియు ఫిట్‌నెస్ సౌకర్యాల కోసం క్రీడా మైదానం నిర్మాణ ప్రతిపాదనపై మున్సిపల్ కమిషనర్ సంబంధిత అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో కలెక్టర్ పరిశీలన చేశారు. ఈ సందర్భంగా క్రీడా మైదానం ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదిత మ్యాప్ ను కలెక్టర్ పరిశీలించారు. క్రీడా మైదానం ఏర్పాటు చేయనున్న ప్రాంతంలో ల్యాండ్ స్కేపింగ్ పనులు, సరిహద్దుల చుట్టూ ఫెన్సింగ్, వాకింగ్ ట్రాక్, ఆఫీసు రూమ్, స్టోర్ రూమ్, వాలీబాల్, బాస్కెట్‌బాల్ కోర్టులు, స్ప్రింట్ మరియు లాంగ్ జంప్ సింథటిక్ ట్రాక్లు, యోగ, కరాటే, మహిళలకు ఓపెన్ జిమ్ తదితరాలు ఏర్పాటు చేయడానికి అనువైన స్థలాలు గుర్తింపు, వీటితోపాటు మౌలిక వసతులైన త్రాగునీరు, విద్యుత్ సౌకర్యం, పురుషులకు స్త్రీలకు విడివిడిగా టాయిలెట్లు ఏర్పాటు తదితరాలపై కలెక్టర్ సమగ్రంగా సమీక్షించి అవసరమైన సలహాలు సూచనలు జారీ చేశారు. మైదానంలో ఉన్న చెట్లను తొలగించకుండా అన్ని వసతులతో క్రీడాకారులకు సౌకర్యవంతంగా ఉండేలా పక్కాగా ప్రతిపాదనలు రూపొందించి సాంకేతిక అనుమతుల నిమిత్తం ప్రభుత్వానికి సమర్పించేలా వెంటనే నూతన ప్రతిపాదనలను సమర్పించాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ను ఆదేశించారు. అనంతరం వివిధ అంశాలలో పలు సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కే ప్రమీల, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.అన్నమయ్య జిల్లా కురబలకోట మండలం నందిరెడ్డి గారిపల్లె గ్రామ సచివాలయాన్ని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ గురువారం ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామ సచివాలయం ద్వారా ప్రజలకు అందుతున్న సేవలు, రికార్డుల నిర్వహణ, సిబ్బంది హాజరు విధానం, ప్రజల వినతులు?ఫిర్యాదుల పరిష్కార విధానాన్ని సమగ్రంగా పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.గ్రామ సచివాలయ సిబ్బంది ప్రతిరోజూ సమయానికి విధులకు హాజరై ప్రభుత్వం అమలు చేస్తున్న ఫేషియల్ అటెండెన్స్ విధానాన్ని తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. హాజరు వ్యవస్థ కచ్చితంగా అమలు చేస్తే సేవలలో పారదర్శకత, బాధ్యత పెరుగుతాయన్నారు.సచివాలయ సేవలు ప్రజలకు సులభంగా, పారదర్శకంగా అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సిబ్బందికి సూచించారు. ప్రజల నుండి స్వీకరించిన వినతులు, ఫిర్యాదులను, అలాగే జిల్లా కేంద్రం నుండి పంపబడే వినతులు, వివిధ శాఖల సూచనలను పెండింగ్‌లో ఉంచకుండా నిర్ణీత గడువులో పరిష్కరించాలని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యంగా గ్రామస్థుల సమస్యలను ప్రతి సిబ్బంది బాధ్యతాయుతంగా ప్రాధాన్యతతో పరిష్కరించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా భూ రికార్డులు, ల్యాండ్ రిజిస్టర్లను కూడా పరిశీలించిన కలెక్టర్, అన్ని రికార్డులను సక్రమంగా నవీకరించి నిర్వహించాలని అధికారులకు సూచించారు. భూ వివరాలు స్పష్టంగా నమోదు చేయడం ద్వారా భూ వివాదాలు తగ్గి ప్రజలకు సులభంగా సేవలు అందుతాయని పేర్కొన్నారు.సచివాలయంలో అన్ని శాఖల వివరాలను డిజిటల్ విధానంలో నవీకరించడంతో పాటు పెండింగ్ ఫైళ్లను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. అలాగే ప్రభుత్వ సంక్షేమ పథకాలపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించి అర్హులందరికీ ప్రయోజనాలు అందేలా కృషి చేయాలని సూచించారు. అనంతరం వివిధ అంశాలలో పలు సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దారు ధనుంజయులు, ఎంపీడీవో, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హుస్సేనయ్యాదర్గా లో ఎంఎల్ఏ పూజలు



కడప మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ హుస్సేనయ్య దర్గా వద్దకు విచ్చేసి ప్రజల శ్రేయస్సు కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు.అనంతరం ఎమ్మెల్యే గారు యెద్దుల బండ లాగుడు పోటీలను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎమ్మెల్యే ని శాలువా మరియు పూలమాలలతో ఘనంగా సత్కరించారు.

# విధి నిర్వహణతో పాటు కుటుంబానికి సమయం

## ప్రశాంత జీవనానికి కీలకం: ఎస్పీ డి.జానకి




మహబూబ్నగర్ పోలీసు ప్రధాన కార్యాలయం కవాతు మైదానంలో నేడు కవాతు నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ డి.జానకి, హాజరై కవాతును పరిశీలించారు.

ఈ కవాతులో సివిల్, ఆర్మ్డ్ రిజర్వ్, ట్రాఫిక్ పోలీసులు, మహిళా పోలీసులు మరియు ఇతర విభాగాల సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా, ఉద్యమాలు, ధర్నాలు, రాస్తారోకోలు వంటి పరిస్థితులలో పోలీసులు ఎలా స్పందించాలి అనే అంశంపై మాక్ డ్రిల్ నిర్వహించారు. అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన చర్యలను ప్రదర్శనాత్మకంగా వివరించారు.



అనంతరం జిల్లా ఎస్పీ సిబ్బందితో సమావేశమై వారి సమస్యలను స్వయంగా విని, తగిన సూచనలు అందించారు.విధుల కారణంగా ఒత్తిడికి గురవుతారని పేర్కొన్నారు. కాబట్టి ఉద్యోగ బాధ్యతలతో పాటు కుటుంబానికి కూడా సమాన ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. కుటుంబ సభ్యులతో సమయం గడపడం ద్వారా మానసిక ప్రశాంతత పొందవచ్చని, అది జీవితాన్ని మరింత ఆనందకరంగా, ప్రశాంతంగా, అందంగా మార్చుతుందని తెలిపారు.

అలాగే ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రతిరోజూ వ్యాయామం, నడక, యోగా, ప్రాణాయామం, ధ్యానం వంటి కార్యక్రమాలు అలవాటు చేసుకోవాలని సూచించారు. ఈ విధంగా ఉద్యోగం, కుటుంబం, ఆరోగ్యాన్ని సమతుల్యంగా నిర్వహించుకుంటే సంతోషకరమైన జీవితం గడపవచ్చని తెలిపారు.

# డంపింగ్ యార్డ్ ప్రతిపాదిత స్థలాన్ని పరిశీలించిన

## కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్







హుజూరాబాద్ లోని సిర్సపల్లి, రంగాపూర్ సమీపంలోని డంపింగ్ యార్డ్ ప్రతిపాదిత స్థలాన్ని కేంద్ర మంత్రి బండి సంజయ్ శనివారం పరిశీలించారు.తరువాత మీడియాతో మాట్లాడుతూ హాట్ కామెంట్స్ చేశారు.బండి సంజయ్ మాట్లాడుతూ హుజూరాబాద్ లో డంపింగ్ యార్డ్ ఏర్పాటును వ్యతిరేకిస్తున్నాం. జనావాసాల మధ్యలో డంపింగ్ యార్డ్ ను ఏర్పాటు చేయడం సరికాదు? ప్రజలతోపాటు వన్యప్రాణులకు హాని కలిగించే నిర్ణయమిది. గత పాలకులు ప్రతిపాదిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం డంపింగ్ యార్డ్ ను ఏర్పాటు చేస్తోంది. హుజూరాబాద్ ప్రజల ఆందోళనకు బీజేపీ పక్షాన సంపూర్ణ మద్దతిస్తున్నాం. తక్షణమే హుజూరాబాద్ లో డంపింగ్ యార్డ్ ఏర్పాటు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి. లేనిపక్షంలో హుజూరాబాద్ ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున బీజేపీ ఉద్యమిస్తుంది

సీఎంకు చిత్తశుద్ధి ఉంటే, డంపింగ్ యార్డ్ ఏర్పాటు స్థలాన్ని పరిశిలించాలి. తెలంగాణలో 6 గ్యారంటీలను అమలు చేశామని సీఎం చెప్పడం పచ్చి అబద్దం. ఆరు గ్యారంటీల అమలుపైనా ముఖ్యమంత్రికి సవాల్ విసరుతున్నా. కేరళం మీడియాను తీసుకుని తెలంగాణలో పర్యటిద్దాం. తెలంగాణలో 6 గ్యారంటీలను అమలు చేసినట్లు నిరూపిస్తే నేను మంత్రి పదవికి రాజీనామా చేసేందుకు సిద్ధమని అన్నారు.మహిళలకు రూ.2500లు, తులం బంగారం, స్కూటీ, రూ.4 వేల ఆసరా పెన్షన్లు, విద్యార్థులకు రూ.5 లక్షల భరోసా కార్డు, నిరుద్యోగులకు రూ.4 వేల భ్రుతి, కౌలు రైతులు, రైతు కూలీలకు రైతు భరోసా అమలు చేయలేదని నేను నిరూపిస్తా. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసేందుకు సిద్ధమా అని నిలదీసారు. మోదీ చేసిన అభివృద్ధి పనులతోపాటు బీహార్, ఢిల్లీ ఎన్నికల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పిన అబద్దాలకు విసిగిపోయి కాంగ్రెస్ ను ఓడించారు. కేరళకు రేవంత్ రెడ్డి వెళ్లింది కాంగ్రెస్ పెద్దలకు మూటలు అప్పగించడానికే, రేవంత్ రెడ్డి చెబుతున్న అబద్దాలే కేరళలో కాంగ్రెస్ ను ఓడించబోతోంది. కేరళ ప్రజలతోపాటు మీడియాకు అప్పీల్ చేస్తున్నా..ఒక్కసారి తెలంగాణకు రండి. 6 గ్యారంటీల అమలుపై క్షేత్ర స్థాయిలో ప్రజాభిప్రాయ సేకరణ చేయండని అన్నారు.

# హైద్రాబాద్ నడిబొడ్డిన లవ్ జిహాద్...

**హిందువుగా మారి పెళ్లి ,ఫస్ట్ నైట్ రోజే అమ్మాయికి మత్తు మందు ఇచ్చి నలుగురు అత్యాచారం**

**ఎవరికైనా చెబితే చంపేస్తామని బెదిరించారు,తీరా అతనికి 3 వివాహమని తెలిసి షాక్ కు గురైన నవ వధువు.**

**..అమ్మాయి ప్లాట్, బంగారంతో పాటు.. అమ్మాయి పై లోన్ లు తీసి జంప్...**

**హవాలా వ్యాపారం చేసేవాడిని.. ఇతర రాష్ట్రాలకు హవాలా డబ్బులు పంపించేవాడని అమ్మాయి పోలీసులకు ఫిర్యాదు..**

**.కూకట్ పల్లి లో పోలీసు స్టేషన్ లో ఘటన**

కేరళ ఫైల్స్ లాగా హైద్రాబాద్ కూకట్ పల్లిలో లవ్ జిహాద్ కేసు వెలుగులో వచ్చింది.హైద్రాబాద్ కి చెందిన ఓ హిందు అమ్మాయి షాప్ అద్దెకు కావాలని నవాజ్ అనే వ్యక్తి వచ్చాడు. షాప్ అద్దెకు తీసుకున్నాడు. అనంతరం హిందు అమ్మాయిని ట్రాప్ చేసి నవ దుర్గా గా పేరు మార్చుకొని హిందువుగా మతంలో కి మారినట్లు చిత్రీకరించి 2025 జూన్ లో వివాహం చేసుకున్నాడు. కూకట్ పల్లి నుంచి పంజాగుట్టకు మకాం మార్చాడు. అదే రోజు ఫస్ట్ నైట్ ప్లాన్ చేసాడు. అతని సోదరులు, స్నేహితులైన మున్నవార్, షారుక్, ఇస్మాయిల్, ఇర్ఫాన్, సమీర్ లు పార్టీ పేరుతో ఇంట్లోకి వచ్చారు. అమ్మాయికి కూడా మత్తు మందు ఇచ్చి అందరూ అత్యాచారం చేసారని బాధితురాలు కూకట్ పల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది. పెళ్లి అనంతరం అమ్మాయి కి సంబంధించిన ప్లాట్, బంగారంతో పాటు అమ్మాయి పేరు మీద శ్రీనీజీనిలు తీయించ్చాడు. నవాజ్ హవాలా డబ్బులను ఇతర రాష్ట్రాలకు పంపించేవాడని బాధితురాలు పోలీసులకు పిర్యాదు చేసింది. దింతో కూకట్ పల్లి పోలీసులు అమ్మాయిని మోసం చేసి పెళ్లి చేసుకోవడం హవాలా డబ్బులు వ్యాపారం పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అత్యాచారం పై జీరో టతితీ చేసి పంజా గుట్టకు పంపిస్తున్నట్లు సమాచారం.

# గంగమ్మ తల్లి గుడి

## నిర్మాణానికి భూమి పూజ

బ్రహ్మంగారిమఠం వైయస్ఆర్ జిల్లా, బి. మఠం మండలం, రేకలకుంట గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ రాణిబావి గంగమ్మ తల్లి దేవస్థానం పునర్నిర్మాణం లో భాగంగా స్లాబ్ నిర్మాణము నకు భూమి పూజ చేసిన వైఎస్ఆర్సీపీ బిసి సెల్ రాష్ట్ర అధ్యక్షులు మరియు శాసనమండలి సభ్యులు శ్రీ ఆర్. రమేష్ యాదవ్ ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలతో పాటు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు...

# మణికొండలో హిందూ సమ్మేళనం ఏర్పాట్లు



**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 4 ఏప్రియల్ 2026**రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శత సంవత్సరములు పూర్తి చేసుకొన్న తరుణంలో మణికొండ గోల్డెన్ టెంపుల్ వెనుక 19 ఏప్రియల్ 2026 ఆదివారం రోజున సాయంత్రం హిందూ సమ్మేళనం నిర్వహించడానికి గాను స్థానిక ప్రజలు ఒక దరికి చేరి కుల మతాలకు అతీతముగా హిందువులంతా బంధువులం అనే భావనతో సమ సమాజాన్ని ఏకం చేయడం, సనాతన ధర్మ పరిరక్షణ, మరియు ఆధ్యాత్మిక విలువలను పెంపొందించడం లక్ష్యంగా – భక్తి, సంస్కృతి మరియు సామాజిక ఐక్యతపై చర్చలు, ఉపన్యాసాలు నిర్వహించే హిందూ సమ్మేళన సమితి చైర్మన్ గా ఇంద్రసేన రెడ్డి, అధ్యక్షునిగా బుద్ధోలు శ్రీరాములు, ఉపాధ్యక్షునిగా అందె లక్ష్మణ్ రావు, ప్రధాన కార్యదర్శిగా గొల్లపల్లి ఫనేంద్ర, కోశాధికారులుగా గాయత్రి మరియు సోమన్, సన్నాహక కార్యాల సహా కార్యదర్శులుగా శైలజ, హేమలత, నరేంద్ర, సురేఖ, బిందు, మెహర్ జ్యోతి, దిలీప్ కక్కడ్ లతో పాటు కార్యవర్గ సభ్యులను ఏర్పాటు చేసుకోవడం జరిగినది.

# జనగణన కార్యక్రమం సమర్థవంతంగా నిర్వహించాలి.



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి ఏప్రిల్ 4 ములుగు**జనగణన–2027 మొదటి విడతలో భాగంగా ఇండ్ల గణన ప్రక్రియ సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు.

శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి తో కలిసి తహసీల్దార్లు, డి టి లు, ఎం పి ఎస్ ఓ లు, ఆర్ ఐ లతో జనగణన, ఇండ్ల గణన ప్రక్రియలు, మ్యాప్ తయారీ పై సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జనగణన కార్యక్రమంలో భాగంగా ఇండ్ల గణన ప్రక్రియను సక్రమంగా నిర్వహించాలని, ప్రక్రియ నిర్వహణ, సాంకేతికత వినియోగంపై అవగాహన కలిగి ఉండాలని, ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి గణన చేయాలని తెలిపారు. దేశంలోనే తొలిసారిగా జనగణనను పూర్తిగా డిజిటల్ పద్ధతి ద్వారా చేపట్టడం జరుగుతుందని, మే 11వ తేదీ నుండి జూన్ 9వ తేదీ వరకు జనగణనలో భాగంగా ఇండ్ల గణన కార్యక్రమం కొనసాగుతుందని, కుటుంబాల వివరాలు పూర్తిగా నమోదు చేయబడతాయని, సన్నాహక పనులు మొదలు పెట్టాలని తెలిపారు.



యాప్ నిర్వహణలో ఎటువంటి సాంకేతిక సమస్యలు తలెత్తినా వెంటనే పరిష్కరించి ప్రక్రియ సజావుగా సాగేలా అధికారులు కృషి చేయాలని తెలిపారు. చార్జెస్ (మండలాల) వారీగా ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్ల నియామకం చేపట్టాలని, 800 జనాభాకు ఒక ఎన్యుమరేటర్ ను నియమించాలని, ఎన్యుమరేటర్ బ్లాక్/ హౌస్ లిస్టింగ్ బ్లాక్ తయారు చేయాలని, క్షేత్రస్థాయిలో సమర్ధవంతంగా విధులు నిర్వహించాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఆర్డీవో వెంకటేష్, ముఖ్య ప్రణాళిక అధికారి ప్రకాశ్, తహసీల్దార్లు, కలెక్టరేట్ పర్యవేక్షకులు మంజుల, ఎస్ ఓ లాల్, డి టి లు, ఎం పి ఎస్ ఓ లు, ఆర్ ఐ లు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా టీచర్లకు సెన్సస్ జన గణన డ్యూటీలు వేయాలి తెలంగాణ స్టేట్ టీచర్స్ యూనియన్



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి ఏప్రిల్ 4 ఏటూరు నాగారం** జనగణన 2027 లో ఇంటింటి సర్వేలో మహిళా ఉపాధ్యాయులకు డ్యూటీ లు కేటాయించక పోవడాన్ని తీవ్రంగా వ్యతిరేకించిన తెలంగాణ స్టేట్ టీచర్స్ యూనియన్STU ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి మంచర్ల టవివీరభద్రం ప్రస్తుత (సెన్సస్) జనగణన డ్యూటీస్ వివక్ష పూరితంగా మహిళా ఉపాధ్యాయులకు కేటాయించకపోవడం దారుణం అని మంచర్ల టవివీరభద్రం అన్నారు. ఈ మేరకు ఈ రోజు ఏటూరు నాగారం వీ=ూ కార్యాలయం లో స్టేట్ టీచర్స్ యూనియన్ ఏటూరు నాగారం మండల శాఖ ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో మంచర్ల వి వీరభద్రం మాట్లాడుతూ ఉపాధ్యాయులంతా సమానమేనని అది పురుషులైనా, స్త్రీలైనా . మహిళలు అనే కారణంగా వారికి సెన్సస్ డ్యూటీలు కేటాయించకపోవడం తీవ్రమైన అంశంగా పరిగణించాలి (సెన్సెస్) జన గణన డ్యూటీలు చేయడానికి ఆసక్తి కలిగి వివరాలు ఇచ్చిన మహిళ ఉపాధ్యాయులకు కూడా విధులు కేటాయించి వారి సేవలను తీసుకోవాలని అన్నారు. వివక్షపూరితంగా మహిళలకు విధులు కేటాయించనీ పక్షంలో ఉపాధ్యాయులంతా మూకుమ్మడిగా (సెన్సస్) జనగణన విధులు బహిష్కరిస్తామని ఈ సందర్భంగా ాుఖ స్టేట్ టీచర్స్ యూనియన్ ఉపాధ్యాయులు అన్నారు. సీనియార్టీ ప్రకారం ఉపాధ్యాయులకు (సెన్సస్) జనగణన విధులు కేటాయించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు అడప రాజేందర్, ప్రధాన కార్యదర్శి వాంకుడోత్ రాంబాబు, జిల్లా ఉపాధ్యక్షులు ఉట్నూరి రాంబాబు, జిల్లా అడిషనల్ జనరల్ సెక్రెటరీ S.B నాయుడు, మండల ఉపాధ్యక్షులు ాూ. సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# రాత్రిపూట రెచ్చిపోతున్న ఆకతాయిలు

హైదరాబాద్ హైదరాబాద్ కింగ్ కోఠిలో రాత్రి సమయంలో ఆకతాయిలు రెచ్చిపోతున్నారు. రాత్రి సమయంలో ఒంటరిగా నడుచుకుంటూ వెళ్తున్న వ్యక్తులను... యువకులు టార్గెట్ చేస్తున్నారు. ఓ వ్యక్తి చేతిలో ఫోన్ లాక్కొనేందుకు యత్నించడంతో... మొబైల్ కింద పడిపోయింది. ఈ ఘటనను వెనుక నుండి మరో వాహనదారుడు వీడియో తీశాడు. ఈ వీడియో సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో వీడియో వైరల్ అయింది. ఈ సంఘటనపై కేసు నమోదు చేసిన సుల్తాన్ బజార్ పోలీసులు... ఒక యువకుడిని అదుపులోకి తీసుకొని ద్విచక్ర వాహనాన్ని సీజ్ చేశారు.

# మారుమూల ప్రాంతాలకు మెరుగైన నెట్వర్క్ సేవలను అందించాలి



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి ఏప్రిల్ 4** ములుగు జిల్లాలో మారుమూల ప్రాంతాలకు మెరుగైన నెట్వర్క్ సేవలను అందించాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

శనివారం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో జిల్లాలో టెలికాం సేవలను మెరుగుపరచడం పై జిల్లా స్థాయి టెలికాం కమిటీ సమావేశాన్ని నిర్వహించి పలు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రహదారి విస్తరణ ఇతర పనుల తవ్వకాల సమయంలో సంబంధిత అధికారులు అండర్గ్రౌండ్ టెలికాం కేబుల్స్ దెబ్బతినకుండా ఉండేందుకు తప్పనిసరిగా కాల్ బిఫోర్ యు డిగ్ జదీబణ మొబైల్ యాప్ను వినియోగించాలని కలెక్టర్ ఆదేశించారు. సంబంధిత శాఖల అధికారులు వెంటనే 'కాల్ బిఫోర్ యు డిగ్' మొబైల్ యాప్ లో రిజిస్టర్ చేసుకోవాలని సూచించారు.




టి–ఫైబర్ (ం–ఖీఅఎవతీ), దీూచీూ మరియు ఇతర ప్రైవేట్ టెలికాం సంస్థలు అటవీ ప్రాంతాల్లో కేబుల్స్ వేయడానికి సంబంధించి పెండింగ్లో ఉన్న అనుమతులను త్వరితగతిన పరిష్కరించాలని, టెలికాం టవర్ల ఏర్పాటులో ఎదురవుతున్న అనుమతుల సమస్యలను టవర్లకు విద్యుత్ కనెక్షన్ ఇవ్వడంలో ఉన్న జాప్యాన్ని వెంటనే తొలగించాలని సంబంధిత అధికారులకు సూచించారు.

జిల్లాలోని మారుమూల ప్రాంతాలకు కూడా మెరుగైన ఇంటర్నెట్ మరియు ఫోన్ నెట్వర్క్ అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతూ అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి, స్థానిక సంస్థలు సంపత్ రావు, ఆర్డిఓ వెంకటేష్, డి ఆర్ డి ఓ శ్రీనివాస్, వివిధ టెలికాం కంపెనీల ప్రొవైడర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఐఎఫ్హెచ్ఈలో ఘనంగా ముగిసిన త్రిథి--26; వాలెడిక్టరీ వేడుకలో విజేతలకు బహుమతుల ప్రదానం



**హైదరాబాద్, ఏప్రిల్ 4, 2026: (ప్రజాబలం ప్రతినిధి)** ఐసిఎఫ్ఐ ఫౌండేషన్ ఫర్ హయ్యర్ ఎడ్యుకేషన్ **(ఐఎఫ్హెచ్ఈ)**లో నిర్వహించిన ప్రతిష్టాత్మక మూడు రోజుల అండర్గ్రాడ్యుయేట్ సాంస్కృతిక ఉత్సవం "త్రిథి--26" ఘనంగా ముగిసింది. వివిధ విభాగాల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్న ఈ వేడుక, వాలెడిక్టరీ కార్యక్రమం మరియు బహుమతుల ప్రదానంతో విజయవంతంగా ముగిసింది.

వాలెడిక్టరీ కార్యక్రమానికి వైస్ చాన్సలర్ ప్రొఫ్. డా. తమ్మ కోటి రెడ్డి, రిజిస్ట్రార్ విజయలక్ష్మి మేడమ్, ఐసిఎఫ్ఐ లా స్కూల్ డైరెక్టర్ ప్రొఫ్. రవి శేఖర్ రాజు, త్రిథి--26 కన్వీనర్ డా. ఎ. అరుణ్ కుమార్ హాజరై, వివిధ పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు మరియు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందిస్తూ, వారి కృషిని ప్రశంసించారు. ఈ సందర్భంగా వైస్ చాన్సలర్ ప్రొఫ్. డా. తమ్మ కోటి రెడ్డి విజేతలు మరియు పాల్గొన్న విద్యార్థులందరినీ అభినందిస్తూ, విద్యార్థుల ప్రతిభను వెలికి తీసేందుకు ఐఎఫ్హెచ్ఈ ఎప్పటికప్పుడు కృషి చేస్తుందని తెలిపారు. త్రిథి--26 నిర్వహణ కమిటీని అభినందిస్తూ, ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినందుకు శుభాకాంక్షలు తెలిపారు.

రిజిస్ట్రార్ విజయలక్ష్మి మేడమ్ నిర్వహణ బృందం కృషిని ప్రశంసిస్తూ, విద్యార్థుల సక్రియ భాగస్వామ్యాన్ని అభినందించారు. ఇటువంటి సాంస్కృతిక వేదికలు విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, సృజనాత్మకత మరియు సమగ్ర వ్యక్తిత్వ వికాసానికి దోహదం చేస్తాయని పేర్కొన్నారు.

ప్రొఫ్. రవి శేఖర్ రాజు త్రిథి--26 ఉత్సాహభరిత వాతావరణాన్ని అభినందిస్తూ, విద్యార్థులు విద్యతో పాటు సహపాఠ్య కార్యక్రమాలలోనూ చురుకుగా పాల్గొని ఆత్మవిశ్వాసం మరియు సమగ్ర వ్యక్తిత్వాన్ని అభివృద్ధి చేసుకోవాలని సూచించారు.

ఈ సందర్భంగా మాట్లాడిన డా. ఎ. అరుణ్ కుమార్ విశ్వవిద్యాలయ యాజమాన్యం, అధ్యాపక వర్గం, నిర్వహణ కమిటీ సభ్యులు, విద్యార్థి వాలంటీర్లు మరియు పాల్గొన్న వారందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. త్రిథి--26 విద్యార్థుల సాంస్కృతిక, సాహిత్య మరియు సృజనాత్మక ప్రతిభలను ప్రదర్శించడానికి ఒక చైతన్య వేదికగా నిలిచిందని, విద్యార్థుల మధ్య ఐక్యత మరియు స్నేహభావాన్ని పెంపొందించిందని పేర్కొన్నారు.

మూడు రోజుల పాటు జరిగిన ఈ ఉత్సవంలో సంగీతం, నృత్యం, నాటకం, సాహిత్య పోటీలు, ఫైన్ ఆర్ట్స్ మరియు ఇతర వినోదాత్మక కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. మొత్తం క్యాంపస్ ఉత్సాహం, ఉల్లాసం మరియు పండుగ వాతావరణంతో కళకళలాడింది.

ధన్యవాదాలతో కార్యక్రమం ముగియగా, త్రిథి--26 విజయవంతంగా పూర్తై, పాల్గొన్న వారందరికీ చిరస్మరణీయ అనుభూతులను అందించింది.

# ఎండిపోతున్న వేప చెట్లకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు



**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి మార్చి 04 )(ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా:** నియోజకవర్గంలోని ఆయా మండలాల గ్రామాలలో,వేప చెట్లు ఎండిపోతున్నాయి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, డై బ్యాక్ అనే తెగులు వల్ల, ఎండిపోతున్నాయని, ఇలాంటి ఎండిపోయిన చెట్లకు, చెట్టు చుట్టూ, మూడు అడుగుల దూరంలో, పళ్లెం చేసి ఎక్కువగా నీరు పోయండి, కాపర్ ఆక్సి క్లోరైడ్,( ఉదాహరణకు టాటా బైటెక్స్ ) ఒక లీటరు నీటికి, రెండు గ్రాముల చొప్పున, కలిపి పిచికారి చేయాలని, అలాగే మొదట్లో కూడా పోయండి, తెగులు ద్వారా ఎండిపోయిన ఆకులను, చెట్టుకి పది అడుగుల దూరంలో వేసి అంటించండి, పైన ఉండే తెగులు వ్యాప్తి చేసే పురుగులు, చనిపోతాయి, అంతే, నిజానికి చెట్లు చనిపోలేదు, తెగులు సోకినది పై చర్యలు చేపట్టినట్లయితే, వేగంగా చిగురిస్తుందని, శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

## టి పి సి సి రాష్ట్ర అధ్యక్షుడు, మంత్రులు,ఎమ్మెల్యేలు,చేతుల మీదీగా ముద్దసాని వేణు కు మంచిర్యాల జిల్లా ఉపాధ్యక్షుడు పదవి పత్రం



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఎప్రిల్ 04 :** మంచిర్యాల జిల్లాలోని క్యాతనపల్లి ఎమ్ ఎన్ ఆర్ గార్డెన్ లో మంచిర్యాల జిల్లా స్థాయి కాంగ్రెస్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ముఖ్యతిథులుగా హాజరైన టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కార్మిక మైనింగ్ ఉపాధి శాఖ మంత్రి వివేక్ వెంకట స్వామి,జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు,పాల్గొన్న ఏఐసీసీ సెక్రటరీ సచిన్ సావాద్ మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు,ఎమ్మెల్సీ దండే విఠల్,మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీష్,మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు పిన్నింటి రఘునాథ్ రెడ్డి తోపాటు నూతన కార్యవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేపించిన అనంతరం టిపిసిసి మహేష్ కూమార్ గౌడ్ మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్క కార్యకర్త పని చేయాలి,కాంగ్రెస్ పార్టీలో సీనియార్టీ ప్రతిపాదికనే పదవులు ఇస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ కోసం పని చేసే వ్యక్తులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది,అన్ని పార్టీల్లో గ్రూప్ రాజకీయాలు ఉంటాయి. అవి అన్ని పక్కన పెట్టీ పార్టీ కోసం పని చేయాలి.బిఆర్ఎస్ పార్టీ పది ఏండ్లు చేసిన అరాచకాలు కాంగ్రెస్ పార్టీ ఎత్తి చూపింది,అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రతి పక్షాలు చేస్తున్న ఆరోపణల ను తిప్పి కొట్టాలి,గత పది ఏండ్ల బి ఆర్ ఎస్ పాలన లో రాష్ట్రం అప్పుల కుప్పగా మార్చింది,కాళేశ్వరం ప్రాజెక్ట్,మిషన్ భగీరథ పథకాల్లో భారీ స్కాం జరిగింది. వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి అప్పుల రాష్ట్రం గా మార్చింది.ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణ రావు మాట్లాడుతూ...ఇచ్చిన 6 గ్యారంటీలు అమలు చేస్తున్నాం.ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా కూడా సంక్షమ పథకాలు అమలు చేస్తుంది.గత ప్రభుత్వంలో చేసిన అప్పులకు వడ్డీలు కడుతున్నాం.గత ప్రభుత్వంలో జరిగిన అన్యాయలను వాస్తవాలను ప్రజలకు తెలియజేయాలి.రాహుల్ గాంధీ సోనియాగాంధీ ఫ్యామిలీ త్యాగాల పార్టీ.కాంగ్రెస్ పార్టీ కోసం ఇందిరా గాంధీ,రాజీవ్ గాంధీ ప్రాణాలు అర్పించారు. ప్రధాన మంత్రి పదవి కూడా చేపట్టలేదు.పార్టీలో కష్టపడ్డ వారికి పదవులు రావాలి.అనతరం మంచిర్యాల నియోజకవర్గంలో దండేపల్లి మండలంలోని కొర్విచెల్మ గ్రామంలోని ముద్దసాని వేణు కు మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు పదవి పత్రం సమర్పించారు.ఈ కార్యక్రమం కాంగ్రెస్ వివిధ మంచిర్యాల జిల్లాలోని కాంగ్రెస్ పార్టీ నూతన ఎన్నిక అయిన పార్టీ నాయకులు,జిల్లాలోని మండల అధ్యక్షులు,మున్సిపాలిటీ నాయకులు, మాజీ ఎంపిపిలు,మాజీ ఎంపీటీసీ లు,సర్పంచ్,వార్డు నెంబర్, సీనియర్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## క్యాతనపల్లి మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నికపై స్పందించిన కార్మిక మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఎప్రిల్ 04 :** మంచిర్యాల జిల్లాలోని క్యాతనపల్లి మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నికపై స్పందించిన కార్మిక మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకట స్వామి మాట్లాడుతూ... ఖబడ్దార్ బాల్క సుమన్ చెన్నూరులో హింసను ప్రోత్సహిస్తే ఊరుకునేది లేదు.అలాంటి వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటాం.సుమన్ వ్యవహారా శైలిలో ఎలాంటి మార్పు లేదు.అందుకే చెన్నూరు ప్రజలు తగిన గుణపాఠం చెప్పారు,పాత సుమన్ లా మళ్లీ అదే రీతిలో వ్యవహరిస్తే చెన్నూరు ప్రజలు ఊరుకోరు.మళ్ళీ తగిన గుణపాఠం చెప్తారు.గత ఎన్నికల్లో బట్టలిప్పి కొడతానని వ్యాఖ్యలు చేసినందుకే చెన్నూరు ప్రజలు తగిన గుణపాఠం చెప్పారు.ప్రజాసౌమ్య పద్ధతి లో ఎన్నికలకు కట్టుబడి ఉన్నామనేదానికి నిదర్శనం ఈ క్యాతనపల్లి మున్సిపాలిటీ ఎన్నికలు.మొదటి నుంచి మేము ఎన్నికలు సజావుగా సాగేందుకు సహకరించాం.కానీ బాల్క సుమన్ బీఆర్ఎస్ లీడర్లు రాజకీయ లబ్ధి కోసం కాంగ్రెస్ పార్టీని బదనం చేసేందుకు ప్రయత్నించారు.ఈ క్రమంలోనే మా కాన్వాయ్ పై దాడి చేశారు.ప్రజాస్వామ్య పద్ధతిలో చెన్నూరు నియోజకవర్గం లో ఈసారి ఎన్నికలు జరిగాయి.కానీ టిఆర్ఎస్ హయాంలో బెదిరించి ఏకగ్రీవాలు చేసి ఎన్నికలు జరగకుండా అడ్డుకున్నా చరిత్ర బాల్క సుమన్ ది.బాల్క సుమన్ల బెదిరింపు,రౌడీ రాజకీయాలు మేము చేయలేదు చేయబోము.అలా చేస్తే ప్రజాస్వామ్యానికి అర్థం ఉండదు.క్యాతన పల్లి మున్సిపాలిటీని,చెన్నూరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా,ఎన్నికైన చైర్మన్,వైస్ చైర్మన్ కి నా హృదయ పూర్వక శుభాకాంక్షలు.

## నారాయణఖేడ్ నియోజకవర్గంలో ప్రజాస్వామ్యాన్ని హేళన చేస్తున్న కాంగ్రెస్ నేతలు బెదిరింపులను తీవ్రంగా ఖండిస్తున్నా





**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి మార్చి 04 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా:** నారాయణఖేడ్ నియోజకవర్గం, మున్సిపల్ మనుషల్వార్ 8వ వార్డులో నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ సంజీవరెడ్డి, ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గు వేయడానికి వెళ్లిన సందర్భంగా,చోటుచేసుకున్న, పరిణామాలు ప్రజాస్వామ్య వ్యవస్థకే సిగ్గుచేటుగామారాయి,ఈకార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ("బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేస్తే") ఎస్సీ వర్గాల వారికి ఇందిరమ్మ ఇళ్ల బిల్లులు రాకుండా చేస్తాం" అంటూ ప్రజలను బెదిరించడం అత్యంత దుర్మార్గమైన చర్య. ఇది డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగ విరుద్ధం, ప్రజాస్వామ్యానికి భంగం కలిగించే చర్యగా మేము తీవ్రంగా ఖండిస్తున్నాం.ఒకవైపు ప్రజల ప్రాథమిక సమస్యలను పట్టించుకోకుండా,బజార్ లైట్లు,ఐమాక్స్ లైట్లు, బోరు రిపేరు,చేతి పంపు, ఆరు నెలలు గడుస్తున్నా స్పందన లేదు,అమాలి కిష్టయ్య గల్లి పరిస్థితి కూడా 20 రోజులు నుండి లైట్లు పడడం లేదు,తాగునీరు, పారిశుద్ధ్యం, రోడ్ల వంటి అనేక సమస్యలు అలాగే ఉన్నాయి,ఎన్నిసార్లు మున్సిపల్ కమిషనర్ గారికి విన్నవించినా, ఏ చర్యలు తీసుకోవడం లేదు,ఇలాంటి పరిస్థితుల్లో ఓట్లు అవసరమైనప్పుడు మాత్రమే గ్రామంలోకి వచ్చి, సంక్షేమ పథకాలను ఉపయోగించి ప్రజలను బెదిరించడం కాంగ్రెస్ నాయకులనిజస్వరూపాన్ని బయటపెడుతోంది,ఇందిరమ్మ ఇళ్లు ప్రభుత్వ హక్కు ఏ పార్టీ జాగీరు కాదు. అని మనుసుల్వార్ గ్రామ ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.......

## గోదావరి పుష్కరాల నిర్వహణకు కార్యాచరణ సిద్ధం చేయాలి మంత్రి గడ్డం వివేక్ వెంకట స్వామి



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 04 :** గోదావరి పుష్కరాల నిర్వహణకు పూర్తి కార్యాచరణ సిద్ధం చేయాలని రాష్ట్ర కార్మిక,ఉపాధి శిక్షణ, కర్మాగార,గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. శనివారం జిల్లాలోని చెన్నూర్ మండల కేంద్రంలోని గోదావరి నది తీరంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)శ్రీనివాస్ రావు,జైపూర్ ఎ.సి.పి. వెంకటేశ్వర్లు,చెన్నూర్ తహసిల్దార్ మల్లికార్జున్, మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ,దేవాదాయ,విద్యుత్, రహదారులు భవనాల శాఖల అధికారులు,సంబంధిత అధికారులతో పుష్కర ఘాట్ ఏర్పాటు పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ... గోదావరి పుష్కరాలు దక్షిణాది కుంభమేళా తరహాలో ఉంటాయని,ప్రభుత్వ ఆదేశాల ప్రకారం గోదావరి నది పరివాహకంలో అనువైన ప్రాంతాలలో పుష్కరాల ఏర్పాట్ల కొరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. పారిశుద్ధ్య నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు,ప్రజా రవాణా వ్యవస్థ,పుష్కర ఘాట్ ప్రాంతాలలో లైటింగ్,త్రాగునీటి ఏర్పాట్లు చేయాలని తెలిపారు. విద్యుత్ ఏర్పాట్లలో భాగంగా చెన్నూర్ పట్టణంలోని మహంకాళి కాలనీ నుండి పుష్కర ఘాట్ వరకు నూతన విద్యుత్ లైన్ ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పుష్కరాలలో భక్తుల సంఖ్య అంచనా ఆధారంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని, వెలుతురు, పారిశుద్ధ్యం అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. భక్తుల సంరక్షణ దిశగా పుష్కర స్నానాల ప్రాంతాలలో ముందస్తు అప్రమత్తత చర్యలు చేపట్టాలని



తెలిపారు.రాష్ట్ర వ్యాప్తంగా గోదావరి నది తీర ప్రాంతాలలో పుష్కరాల కొరకు ప్రభుత్వం 500 కోట్ల రూపాయల ప్రత్యేక నిధులు కేటాయించడం జరిగిందని, క్యాబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేసి పుష్కరాలను భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా నిర్వహించేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు.చెన్నూర్ పట్టణంలో స్మశాన వాటిక ఏర్పాటు కొరకు 1 కోటి రూపాయలు కేటాయించి చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...చెన్నూర్ గోదావరి తీరంలో పుష్కర స్నానాలకు రోజుకు 2 లక్షల వరకు భక్తులు వచ్చే అవకాశం ఉందని, పార్కింగ్,వాహనాల నియంత్రణ కొరకు అంతర్గత రహదారుల విస్తరణ,మున్సిపల్ పరిధిలోని రహదారుల విస్తరణ,మూత్రశాలలు,దుస్తులు మార్చుకునేందుకు ప్రత్యేక గదుల ఏర్పాటు శాశ్వత ప్రాతిపదికన చేసే విధంగా కార్యచరణ రూపొందించడం జరుగుతుందని తెలిపారు. పుష్కర ఏర్పాట్లలో భాగంగా ఫిబ్రవరి 2027 నాటికి పనులు పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.అనంతరం చెన్నూర్ మండల కేంద్రంలో చేపట్టిన ఇండోర్ స్టేడియం నిర్మాణ పనులను పరిశీలించి పనులు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. పట్టణంలో కొనసాగుతున్న 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి భవన నిర్మాణ పనులను పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. ప్రభుత్వం వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ అనేక కార్యక్రమాలు చేపడుతుందని, ఇందులో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రజలకు మరింత మెరుగైన, వేగవంతమైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.చెన్నూర్ పట్టణంలో ఆర్.టి.సి.బస్ డిపో ఏర్పాటులో భాగంగా కొనసాగుతున్న పనులను పరిశీలించి త్వరగా పూర్తిచేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు,ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రత్యేక సమగ్ర సవరణ దృష్ట్యా మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 04 :** ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం దృష్ట్యా మ్యాపింగ్ ప్రక్రియ పురోగతి సాధించేలా ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి ఇతర ఎన్నికల అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, ఈ ఆర్ ఓ లు,ఏ ఈ ఆర్ ఓ ల తో ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో ఓటర్ల మ్యాపింగ్,బూత్ స్థాయి అధికారుల శిక్షణ, బూత్ స్థాయి ఏజెంట్ల నియామకం తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియలో పురోగతి సాధించాలని, బూత్ స్థాయి అధికారులు మ్యాపింగ్ త్వరితగతిన చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించి బూత్ స్థాయి ఏజెంట్ల నియామకం జరిగేలా కృషి చేయాలని తెలిపారు.బూత్ స్థాయి అధికారులకు



శిక్షణ అందించాలని,బూత్ స్థాయి ఏజెంట్లకు,గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు శిక్షణ సంబంధిత మెటీరియల్ అందజేయాలని తెలిపారు.బూత్ స్థాయి అధికారుల పోస్టులు ఖాళీగా ఉండకుండా చూసుకోవాలని,ఎక్కడైనా ఖాళీలు ఉన్నట్లయితే వెంటనే సంబంధిత అధికారులను నియమించాలని తెలిపారు. పెండింగ్ లో ఉన్న ఫారం 6,7,8 దరఖాస్తులను తొందరగా పరిష్కరించాలని తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ...జిల్లాలో ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమ సంబంధిత సిబ్బందికి శిక్షణ అందించడం జరిగిందని, జిల్లా ఎన్నికల అధికారి స్థాయిలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో బూత్ స్థాయి ఏజెంట్ల నియామకంపై సమావేశం నిర్వహించడం జరిగిందని తెలిపారు.జిల్లాలో ఇప్పటి వరకు 63 శాతం మ్యాపింగ్ ప్రక్రియ పూర్తయిందని, పోలింగ్ కేంద్రాల వారీగా కనీసము 50 శాతము మ్యాపింగ్ అయ్యేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.సరిగా పనిచేయని బూత్ స్థాయి అధికారులను తొలగించడం జరిగిందని,వారి స్థానంలో కొత్త వారిని నియమించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య,జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాసరావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ చంద్రకళ, ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నౌకా దళంలో చేరిన ఐఎన్ఎస్ తారాగిరి

విశాఖపట్నం భారత నౌకాదళ శక్తిని మరింత పటిష్ఠం చేసే దిశగా ఐఎన్ఎస్ తారాగిరి యుద్ధ నౌక దేశ రక్షణలో చేరింది. ఇందుకు తూర్పు నౌకాదళం ముఖ్య కేంద్రం విశాఖపట్నం-నౌకాదళ స్థావరం వేదికైంది. దిల్లీ నుంచి ప్రత్యేక సైనిక విమానంలో వచ్చిన కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజనాథ్‌సింగ్ నేవల్ ఎయిర్‌స్టేషన్ ఐఎన్ఎస్ డేగా నుంచి నేరుగా ఈస్ట్రన్ నేవల్ కమాండుకు చేరుకున్నారు. తొలుత నావికులతో సైనిక వందనం స్వీకరించారు. భారత నేవీ చీఫ్ అడ్మిరల్ దినేష్ కె త్రిపాఠి తొలుత దేశ రక్షణలో నౌకాదళం అనుసరిస్తున్న ప్రత్యేక విధానాలను వివరించారు. మేకిన్ ఇండియా-ఆత్మనిర్భర్ భారత్ నినాదాలతో దేశీయ సాంకేతికత పరిజ్ఞానం సముపార్జించే స్థాయికి క్రమంగా పెరిగిన తీరును వెల్లడించారు.

## మహనీయుల జయంతి కార్యక్రమం పోస్టర్ విడుదల

## మహనీయుల జయంతి కార్యక్రమాన్ని విజయవంతం చేయండి



**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి మార్చి 04 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా:**అల్లాదుర్గ్ మండలం లో వివిధ గ్రామాల సర్పంచ్ ఉపసర్పంచ్ మెంబర్ బహుజన నాయకులతో కలిసి పోస్టర్ ఆవిష్కరణ చేసిన సభ నిర్వాహకులు,ఇ కార్యక్రమం లో సభ నిర్వాహకులు అరిటిక్యాల శంకరయ్య, పొట్టిపల్లి మొగులయ్య,సంగారెడ్డి జిల్లా ఎస్సి ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ మనిటరింగ్ కమిటీ సభ్యులు కాశపాగ ఇమ్మయ్య,బహుజన చైతన్య సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఎర్రరం దేవదాస్, సర్పంచ్ లు, మాజీ సర్పంచ్ ల ఫోరమ్ జిల్లా ఉపాధక్షులు బాల్ రాజ్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్,బాల్రాం.నక్క సూర్యకుమార్,గార్లపల్లి మల్లేష్,మోహన్ రాథోడ్, రాంచెందర్,సాయబాబా, తుకారాం, నవీన్,మ్యాదరి కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు......

## గోల్కొండ జిల్లా బీజేపీ సమావేశంలో ఎన్నికల సన్నద్ధతపై కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి పిలుపు



హైదరాబాద్: భారతీయ జనతా పార్టీ (బీజేపీ) గోల్కొండ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం ఈరోజు జిల్లా అధ్యక్షుడు శ్రీ టి. ఉమా మహేందర్ అధ్యక్షతన జరిగింది। ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కేంద్ర మంత్రి శ్రీ జి. కిషన్ రెడ్డి హాజరై, రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికల నేపథ్యంలో కార్యకర్తలకు మార్గనిర్దేశం చేశారు।

ముఖ్య సూచనలు:

బూత్ కమిటీల బలోపేతం: అన్ని బూత్ కమిటీల నియామకాన్ని తక్షణమే పూర్తి చేసి, వాటిని ధృవీకరించాలి।

ఓటర్ల జాబితా సవరణ: "స్పెషల్ సమ్మరీ రివిజన్" పై ప్రత్యేక దృష్టి పెట్టి, కొత్త ఓటర్ల నమోదు చేపట్టాలి।

శిక్షణ కార్యక్రమాలు: బూత్ స్థాయి కార్యకర్తలకు రెండు రోజుల శిక్షణ తరగతులు నిర్వహించాలి।



రాబోయే కార్యక్రమాలు:

ఏప్రిల్ 5: బాబూ జగ్జీవన్ రామ్ జయంతి

ఏప్రిల్ 6: బీజేపీ ఆవిర్భావ దినోత్సవం

ఏప్రిల్ 14: డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి

పాల్గొన్న వారు:

శ్రీధర్ జీ (గోల్కొండ జిల్లా ఇన్‌చార్జ్), జి. శంకర్ యాదవ్, లాల్ సింగ్, డా. సురేఖ ఓం ప్రకాష్, రాకేష్ జైస్వాల్, అమర్ సింగ్ జీ, నూతన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, పాసం సురేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శులు సురేందర్ మరియు అనంత కృష్ణ, శ్రీరామ్ వ్యాస్, నటరాజ్ నామధారి (ప్రెస్ ు మీడియా సెక్రటరీ), నర్సింహ, డివిజన్ అధ్యక్షులు మరియు సీనియర్ నాయకులు పాల్గొన్నారు।

జారీ చేసిన వారు:

జిల్లా అధ్యక్షుడు కార్యాలయం, బీజేపీ గోల్కొండ

నటరాజ్ నామధారి

ప్రెస్ & మీడియా సెక్రటరీ

## జనహిత అన్నపూర్ణ సేవాసమితి ఆధ్వర్యంలో అన్నదానం







**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 04 :** జనహిత సేవాసమితి ఆధ్వర్యంలో జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం 398 వ సారి బెల్లంపల్లి పట్టణం కాంట చౌరస్తా పల్లెటూరి బస్టాండ్ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జనహిత సేవాసమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతూ... జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం 398 వ సారి దాత బక్క మొర్ల సాగర్ పుట్టినరోజు సందర్భంగా బక్క మొర్ల ఉషశ్రీ-సాగర్ దంపతులు యాచకులకి, నిరుపేదలు, కూలీలు, చిరువ్యాపారులు, బాటసారులకి ఒక పూట ఆకలితీర్చేందుకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని,కార్యక్రమం లో సుమారు 180 మందికి ఒక పూట భోజనం అందించడం జరిగింది.జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం విజయవంతం కొరకు మరింత మంది దాతలు ముందుకు రావాలని అలాగే సహాయ సహకారాలు అందిస్తున్న దాతలందరికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జనహిత సేవా సమితి గౌరవ సలహాదారులు సింగతి తిరుమల్, కార్యవర్గ సభ్యులు పన్నాల సదానందం,జక్కుల శ్రీనివాస్ గౌడ్,భీమిని కనకయ్య,నిచ్చకోల గురుస్వామి,బోనాల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## జేఈఈ, నీట్ పై అవగాహన సదస్సు

హైదరాబాద్ ప్రముఖ విద్యాసంస్థ ఫిజిక్స్ వాలా విద్యాపీట్ మేనేజ్మెంట్ నాచారం లో విద్యార్థులకు తల్లిదండ్రులకు జేఈఈ, నీట్ పై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సదస్సుకు 1500 మంది పైగా విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రాంతానికి సంబంధించి పిడబ్ల్యూ విద్యాసంస్థల చైర్మన్ రాజిరెడ్డి మాట్లాడుతూ 20 రాష్ట్రాలలో 200 బ్రాంచ్ లతో దేశంలోనే అగ్రస్థానంలో విద్యావ్యవస్థలో కొనసాగుతూ హైదరాబాద్ లో 10 బ్రాంచ్ లను ఏర్పాటుచేసి విద్యా విధానంలో నూతన పద్ధతులతో అత్యుత్తమ విద్యా బోధన అందిస్తున్నామని తెలిపారు.

హైదరాబాద్ రీజియన్ సీఈవో డాక్టర్ ఇరుకుల్ల మునీందర్ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ దశ చాలా కీలకమని ఈ దశలో రెండు సంవత్సరాలు తమ సమయాన్ని పర్ఫెక్ట్ గా సద్వినియోగం చేసుకుంటే అద్భుత ఫలితాలు సాధించవచ్చు అని చెప్పారు.

8, 9, 10 తరగతుల విద్యార్థుల కొరకు పర్ఫెక్ట్ ఫౌండేషన్ కోచింగ్ తోబాటు ఇంటర్మీడియట్ విద్యార్థులకు రెండు సంవత్సరాల ఐఐటి జేఈఈ కోచింగ్ తో పాటు వివిధ కళాశాలలో ఇంటర్మీడియట్ చదివి ఐఐటీ నీట్ లో సీట్ రాని విద్యార్థులకు లాంగ్ టర్మ్ కోచింగ్ కూడా ఇస్తున్నాము అని తెలిపారు. హైదరాబాద్ ప్రాంతంలో ఫిజిక్స్ వాలా ను ఏర్పాటు చేయటం తెలంగాణ ప్రాంత విద్యార్థులకు జాతీయస్థాయిలో చాలా అలవోకగా విజయం సాధించడానికి ఈ సంస్థ తోడ్పడుతుందని తెలిపారు.

## " ఫిజిక్స్ వాలా" orientation programme విజయవంతం.




ఇండియాలోనే ప్రథమ స్థానంలో ఉన్నటువంటి విద్యాసంస్థ ఫిజిక్స్ వాలా మేనేజ్మెంట్ ఈరోజు noma కన్వెన్షన్ hall, nacharam నందు ఫౌండేషన్, జేఈఈ, నీట్ పై "దిశా నిర్దేశ కార్యక్రమం" ఏర్పాటు చేయటం జరిగినది. ఈ సదస్సుకు 1400 మంది పైగా విద్యార్థులు మరియు తల్లిదండ్రులు హాజరు కావడం జరిగినది.




తెలంగాణ ప్రాంతానికి సంబంధించి పిడబ్ల్యూ విద్యాసంస్థల చైర్మన్ అయిన శ్రీ లెక్కల రాజిరెడ్డి గారు మాట్లాడుతూ, 20 రాష్ట్రాలలో 200 బ్రాంచ్ లతో దేశంలోనే అగ్రస్థానంలో విద్యావ్యవస్థలో కొనసాగుతూ హైదరాబాద్ లో (మాదాపూర్, మియాపూర్, కూకట్ పల్లి, హబ్సిగూడ, కొత్తపేట్, ఏఎస్ రావు నగర్, సుచిత్ర, షేక్ పేట్, మణికొండ, నల్లగండ్ల )10 బ్రాంచ్ లను ఏర్పాటుచేసి విద్యా విధానంలో నూతన పద్ధతులతో అత్యుత్తమ విద్యా బోధన అందిస్తున్నామని తెలిపారు.

బాగా చదువుకొని ఉన్నతమైన స్థితికి ఎదగాలనే కాంక్ష ఉన్న ఏ విద్యార్థి నైనా సక్సెస్ చేయాలి అనే ఉద్దేశంతో ఫిజిక్స్ వాలా ని ప్రారంభించడం జరిగింది.

ఈ ప్రోగ్రాం లో భాగంగా అన్ని క్లాస్ రూములు డిజిటల్ బోర్డ్స్ తో మరియు ఏసీ క్లాస్ రూమ్లను కలిగి, ప్రతి క్లాసులో టీచింగ్ చేసిన లెక్చర్ని రికార్డింగ్ చేసి ప్రతి స్టూడెంట్ కి అదే రోజు పిడబ్ల్యూ ఆప్ లో అప్లోడ్ చేయబడతాయి.

తద్వారా ఏదైనా టాపిక్ విద్యార్థికి అర్థం కాకపోయినా కన్ఫ్యూజ్ అయిన మర్చిపోయినా రికార్డింగ్ లెక్చర్ని యాప్ లో వినడం ద్వారా పూర్తిగా నేర్చుకోగలుగుతాడు అని చెప్పారు.

హైదరాబాద్ రీజియన్ సీఈవో డాక్టర్ ఇరుకుల్ల మునీందర్ గారు మాట్లాడుతూ ఇంటర్మీడియట్ దశ చాలా కీలకమని ఈ దశలో రెండు సంవత్సరాలు తమ సమయాన్ని పర్ఫెక్ట్ గా సద్వినియోగం చేసుకుంటే అద్భుత ఫలితాలు సాధించవచ్చు అని చెప్పారు.

8, 9, 10 తరగతుల విద్యార్థుల కొరకు పర్ఫెక్ట్ ఫౌండేషన్ కోచింగ్ తోబాటు ఇంటర్మీడియట్ విద్యార్థులకు రెండు సంవత్సరాల ఐఐటి జేఈఈ కోచింగ్ తో పాటు వివిధ కళాశాలలో ఇంటర్మీడియట్ చదివి ఐఐటీ నీట్ లో సీట్ రాని విద్యార్థులకు లాంగ్ టర్మ్ కోచింగ్ కూడా ఇస్తున్నాము అని తెలిపారు.

అకాడమిక్ డైరెక్టర్ అయిన డాక్టర్ ఆనంద్ రామన్ గారు మాట్లాడుతూ 30 సంవత్సరాలుగా విద్యావ్యవస్థలో ఉండి ఎన్నో వేల మంది సాధారణ విద్యార్థులను కూడా ఐఐటి నీట్ లలో ఉత్తమ ర్యాంకులు సాధించే విధంగా ప్రోగ్రాం చేసి అది విద్యార్థుల చేత వర్క్ చేయించడం ద్వారా అద్భుత ఫలితాలు సాధింప చేశామని తెలిపారు.

హైదరాబాద్ ప్రాంతంలో ఫిజిక్స్ వాలా ను ఏర్పాటు చేయటం తెలంగాణ ప్రాంత విద్యార్థులకు జాతీయస్థాయిలో చాలా అలవోకగా విజయం సాధించడానికి ఈ సంస్థ తోడ్పడుతుందని తెలిపారు.

ఈ ప్రోగ్రాం కి హాజరై విజయవంతం చేసిన విద్యార్థులకు, తల్లిదండ్రులకు, పాత్రికేయులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఇందిరమ్మ ఇండ్ల పనుల పరిశీలన మండల అధికారి శ్రీనివాస్



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి ఏప్రిల్ 4** ఏటూరు నాగారం ఏటూర్ నాగారం మండలంలోని రొయ్యూరు గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను స్థానిక ప్రజాప్రతినిధులు మరియు మండల అధికారి శ్రీనివాస్ శనివారం

గ్రామ సర్పంచ్ కావిరి అర్జున్, కాంగ్రెస్ పార్టీ నాయకులు దొంగిరి మధుబాబు, పోశయ్యలు కలిసి నిర్మాణాల పురోగతిని సమీక్షించారు.

లబ్ధిదారులతో మాట్లాడుతూ, ఇండ్ల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం నుంచి ప్రతి లబ్ధిదారుడికి సకాలంలో బిల్లులు చెల్లించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా పేదలకు గృహ సౌకర్యం కల్పించడం ప్రభుత్వ లక్ష్యమని, ఎలాంటి ఆలస్యం లేకుండా పనులు పూర్తి చేయాలని ఎంపీడీవో సూచించారు.సర్పంచ్ కావేరి అర్జున్ గ్రామంలో నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని వారు తెలిపారు.

## క్యాతనపల్లి మున్సిపాలిటీ బిఆర్ఎస్ కైవసం

**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 04 :** మందమర్రి మండలం క్యాతనపల్లి మున్సిపల్ బిఆర్ఎస్ చైర్ పర్సన్ గా గోడిసెల సంధ్యారాణి,వైస్ చైర్ పర్సన్ గా మిట్టపల్లి సరిత శనివారం ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపి, శాలువాతో ఘనంగా సన్మానం చేసిన చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు బాల్క సుమన్,మాజీ మంత్రి గంగుల కమలాకర్,కోవా లక్ష్మి,సిపిఐ నాయకులు వాసిరెడ్డి సీతారామయ్య,కలవేన శంకర్ లు పాల్గొన్నారు.




## మత్స్యకారుల అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం

విశాఖపట్నం మత్స్యకారుల అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని ఆంధ్రప్రదేశ్ సాంప్రదాయ మత్స్యకార కులాల సంక్షేమ సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు నదుకుదిటి అర్జున, ప్రధాన కార్యదర్శి చింతకాయల ముత్యాలు అన్నారు.విశాఖలో మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో మత్స్యకార సామాజిక వర్గంలో గల 14 ఉప కులాలకు వారి జనాభా ప్రాతిపదికన ప్రత్యేక కార్పొరేషన్లు ఏర్పాటు చేసి ఆయా కులాల అభివృద్ధి, సంక్షేమానికి పాటు పడాల్సిందిగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు విజ్ఞప్తి చేశారు. తమిళనాడు, పాండిచ్చేరి రాష్ట్రాల మత్స్యకారులు ఆంధ్రప్రదేశ్ సముద్ర జలాలలో అక్రమంగా చేపల వేట చేస్తూ మత్స్య సంపదను అక్రమంగా దోచుకు వెళ్తూ, రాష్ట్ర మత్స్యకారులపై దాడులు చేస్తున్నారన్నారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com